ఆదివారం
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
23-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 234, పేజీలు : 12 వెల : 6.50

మహిళా కోటా బిల్లును వెంటనే అమలు చేయాలి: రాహుల్
ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీంకోర్టు నోటీసులు
5లో


శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నివాసానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనను సత్కరిస్తున్న మహిళలు

## కొత్త ప్రజాస్వామ్య వ్యవస్థకే మహిళాబిల్లు తెచ్చాం

### - ప్రధాని నరేంద్ర మోడీ

### పిఎంను అభినందించిన మహిళలు, ఎంపీలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** మహిళా రిజర్వేషన్ బిల్లు సాధారణ బిల్లు కాదని, నవీనభారతావని కొత్త ప్రజాస్వామ్య వ్యవస్థ నిబద్ధతను స్పష్టంచేస్తోందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఉభయ సభల్లో ఆమోదంపొంది చట్టరూపంలోకి వస్తున్న తరుణంలో పార్లమెంటులోని మహిళా ఎంపిలందరూ ప్రధానిమోడీని కలిసి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి మహిళామోర్చా ఆధ్వర్యంలో బిల్లు ఆమోదం పొందడంపై అభినందన కార్యక్రమం కూడా ఏర్పాటుచేసారు. పూర్తిమెజార్టీతో ఉన్న పటిష్ట మైన ప్రభుత్వం ఉంటే సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లుసైతం ఆమోదం పొందు తుందనడానికి మహిళా రిజర్వేషన్ బిల్లు నిదర్శనమన్నారు. ఎన్డీయే ప్రభుత్వం మహిళాసాధికారత ≫2

# సిఐడి కస్టడీకి చంద్రబాబు

### నేడు, రేపు ప్రశ్నించనున్న అధికారులు
### రాజమండ్రి సెంట్రల్ జైలులోనే విచారణ
### ఫొటోలు, విడియోలు విడుదల చేయొద్దు
### సీల్డ్‌కవర్‌లో నివేదిక ఇవ్వాలని సూచన
### రిమాండ్ రెండు రోజులు పొడిగింపు

**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో నేరారోపణ ఎదుర్కొంటున్న చంద్రబాబుకు ఏసీబీ కోర్టు రెండు రోజుల సీఐడీకస్టడీ అనుమతిని ఇస్తూ తీర్పు చెప్పింది, నిబంధనలకు లోబడి ఆయనను రేపు, ఎల్లుండి కస్టడీకి తీసుకుని విచారించాలని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. చంద్రబాబున్యాయవాది, సీఐడీ న్యాయవాది విచారణలో ఉండాలని ఏసీబీ న్యాయమూర్తి వెల్లడించారు. కేవలం రెండు రోజుల పాటు చంద్రబాబు కోర్టు ఆదేశాలకు అనుగుణంగా విచారించాలని ఆదేశించింది. ఆయనను ఐదు రోజులు కస్టడీ అప్పగించాలని సీఐడీ కస్టడీ పిటిషన్‌లో కోరింది. రాజమండ్రి సెంట్రల్ జైలులోనే విచారించాలని ఏసీబీ న్యాయమూర్తి ఆదేశించారు. విచారణ ఫోటోలుగాని, విడియోలుగాని బయటకు రాకూడదని హెచ్చరించారు. విచారణంశాలను సీల్డు కవర్‌లో అప్పగించాలని న్యాయమూర్తి ఆదేశించారు. తొలుత చంద్రబాబును సీఐడీ కస్టడీకి అనుమతించిన న్యాయమూర్తి ఆయనను ఎక్కడ విచారిస్తారని ప్రశ్నించారు. ఆయన ప్రస్తుతమున్న జైలులో విచారిస్తామని సీఐడీ అధికారులు తెలిపారు. సీఐడీ అధికారుల వివరాలు తనకు తెలిపాలని కోరారు. ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విచారణకు అనుమతించారు. ఆదివారం సాయంత్రం కస్టడీ ముగిసిన తరువాత విడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరు పరచాలని న్యాయమూర్తి ఆదేశించారు.

**చంద్రబాబుతో వర్చువల్‌గా మాట్లాడిన న్యాయమూర్తి:** కస్టడీ పిటిషన్‌పై తీర్పు ఇవ్వడానికి ముందు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి హిమబిందు రిమాండ్‌ను రెండురోజులుపాటు పొడిగిస్తూ ఆదేశాలు జారీచేసారు. ఈ సందర్భంలో ఆమె చంద్ర ≫2




## క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

### తనను కస్టడీకి అనుమతించవద్దని కోరిన చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీశాసనసభలో విపక్షనేత చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురయింది. ఆయన స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసునపై శుక్రవారం హైకోర్టు ధర్మాసనం న్యాయమూర్తి క్వాష్ పిటిషన్ డిస్మిస్డ్ అంటూ ప్రకటించారు. తన ఆసనం నుంచి లేచి వెళ్లిపోయారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏపీ అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు నాయుడుపై సీఐడీ ఇటీవల కేసునమోదు చేసింది. ఆయనకు విజయవాడ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి హిమబిందు 14రోజుల రిమాండ్ విధించారు. దీంతో చంద్రబాబ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు ≫2

# అసెంబ్లీలో మళ్లీ అదే సీన్

### గందరగోళంతో ఆరంభమైన సభ

### చంద్రబాబు కుర్చీపై నిలబడటం కాదు, కూర్చోండి అని బాలకృష్ణతో అన్న మంత్రి అంబటి

### మిగిలిన సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన టిడిపి సభ్యులు


స్పీకరు తమ్మినేని సీతారామ్, శాసనసభలో విజిల్ వేస్తున్న బాలకృష్ణ, స్పీకరు పోడియం వద్ద ఆందోళన చేస్తున్న టిడిపి సభ్యులు


**విజయవాడ,సెప్టెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశంలో రెండవ రోజైన శుక్రవారం నిన్నటి దృశ్యాలు చోటు చేసుకున్నాయి. సవాళ్ళు, ప్రతిసవాళ్ళు చోటు చేసుకున్నాయి. టీడీపీ ఎంఎల్ఏల సస్పెన్షన్ల పర్వం కొనసాగింది. వీటిని నిరసిస్తూ టీడీపీలో పలువురు సభ్యులు సభను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి. బిగ్గరగా నినాదాలు చేసుకుంటూ బయటకు వెళ్ళారు. ఇక నేటి సభలో ప్లకార్డుల ప్రదర్శిస్తూ టీడీపీ సభ్యులు స్పీకరు తమ్మినేని సీతారామ్‌పై కాగితాలు చించి ఆయనపై వేసారు. ఫైళ్ళను విసిరారు. ఆయనను పూర్తిగా చుట్టుముట్టి చంద్రబాబు అక్రమ అరెస్ట్ వ్యవహారంలో తాము ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చకు పట్టుబట్టారు. సైకో సీఎం జగన్, చంద్రబాబును బేషరత్తుగా విడుదల చేయాలంటూ నినాదాలు చేసారు. దాంతోవారిపై వైకాంగ్రెస్ సభ్యులు విరుచుకుని పడ్డారు. దీంతో సభ ఆరంభం నుంచే అంతా రచ్చరచ్చగా కొనసాగింది. ఈ పరిణామాల నడుమ టీడీపీ సభ్యుల వైఖరిపై సిఎం జగన్ తీవ్ర అహసనం ప్రదర్శించారు. ఒక పక్క పోడియం వద్ద టీడీపీ శాసనసభ్యులు ఆందోళన చేస్తుంటే సభ కార్యకలపాలకు ఆటంక కలిగిస్తూ ఈలలు(విజిల్స్) వేసారు. వారి చర్యలపై వైకాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు తీవ్ర స్వరంతో తిప్పికొట్టారు. నిన్న మీసాలు, తొడగొట్టావు, ఇప్పుడు ఈలలు వేస్తున్నావు. మీ బావ బండారంబయట పడుతుందని భావిస్తున్నావా? అంటూ పలువురు అధికార పార్టీ ఎంఎల్ఏలు వ్యాఖ్యానించారు. మంత్రి అంబటి రాంబాబు సభలో లేచి నిలబడి మాట్లాడుతూ బాలకృష్ణ, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, గద్దె రామ్మోహనరావులు విజిల్స్ వేయడాన్ని తప్పుపట్టారు. హిందుపురం ఎంఎల్ఏ బాలకృష్ణ విపక్షనేత చంద్రబాబు కూర్చీ ఎక్కి నిలబడటాన్ని ప్రస్తావిస్తూ బాలకృష్ణగారు అది చంద్రబాబు కూర్చి, దానిపై నిలబడటం కాదు అంటూ బిగ్గరగా వ్యాఖ్యానించారు. బాలకృష్ణ తన తండ్రిని చంద్రబాబు వెన్నుపోటు పొడిచి ఆయన పదవి లాక్కొన్న అంశాన్ని గుర్తు చేసుకొండి చంద్రబాబు సీట్లో కూర్చోండి అంటూ వ్యాఖ్యానించారు. ఈక్రమంలో 10నిమిషాలపాటు స్పీకరు ≫2

## ఇంజినీరింగ్‌లో 77% సీట్ల భర్తీ

### సాంకేతిక విద్యా కమిషనర్ చదలవాడ నాగరాణి



**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీరింగ్ కళాశాలల్లో 77శాతం సీట్లు భర్తీ అయ్యాయి. సాంకేతిక విద్యాకమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపిన సమాచారాన్ని అనుసరించి రెండో విడుత కౌన్సెలింగ్‌లో కలిపి ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు, ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో మొత్తం 1,21,997 కన్వీనరు కోటాసీట్లుండగా 94,407 సీట్లు భర్తీ అయ్యాయి. ప్రభుత్వవర్సిటీ కళాశాలల్లో 7,531సీట్లుండగా 5,513 మంది ప్రవేశాలు పొందారు, ప్రైవేటుకళాశాలల్లో 1,10,343 సీట్లుకుగాను 85,111 భర్తీ అయ్యాయి. ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో 4,123 సీట్లుండగా 3,783 మంది ప్రవేశాలు పొందారు. కేవలం రెండో విడతకు ≫2






## తెలుగు రాష్ట్రాలకు మరో రెండు 'వందే భారత్'లు

### రేపు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులలో భాగంగా తాజాగా ఈనెల 24న తెలుగు రాష్ట్రాల్లో కాచిగూడ-యశ్వంతపూర్-కాచిగూడ, విజయవాడ-చెన్నై-విజయవాడల మధ్య మరో రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రవేశ పెడుతున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. కాచిగూడ-యశ్వంతపూర్- కాచిగూడ, విజయవాడ-చెన్నై-విజయవాడల మధ్య తిరిగే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈ మార్గాల్లో అత్యధిక వేగంతో తిరిగే తొలిరైళ్లుగా అధికార ప్రతినిధి తెలిపారు. ఈ నెల 24 న్యూఢిల్లీ నుంచి వీడియో లింక్ ద్వారా జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభిస్తుండగా, ఈకార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, సహాయమంత్రులు రావుసాహెబ్ దానారావు పాటిల్, దర్శన్ విక్రమ్‌జర్దోదస్ పాల్గొంటుండగా, కాచిగూడ రైల్వే స్టేషన్‌లో జరిగే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై ≫2

## తేదీ లేకుండా ఒప్పందమా?

### 'స్కిల్ స్కాం'లో అవినీతి కప్పి పుచ్చేందుకు చంద్రబాబు యత్నించారు: ఆర్థిక మంత్రి బుగ్గన



**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** అవినీతికి అత్యంత సునాయాసంగా కప్పి పుచ్చేందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నించారని ఏపీ ఆర్ధికశాఖ, సభావ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేసారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో టెండర్ల విధానం లేకుండా నామినేషన్స్ ఆధారంగా డొల్ల కంపెనీలకు ప్రాజెక్ట్‌ను అప్పగించారన్నారు. ఇక చేసేది దొంగతనం అందులో కూడా తన మార్కు ఉండే విధంగా చంద్రబాబు వ్యవహరించారన్నారు. పైగా చంద్రబాబును చూసి ఆ కంపెనీ వచ్చిందని చంద్రబాబు చెబుతున్నారన్నారు. శుక్రవారం ఏపీ అసెంబ్లీలో మూడు కీలక బిల్లులను ఆమోదించారు. శాసనసభలో ఆరంభంలోనే ప్రశ్నోత్తర సమయంలో టీడీపీ ఎంఎల్ఏ చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై చర్చకు వాయిదా తీర్మానం స్పీకరుకు అందించారు. ఆయన తిరస్కరించడంతో సభలో టీడీపీ ఆందోళనకు దిగింది. ఈ సమయంలో బుగ్గన స్కిల్ స్కామ్‌పై స్వల్పకాలిక చర్చ జరుపుతున్నట్లు ప్రకటిం చారు. టీడీపీ సభ్యుల్లో కొందరు సస్పెండ్ కావడంతో ఆ పార్టీ ఎంఎల్ఎలంతా సభ బయటకు వెళ్ళారు. ఈ క్రమంలో స్కిల్ స్కామ్‌పై ఏపీ శాసనసభలో స్వల్పకాలిక చర్చజరిగింది. ఈ సందర్భంగా బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ తేదీ అనేది లేకుండా ఈ వ్యవహారంలో ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. తేదీ లేకుండా ఒప్పంద చేసుకోవడం విడ్డూరంఅన్నారు. 2015-16లో రూ.371కోట్లువిడుదల చేసారన్నారు. డిజైన్‌టెక్‌అనేది డొల్లకంపెనీ అన్నారు. ఎంఒయు ≫2


శుక్రవారంరాత్రి గరుడ సేవకు పోటెత్తిన భక్తులు

## సకలం 'గరుడ' మయం!

### ఏడుకొండలవాడి వాహనసేవకు పెద్దసంఖ్యలో భక్తులు

### మధ్యాహ్నానికే నిండిన గ్యాలరీలు

**పి.పద్మనాభమ్/తిరుమల**

ఏదాడిలో తొమ్మిదిరోజులు జరిగే ఏడుకొండలస్వామి బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన 108వైష్ణవ దేశాలలో ఎంతో ప్రాధాన్యత ఉన్న గరుడసేవకు భక్తులు అశేషంగా తరలిరావడం పరిపాటి. శ్రీనివాసుడికి జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు శుక్రవారం రాత్రి జరిగిన గరుడవాహనసేవకు దక్షిణాది రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. మాఢవీధుల్లోని 200గ్యాలరీల్లోనే దాదాపు 2లక్షలమంది భక్తులు కూర్చున్నారు. తమిళభక్తులకు అత్యంతపవిత్రమైన పెరటాసిమాసం తొలి శనివారం కూడా ≫2


శుక్రవారం తిరుమలలో భక్తుల రద్దీని పర్యవేక్షిస్తున్న పోలీసు అధికారులు

# సకలం 'గరుడ' మయం!

≫ కలిసి రావడంతో ముందురోజే లక్షలాదిమంది భక్తులు తిరుమలకు చేరుకున్నారు. గరుడసేవపై సర్వాలంకార భూషితుడైన మల యప్పను వీక్షించి తమ కోర్కెలు చెబుదామని విచ్చేసిన భక్తులతో మధ్యాహ్నం 12గంటలకే తిరుమల మాఢవీధులు భక్తులతో నిండిపోయాయి. బ్రహ్మోత్సవాలకు శుభముహూర్తం ఖరారైన రోజుల్లోనే గరుడసేవ రద్దీ నెలరోజుల ముందుగానే ఊహించిన టిటిడి అధికారులు ఆ దిశగా అన్ని చర్యలు ,ఏర్పాట్లు చేపట్టారు. మరీ ప్రస్తుత ధర్మకర్తలమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి అనుభవజ్ఞులు కావడంతో మాఢవీధుల్లోకి భక్తులు చేరుకునేలా ప్రవేశ మార్గాల గేట్లను సూచిస్తూ బోర్డులు ఏర్పాటుచేయడం, ప్రసారసాధనాల ద్వారా ప్రకటించడం జరిగింది. అనూహ్యంగా వచ్చిన భక్తుల సంఖ్యతో మాఢ వీధులు పూర్తిగా నిండిపోయాయి. మధ్యాహ్నం 12గంటలకు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2లక్షల మంది భక్తులు నిండిపోయారు. వెలుపల ఉన్న భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడానికి పోలీసులతో రాంభగీచా విశ్రాంతి గృహాలు, లేపాక్షి కూడలి, వరాహస్వామి గేట్, పడమరమాఢవీధి గేట్‌ల వద్ద కొంత అసౌకర్యానికి గురయ్యారు. సుమారు70 వేలమందివరకు భక్తులు తిరుమలలోనే పలు చోట్ల వెలుపల వేచివున్నారు. 3గంటల సమయంలో ఏకంగా గ్యాలరీలను టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి మాఢవీధుల్లో వేచివున్న భక్తులను పలకరించి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో దాదాపు ఐదు వేలమంది పోలీసుఅధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ముందుగానే 6లక్షల లడ్డూలు సిద్ధం చేసి నిల్వ వుంచుకోవడంతో భక్తులకు లడ్డూప్రసాదాల కొరత రానీయలేదు. అల్పాహారంగా రెండులక్షలకుపైగా పులిహోర ప్యాకెట్లు, పాలు, కాఫీ, సుండల్, కిచిడీ పంపిణీ చేశారు. దాదాపు 1,500మంది శ్రీవారిసేవకులు, టిటిడి అధి కారులు భక్తులసేవలో తరించారు. సేవాభావంతో విధులునిర్వహించిన అధికారులను అభినందించారు.

**అలిపిరి వద్ద ఆగిపోయిన వాహనాలు:** గరుడసేవరోజు తిరుమలకు పూర్తిగా ద్విచక్రవాహనాలను నిషేధించిన టిటిడి ,పోలీసు అధికారులు సాయంత్రం 4గంటలకేనాలుగుచక్రాల వాహనాలను కూడా అలిపిరి వద్ద ఆపివేశారు. తిరుమలలో 40ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయం 12వేల వాహనాలకు మాత్రమే సరిపోయింది. ఈ కారణంగా సుదూర ప్రాంతాల నుంచేగాక తిరుపతి పరిసరాల్లోని భక్తులు కూడా తమతమ వాహనాలను అలిపిరిలోనే ఆపివేసి ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి తిరుమలకు చేరుకోవాల్సి వచ్చింది. తిరుమలలో పలుప్రాంతాల్లో భక్తులకు వీలుగా జర్మన్‌షెడ్లు ఏర్పాటుచేసి ఎల్ఇడి స్క్రీన్లు ద్వారా గరుడసేవ వీక్షించేలా వసతులు కల్పించారు. ఈ ఏడాది అదనంగా మరో 50వేలమంది భక్తులకు ఆలయం ఎదురుగా వున్న గ్యాలరీల్లో, తూర్పు మాఢవీధి గ్యాలరీల్లోనికి భక్తులను రాత్రి 9గంటల తరువాత అనుమతించి వాహనసేవ వీక్షించేలా పోలీసులు చక్కగా సేవ లందించారు.

# సిఐడి కస్టడీకి చంద్రబాబు

≫ బాబుతో వర్చువల్‌గా మాట్లాడారు. చంద్రబాబుకు జైలు ఎటువంటి సౌకర్యాలున్నది అడిగారు. ఆయనకు ఆహారం,భద్రత అంశాల్లో అందుతున్న చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అసౌకర్యం ఉన్నా తనకు తెలపాలని కోరారు. ఆయనను సీఐడీ కస్టడీ కోరుతున్నట్లు న్యాయమూర్తి చంద్రబాబుకు తెలిపారు. తాను ఈ కేసుతో సంబంధంలేని వ్యక్తినని చంద్రబాబు న్యాయమూర్తికి తెలిపారు. తనను కస్టడీకి అనుమతించవద్దని కోరారు. కేవలం తనపై రాజకీయ కక్షలతోనే తనను కేసులో ఇరికించారని చంద్రబాబు ఆమెకు తెలిపారు. చంద్రబాబుకు రిమాండ్‌లో ఏటువంటి ఇబ్బంది వచ్చిన వెంటనే తనకు దృష్టికి తీసుకుని రావొచ్చునని వివరించారు. అనంతరం ఆమె కస్టడీ పిటిషన్‌పై తీర్పు వెలువరించేందుకు సిద్ధమవ్వగా, హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పు వస్తుందని ఆయన తరపు న్యాయవాదులు తెలియజేసారు. దాంతో న్యాయమూర్తి హైకోర్టు క్వాష్ కోర్టులో తీర్పు అనంతరం చంద్రబాబు కస్టడీ పిటిషన్‌పై తీర్పును ఇచ్చారు.

## క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

≫ చేసారు. ఏపీ హైకోర్టులో వాదనలు మూడు రోజుల క్రితం జరిగాయి. ఈ కేసులో దాదాపు అయిదుగంటల పాటు వాదనలు కొనసాగాయి. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వు చేసినట్లు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రకటించింది. రెండు రోజుల్లో తీర్పు వెల్లడించనున్నట్లు తెలిపింది. ఈ కేసులో ఇరుపక్షాల తరపున ఐదుగురు న్యాయవాదులు వాదనలు వినిపించారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ అసలు ఈ కేసులో అవకతవకలు జరిగిందనడానికి ఆధారాలు ఎక్కడ, డబ్బులు పోయాయని సీఐడీ ఆరోపించిందని,అదే నిజమైతే డబ్బు ఎక్కడికి వెళ్ళిందో ఆధారాలు చూపకపోవడం నైపుణ్య కేంద్రాలు ఇప్పటికి తెరిచే ఉండటం, వాటిలో యువతకు శిక్షణ సైతం కొనసాగుతున్న పరిస్థితులను చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. రాజకీయ కోణంలో కుట్రపూరితంగా ఈ కేసులో చంద్రబాబును ఇరికించారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కేసులో ఫిర్యాదే ఓ అభూత కల్పని అని,ఎఫ్ఐఆర్ చట్టవిరుద్ధంగా ఉందంటూ చంద్రబాబు తరపు న్యాయవాదులు హరీశ్ సాల్వే,సిద్దార్ లూద్రా హైకోర్టు ధర్మాసనం ముందు తమ వాదనలు వినిపించారు. సీఐడీ తరపున వర్చువల్‌గా సుప్రీంకోర్టు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు విన్పించారు. పక్కా నిందితునిగా చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో ఉన్నారని ముకుల్ హైకోర్టుకు వివరించారు. ఆయన క్వాష్ పిటిషన్‌కు అనర్హుడన్నారు. ఎఫ్ఐఆర్ వేసిన వెంటనే చంద్రబాబును అరెస్ట్ చేయలేదు. రెండేళ్ల అన్ని సాక్ష్యాలు సేకరించాకే అరెస్ట్ చేసారని తెలిపారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చి చంద్రబాబు క్వాష్ పిటిషన్ కొట్టివేయాలని ముకుల్ రోహత్గీ విధించారు. సెక్షన్319 ప్రకారం చార్జీషీట్లు ఎన్ని అయినా వేయవచ్చున్నారు. ఎంతమంది సాక్షులను అయినా చేర్చునని సీఐడీ తరపున న్యాయవాదులు ముకుల్ రోహత్గీ,ఎజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి హైకోర్టుకు తమ వాదనలో వివరించారు. రూ.371 కోట్లు ఎక్కడికి వెళ్ళాయో నిగ్గు తేల్చాల్సి ఉందని వారు హైకోర్టుకు వివరించారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఎంవోయూ నుంచి సబ్ కాంట్రాక్టుకు ఎలా వెళ్ళింది? అని ప్రశ్నించారు. అన్ని బోగస్ కంపెనీలు కలిపి ప్రజాధనాన్ని లూటీ చేసాయన్నారు. ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా నిధులు దుర్వినియోగం జరిగిందని వాదించారు. ఈ డీల్‌కు ఆమోదం లేదని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. చంద్రబాబు పథకం ప్రకారమే తన అనుచరులతో కలిసి బోగస్ కంపెనీల పేరుతో రూ.371 కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని సీఐడీ న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. ఈ పిటిషన్‌పై హైకోర్టు నేడు తీర్పు చెప్పింది, చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసులో సీఐడీ వాదనలు హైకోర్టు ఏకీభవించింది. చంద్రబాబు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌లో ప్రతికూల తీర్పు వచ్చిన నేపథ్యంలో ఆయన తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టును ఆశ్రయించే దిశలో సమాలోచనలు చేస్తున్నారు. అంతర్జాతీయ న్యాయవాది హరీశ్ సాల్వే, సుప్రీం కోర్టు న్యాయవాది సిద్దార్ లూథ్రాలు చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై అన్ని సెక్షన్లను ఉటంకిస్తూ, తీర్పులను ఉదాహరిస్తూ వాదించినా సీఐడీ తన ప్రతివాదనను గట్టిగానే విన్పించింది. కేసు విచారణ దశలో ఉండగా పలు అంశాలు వెలుగులోకి వస్తుండగా ప్రతివాది క్వాష్ పిటిషన్ వేయడం సరికాదన్న సీఐడీ వాదనలతో ఏపీ హైకోర్టు ఏకీభవించింది.


శుక్రవారం నిడదవోలు కాలువలో జలదీక్ష చేస్తున్న టిడిపి శ్రేణులు

## తీపర్రులో కుందుల ఆధ్వర్యంలో జలదీక్ష

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల్లో అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు పిలుపు మేరకు 10 రోజున పెరవలి మండలం తీపర్రులో నిడదవోలు కాలువలో నిడదవోలు నియోజకవర్గ టిడిపి నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ జలదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి భారీగా టిడిపి శ్రేణులు, అభిమానులు తరలివచ్చారు. అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టు చేసిన చంద్రబాబును విడుదల చేయాలని కోరారు.

ఈ కార్యక్రమానికి అంబటి వెంకటరమణ, నిడదవోలు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిర్రా చిన ఆశీర్వాదం, నిడదవోలు పట్టణ మాజీ తెలుగు యువత అధ్యక్షుడు, వాకలపూడి వెంకటరత్నం, కరుటూరి సరయ్య, ఆకుల అన్నవరం, కొండపల్లి నరేష్, మద్దుకూరి రాధా, కంటిపూడి రామకృష్ణ గజ్జరాపు శ్రీనివాస్, కరుటూరి లీలా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు తెచ్చాం

≫ కు కృషిచేస్తున్నదని, దశాబ్దకాలంగా మహిళాశక్తి మరింత విస్తరించిందని అన్నారు. రాజకీయపార్టీల్లోకొన్ని మహిళా బిల్లునుపార్లమెంటులో చించివేసాయని, అలాంటి పార్టీలు కూడా ఇపుడు మహిళాబిల్లుకు మద్దతిచ్చాయని మోడీ స్పష్టంచేసారు. ఆర్జేడీ, సమాజ్‌వాదిపార్టీలనుద్దేశించే మోడీ ఈపరోక్షవ్యాఖ్యలుచేసినట్లు తెలుస్తోంది. ప్రతి ఒక్కరాజకీయ పార్టీ ఈ బిల్లుకు మద్దతిచ్చిందన్నారు. మహిళా బిల్లు తమ హయాంలో ఆమోదం పొందడం బిజెపికి దక్కిన అదృష్టమని అన్నారు. కొన్ని నిర్ణయాలు దేశ అదృష్టాన్ని మార్చే శక్తిని కలిగి ఉంటాయని అన్నారు. ఇపుడు ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుకూడా అటువంటి దేనన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు సత్వరమే చట్టరూపంలోకి వస్తుందని, రాష్ట్రపతి ఆమోద ముద్రపడిన తర్వాత నోటిఫికేషన్ వెలువడుతుందని ఇదంతాచట్టప్రకారం నిర్వహించే విధానమని మోడీ మహిళా ఎంపిలకు చెప్పారు. ఈనెల 20,21 తేదీల్లో కొత్త చరిత్రనమోదయిందన్నారు. లోక్‌సభ, రాజ్యసభల్లో పూర్తిమెజార్టీతో ఈ బిల్లు ఆమోదం పొందిందని గుర్తుచేసారు. ఇదంతా కేవలం శక్తివంతమైన, స్థిరమైన నిర్ణయాత్మక ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు సహకరించడంవల్లనే వీలు కలిగిందని మోడీ అన్నారు. మహిళా సాధికారతతోకూడినఅభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న మోడీ ఇచ్చిన హామీల్లో మహిళా బిల్లుకూడా కీలకం. మహిళల భద్రత, రక్షణ, గౌరవం ఇనుమడింపచేసేవిధంగడా ఎన్డీయే ప్రభుత్వం అనేక పథకాలు, కార్యాచరణలు అమలుచేస్తోందన్నారు.

## ఇంజినీరింగ్‌లో 77% సీట్ల భర్తీ

≫ 1,277 మంది మాత్రమే కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రెండో విడుత కౌన్సిలింగ్‌కు 50,378మంది ఐచ్ఛికాలు నమోదు చేసుకున్నారు. వారిలో 9120 మందికి సీట్లు కేటాయించినట్లు తెలిపారు. సీట్లు పొందిన వారు ఈ నెల 25 లోపు కళాశాలల్లో చేరాల్సి వుంటుంది.

## మరో రెండు 'వందే భారత్'లు

≫ సౌందర్ రాజన్, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, విజయవాడలో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైస్‌జగన్‌మోహన్‌రెడ్డి, రైల్వేఅదనపు జనరల్ మేనేజర్ ఆర్. ధనంజయులు ఆయా డివిజన్‌లో డిఆర్ఎంలు, విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొంటారన్నారు. ఈ రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ఒక్కో సర్వీసుకు ఒక్కొక్కటి చొప్పున ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీలతోపాటు, ఏడేసిచొప్పున చైర్ కార్ బోగీలను ఏర్పాటు చేశారు. ఒక్కో రైల్లో 530 మంది ప్రయాణికులు ప్రయాణించ ఏర్పాట్లు చేశారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:22/09/23

| DAY - SINGAM SERIES Dr No:205 | DAY - KUIL SERIES Dr No:205 |
|---|---|
| 1st Prize Rs.100000/- 639214 | 1st Prize Rs.100000/- 452300 |
| 2nd Prize Rs.7000/- 68297 | 2nd Prize Rs.7000/- 11468 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01540 21655 30844 34686 51295 | 10754 12459 13978 52322 56061 |
| 67099 68814 75942 82702 87022 | 58752 70787 76094 89582 99966 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0059 1180 1356 3306 3364 3654 6285 | 0334 2920 4074 4082 4881 5369 5385 |
| 6353 7392 9243 | 5393 5411 8181 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0341 1378 1455 1960 3489 3574 5292 | 0146 0208 1241 3023 3891 4287 5545 |
| 7772 8042 9912 | 8165 8857 9580 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0229 0980 1955 3389 4997 6421 8324 | 0085 1357 2641 4285 5475 7446 9111 |
| 0329 0985 1967 3396 5120 6542 8615 | 0302 1437 2713 4336 5544 7526 9143 |
| 0335 1036 2188 3576 5182 6691 8631 | 0341 1464 3101 4388 5791 7529 9381 |
| 0397 1062 2215 3597 5330 6781 8797 | 0468 1619 3204 4389 5901 7587 9541 |
| 0435 1097 2256 3964 5488 6862 8854 | 0494 1627 3378 4641 6179 7729 9614 |
| 0461 1112 2323 3985 5576 6947 8878 | 0575 1688 3493 4675 6230 7775 9726 |
| 0473 1199 2436 4018 5622 6954 9164 | 0717 1706 3577 4760 6514 7785 9729 |
| 0535 1329 2589 4225 5671 7292 9495 | 0756 1713 3612 4956 6534 7978 9931 |
| 0546 1417 2698 4242 5690 7394 9597 | 0792 1789 3682 4984 6688 8034 9971 |
| 0638 1619 2821 4405 5700 7522 9782 | 1160 2116 3899 5004 6777 8311 9975 |
| 0674 1626 2826 4499 5727 7637 | 1196 2154 3910 5048 6930 8336 |
| 0757 1671 2847 4524 5793 7748 | 1211 2317 4033 5307 6940 8473 |
| 0796 1678 2987 4613 5826 8038 | 1236 2396 4106 5322 7031 8893 |
| 0835 1719 3126 4685 6048 8142 | 1276 2406 4146 5436 7164 8908 |
| 0908 1862 3343 4814 6273 8188 | 1292 2530 4244 5464 7203 8918 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:22/09/23

| DAY - ROSA SERIES Dr No:205 | DAY - DEAR SERIES Dr No:205 |
|---|---|
| 1st Prize Rs.100000/- 743125 | 1st Prize Rs.100000/- 893656 |
| 2nd Prize Rs.7000/- 62466 | 2nd Prize Rs.7000/- 49600 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 26784 31114 42309 53982 60779 | 13672 23369 41873 43413 44401 |
| 61936 68537 77788 89383 89403 | 47018 58306 59104 73643 93841 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1165 1660 2474 3664 4007 7566 8047 | 2749 3537 5002 5443 6202 6492 7476 |
| 8335 8784 9072 | 7904 8633 8718 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2091 2829 3465 4093 5152 5179 5770 | 0804 2613 3615 3952 4003 7212 7584 |
| 6726 6894 8082 | 8510 9264 9733 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0062 1396 2463 3958 5437 7110 9120 | 0056 1774 3524 4676 6215 7722 9336 |
| 0073 1431 2794 3971 5698 7390 9172 | 0303 1985 3635 4696 6270 7726 9677 |
| 0085 1601 2802 4052 5718 7589 9395 | 0319 2076 3640 4787 6327 7965 9683 |
| 0205 1643 2857 4072 5745 7806 9404 | 0330 2146 3719 4859 6499 8118 9698 |
| 0247 1683 3028 4123 5764 7995 9511 | 0579 2151 3778 4948 6619 8198 9747 |
| 0331 1768 3083 4218 5946 8057 9538 | 0669 2258 3782 4988 6932 8271 9786 |
| 0402 1830 3103 4441 6003 8089 9546 | 0706 2309 3957 5109 7006 8552 9809 |
| 0682 1835 3120 4627 6034 8108 9746 | 0904 2344 3966 5213 7031 8585 9836 |
| 0752 1924 3480 4786 6055 8349 9936 | 0941 2376 4145 5389 7109 8646 9846 |
| 0788 1927 3536 5060 6164 8569 9941 | 0975 2628 4190 5659 7126 8798 9921 |
| 0941 1931 3561 5177 6870 8586 | 1256 3017 4214 5738 7157 8810 |
| 1168 2188 3637 5250 6871 8822 | 1339 3276 4255 5781 7188 8860 |
| 1170 2251 3659 5384 6875 8836 | 1449 3285 4429 5839 7210 9049 |
| 1289 2267 3716 5393 7025 8938 | 1458 3289 4448 5881 7330 9079 |
| 1301 2446 3830 5421 7070 9036 | 1724 3388 4509 6035 7713 9176 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:22/09/23

| DAY - THANGAM SERIES Dr No:205 | DAY - VAIRAM SERIES Dr No:64 |
|---|---|
| 1st Prize Rs.100000/- 795403 | 1st Prize Rs.50000/- 218182 |
| 2nd Prize Rs.7000/- 12286 | 2nd Prize Rs.7000/- 52324 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10528 27264 29576 30389 47904 | 11268 24547 24938 33014 48078 |
| 76286 78997 82578 84533 90521 | 63761 71502 83714 89946 92932 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0126 1061 2618 2757 5737 7095 7315 | 0108 0186 2072 2110 2131 3580 3979 |
| 7718 8193 9523 | 7310 8808 9907 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3260 3491 3734 4179 4254 4965 5233 | 0953 3007 3104 3508 4123 5580 6226 |
| 6073 7355 8158 | 8400 8629 8702 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0063 1643 2765 4285 5820 7652 8742 | 0129 1493 2964 4613 6052 7465 8941 |
| 0226 1645 2816 4391 6308 7689 8793 | 0284 1557 3002 4649 6071 7554 9080 |
| 0266 1676 2909 4499 6319 7799 8830 | 0294 1558 3095 4719 6119 7676 9108 |
| 0308 1711 2947 4564 6345 7838 8966 | 0309 1648 3230 4720 6249 7694 9174 |
| 0343 1729 3174 4762 6348 7991 9242 | 0607 1735 3651 4997 6403 7732 9198 |
| 0390 1965 3254 4967 6612 7999 9467 | 0648 1867 3708 5175 6423 7859 9280 |
| 0830 2006 3267 5011 6961 8040 9476 | 0652 1944 3816 5219 6610 7890 9298 |
| 1084 2040 3333 5210 7193 8111 9479 | 0686 2103 4059 5235 6657 7894 9332 |
| 1116 2172 3353 5252 7283 8192 9705 | 0920 2209 4068 5390 6792 7968 9511 |
| 1161 2259 3370 5375 7334 8291 9925 | 0988 2300 4167 5439 6922 8200 9678 |
| 1308 2266 3688 5439 7431 8294 | 1059 2507 4206 5662 7064 8259 |
| 1351 2292 4025 5448 7516 8318 | 1264 2635 4220 5669 7069 8305 |
| 1568 2313 4085 5623 7524 8532 | 1309 2690 4245 5868 7130 8701 |
| 1588 2385 4239 5689 7621 8569 | 1322 2746 4462 5877 7340 8745 |
| 1620 2698 4243 5769 7650 8673 | 1415 2892 4567 5903 7364 8795 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:22/09/23

| DAY - NALLANERAM SERIES Dr No:205 | DAY - MANI SERIES Dr No:64 |
|---|---|
| 1st Prize Rs.50000/- 957217 | 1st Prize Rs.50000/- 218648 |
| 2nd Prize Rs.7000/- 83580 | 2nd Prize Rs.7000/- 75853 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15546 16521 22000 39890 62482 | 00898 20860 31508 32111 32228 |
| 63103 69506 76285 89532 90892 | 56976 63192 92923 93969 97700 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0991 1088 1171 1265 2351 5635 7179 | 0341 1426 2005 2491 3384 5254 5287 |
| 7527 9191 9323 | 7751 7839 7956 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0739 1767 1919 3696 4643 5344 5818 | 0501 2813 3196 4945 5300 6879 7365 |
| 6152 6526 9377 | 7832 9224 9704 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0109 1140 2467 4079 5674 6988 9354 | 0099 1584 2806 4199 5669 7217 9010 |
| 0162 1193 2556 4222 5834 7024 9396 | 0137 1656 2912 4312 5720 7271 9118 |
| 0178 1222 2582 4298 5865 7282 9581 | 0143 1735 2973 4512 5733 7587 9129 |
| 0379 1266 2730 4442 5933 7795 9612 | 0155 1759 3031 4621 5739 7665 9174 |
| 0388 1310 2749 4625 6218 8213 9617 | 0210 1885 3090 4676 5954 7722 9226 |
| 0473 1335 2788 4762 6269 8217 9726 | 0373 1960 3162 4822 6363 7825 9257 |
| 0541 1478 2810 4849 6368 8222 9827 | 0529 1974 3212 4834 6481 7891 9289 |
| 0738 1509 2970 4910 6417 8672 9830 | 0711 2019 3229 4856 6590 7962 9326 |
| 0773 1554 3318 4927 6490 8718 9852 | 0800 2138 3324 4920 6678 8000 9484 |
| 0846 1649 3380 4944 6558 8759 9931 | 1023 2205 3342 5140 6984 8007 9857 |
| 0904 1782 3605 4982 6560 8829 | 1035 2255 3713 5154 7078 8260 |
| 1070 1899 3667 5201 6656 9177 | 1104 2734 3778 5243 7098 8307 |
| 1116 2012 3771 5275 6697 9255 | 1145 2785 4066 5403 7151 8418 |
| 1119 2025 3785 5288 6757 9280 | 1210 2797 4112 5505 7198 8510 |
| 1124 2162 3901 5427 6782 9334 | 1573 2798 4147 5603 7203 8681 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:22/09/23

| DAY - KUMARAN SERIES Dr No:205 | DAY - VISHNU SERIES Dr No:205 |
|---|---|
| 1st Prize Rs.50000/- 742436 | 1st Prize Rs.50000/- 663922 |
| 2nd Prize Rs.7000/- 29332 | 2nd Prize Rs.7000/- 37140 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02582 04671 06798 08817 23980 | 06416 09021 09791 11590 30512 |
| 26087 55267 57833 86659 87162 | 54757 61880 87309 99767 99971 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0250 0514 2084 3270 3997 4238 5798 | 0523 3010 4190 4705 5191 5551 6736 |
| 5908 6051 8085 | 7580 8718 9118 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2996 3035 3156 4990 5948 6562 8014 | 0201 2334 4286 4333 4678 6799 7363 |
| 8393 9517 9627 | 8136 8687 9397 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 1013 2127 3880 6808 8173 9140 | 0165 1529 3474 5599 7172 8455 9421 |
| 0062 1030 2255 4330 6821 8220 9227 | 0203 1594 3743 5647 7210 8456 9428 |
| 0095 1080 2391 4786 6995 8222 9385 | 0300 1636 3849 5744 7254 8504 9580 |
| 0150 1619 2423 4791 7038 8251 9388 | 0356 1760 4027 5776 7301 8518 9637 |
| 0158 1645 2527 4996 7096 8300 9544 | 0513 2106 4103 5784 7437 8527 9649 |
| 0269 1679 2638 5142 7216 8436 9553 | 0618 2172 4129 5953 7854 8533 9769 |
| 0283 1732 2890 5289 7255 8559 9586 | 0818 2346 4228 6077 7892 8586 9832 |
| 0363 1743 2940 5292 7278 8566 9660 | 0969 2424 4231 6395 7924 8617 9844 |
| 0388 1775 3101 5516 7356 8742 9749 | 0974 2581 4366 6465 8023 8689 9873 |
| 0390 1814 3103 5683 7660 8798 9898 | 1243 2677 4369 6741 8095 8765 9907 |
| 0526 1876 3392 5693 7728 8800 | 1245 2799 4435 6744 8121 8810 |
| 0575 1947 3439 5951 7738 8926 | 1327 2824 4571 6900 8144 8877 |
| 0595 1981 3485 6117 7985 8946 | 1331 2979 4776 6963 8218 8915 |
| 0756 1982 3604 6178 8095 9016 | 1482 3219 4905 7102 8301 9119 |
| 0777 2029 3698 6274 8110 9047 | 1503 3231 5344 7130 8394 9214 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:22/09/23

| SWARNALAXMI SERIES Dr No:205 | DAY - LION SERIES Dr No:64 |
|---|---|
| 1st Prize Rs.50000/- 187945 | 1st Prize Rs.50000/- 564336 |
| 2nd Prize Rs.7000/- 76537 | 2nd Prize Rs.7000/- 64761 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19104 21218 32431 43500 54201 | 18603 29289 29841 31813 42668 |
| 65833 76921 87339 98248 98845 | 53452 53965 75355 86691 97511 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0761 1762 2455 2506 3768 5162 6360 | 0453 1447 3294 4968 5346 5557 6052 |
| 7643 9236 9541 | 6309 7693 7746 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0566 0684 1664 2570 3791 3961 6633 | 0111 0592 4829 5175 5493 6098 7471 |
| 6887 7322 8061 | 7792 8489 9609 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0075 1044 1867 4480 5549 7128 8566 | 0204 1454 2828 4095 5313 7029 9301 |
| 0167 1048 1872 4522 5827 7388 8663 | 0376 1458 2882 4254 5333 7076 9313 |
| 0227 1102 1943 4570 5828 7400 8809 | 0455 1660 2921 4285 5471 7274 9522 |
| 0375 1123 2144 4587 5925 7591 8909 | 0460 1778 2968 4391 5756 7646 9674 |
| 0448 1197 2154 4617 5926 7624 8967 | 0483 1808 3100 4726 5765 7676 9746 |
| 0485 1212 2369 4670 5956 7637 9092 | 0806 1978 3111 4791 5824 7710 9747 |
| 0561 1237 2569 4790 6040 7657 9210 | 0889 1985 3352 4837 5964 8176 9800 |
| 0576 1246 2853 4886 6273 7662 9449 | 0935 2039 3354 4878 6101 8291 9836 |
| 0635 1343 2963 4897 6464 7675 9457 | 1052 2052 3659 4906 6249 8414 9856 |
| 0668 1442 3286 4937 6515 7990 9847 | 1130 2296 3729 4926 6410 8420 9935 |
| 0672 1540 3788 5036 6597 8164 | 1312 2299 3788 5031 6604 8549 |
| 0717 1567 3828 5066 6602 8184 | 1331 2334 3802 5193 6728 8587 |
| 0800 1612 4086 5092 6744 8232 | 1379 2438 3920 5265 6784 9001 |
| 0853 1751 4207 5365 7083 8254 | 1399 2576 4031 5307 6860 9250 |
| 0891 1861 4356 5508 7123 8449 | 1442 2798 4050 5310 6913 9252 |

# తేదీ లేకుండా ఒప్పందమా?

≫ పూర్తయ్యాకే ఓ కంపెనీ స్థాపించారు. కీలక పదవుల్లో ఓ ప్రైవేటు వ్యక్తిని పెట్టారు, గంటా సుబ్బారావు అనే ఈ వ్యక్తిని అందలం ఎక్కించారు. ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీలు దర్యాప్తు చేస్తే మనం పట్టించుకోకుండా ఉండాలా?, దోచుకుని దొరికితే సన్మానం చేయాలా?అని ప్రశ్నించారు. ఇందులో సుమన్‌బోస్ కీలక వ్యక్తిఅన్నారు. ఆయన గుజరాత్‌లో సోమేంద్రబోస్ అని, ఇక్కడ సుమన్‌బోస్ అని సంతకం చేసారన్నారు. ఈ స్కామ్‌లో తనకు నచ్చిన వ్యక్తిని చంద్రబాబు పెట్టుకున్నారన్నారు. మనకు ఇంటర్నెట్‌లో స్కిల్ అంశాలకు సంబంధించి చాలావరకు ఫ్రీగానే దొరుకుతుండగా సీమెన్స్ కంపెనీ రూ.3వేల కోట్లు ఇస్తుందంటూ కట్టుకథని చెప్పారన్నారు. ప్రభుత్వ డబ్బును బయటకు తీయడానికే ఈ పని చేసారన్నారు. ప్రభుత్వ డబ్బును బయటకు తీయడానికే ఈ పని చేసారు. ప్రభుత్వ డబ్బును రూ.371కోట్లు తీసేసి, రూ.మూడువేల కోట్లు ఎవరో ఇస్తారంటూ కథలు వినిపించారన్నారు. ఇందులో చాలా క్లియర్ స్కామ్‌కు తెరలేపారు. టెండర్లుకు పోకుండా రూ.371 కోట్లు ఎలా ప్రభుత్వ నిధులను బయటకు లాగాలానే స్కామ్‌లో భాగంగానే ఇది జరిగిందన్నారు. రూ.3వేల కోట్లు ఒక సృష్టి అయితే తద్వారా ఒక క్రెడిట్ పొందాలనే ప్రయత్నాన్ని చంద్రబాబు చేసారన్నారు. ప్రభుత్వ నిధులు లాగేయడానికి సీమెన్స్ కంపెనీని చంద్రబాబు వాడుకున్నారన్నారు. స్కిల్ స్కామ్‌ను గమనిస్తే దీనికి సంబంధించిన ఒప్పందాలపై 13చోట్లు సంతకాలు చేసారని మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యానించారు. ఐఏఎస్ అభ్యంతరాలను చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. చంద్రబాబు అవినీతికి ఐటీశాఖ నోటీసులే సాక్ష్యం అన్నారు. కేవలం సాంకేతిక కారణాలే కోర్టులో చెబుతున్నారన్నారు. ఈ చర్చలో మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ డొల్ల కంపెనీలు పెట్టి స్కిల్ స్కామ్‌లో ఇష్టం వచ్చినట్లుగా అడ్డంగా దోచుకున్నారు. ఏ మొహం పెట్టుకుని నీతిపాలన చేసామని చెప్పుకుం టున్నారన్నారు. రూ.371 కోట్లు స్కామ్ జరిగితే అది పెద్దస్కామా అంటూ ఆయన అనుకూలమాధ్యమాలు కథనాలు రాస్తున్నాయన్నారు. చంద్రబాబు కానుకలోను అవినీతి చేసారన్నారు. చంద్రబాబు హయంలో బెల్లం స్కామ్ కుడా జరిగిందన్నారు. చేసిన నేరాలకు జైల్లో చంద్రబాబు ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిదన్నారు. ప్రత్యేక హోదా అక్కర్లేదని స్వీట్లు పంచాడన్నారు. చంద్రబాబు కుదుర్చుకుందని చీకటి ఒప్పందమేనన్నారు.

# అసెంబ్లీలో మళ్లీ అదే సీన్

≫ సభను వాయిదా వేసారు. సభ తిరిగి ప్రారంభమైనప్పటికి టీడీపీ శాసనసభ్యుల ఆందోళన కొనసాగించారు. ఈ క్రమంలోసభలో పరిస్థితులను వీడియో తీస్తున్న బెండాళం అశోక్, అచ్చెన్ననాయుడుపై స్పీకరు తమ్మినేని సీతారామ్ తీవ్ర స్వరంతో వారిపై మండిపడ్డారు. వారిని సభనుంచి సమావేశాలు పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ గందరగోళ పరిస్థితుల నడుమ సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ లేచిసభలో స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌పై స్వల్పకాలిక చర్చను చేపడుతున్నట్లు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు స్పీకరు పోడియంను చుట్టుముట్టి చేస్తున్న ఆందోళన పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. అసెంబ్లీలో ముఖ్యమైన బిల్లులు పాస్ చేస్తున్న తరుణంలో టీడీపీ సభ్యులు ఈలలు వేయడం ఏమిటీ, ఇప్పటికి సభలో పద్ధతులు మీరి ఇద్దరిని సమావేశాలు పూర్తయియ్యే వరకు సస్పెండ్ చేసిన తరువాత ఇంకా టీడీపీ శాసనసభ్యులు సభలో సభా సంప్రదాయాలకు విరుద్ధంగా ఆందోళన చేస్తున్నారంటే వారి ఆలోచన సరిగ్గాలేదన్నారు. సభలో గందరగోళం సృష్టిస్తున్న టీడీపీ ఎంఎల్ఏలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల రామానాయుడు, రామకృష్ణబాబులపై చర్యలు తీసుకోవాలని స్పీకరుకు సూచించారు. దీంతో వారిని సభ నుంచి ఒక రోజు పాటు సస్పెండ్ చేస్తూ స్పీకరు తమ్మినేని సీతారామ్ ఆదేశాలు జారీ చేసారు. తెలుగుదేశం శాసనసభ్యుల వ్యవహార సరళి చాలా అనుచితంగా ఉందని స్పీకరు వ్యాఖ్యానించారు. శాసనసభా సంప్రదాయాల పట్ల, స్పీకరు పట్ల ఏ మాత్రం గౌరవభావం లేకుండా వారు వ్యవహరిస్తున్నారన్నారు. సభలో నేడు స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్ స్వల్పకాలిక చర్చ జరుగుతుంటే గందరగోళం ఏమిటనీ మండిపడ్డారు. ప్రశ్నోత్తరాల సమయానికి కుడా అడ్డుతగులుతున్నారన్నారు. ఇదేంత వరకు సమంజసం ఆలోచించండి. తనను ఎందుకు అనుచితంగా చూస్తున్నారంటూ ఆయన వారిని ప్రశ్నించారు. ఈ దశలో నలుగురికి మంచి చెప్పాల్సిన పెద్దమనిషి గోరంట్ల బుచ్చయ్య చౌదరికుడా సభలో అనుచితంగా వ్యవహరించడం సరికాదని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల నడుమ టీడీపీ సభ్యులందరు బయటకు వెళ్తూ తాము ఈ సెషనంతా సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. అంతకు ముందు సభలో టీడీపీ సభ్యుల ప్రవర్తనపై అధికార పార్టీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణకు మెంటల్, చంద్రబాబు సీట్లో ఇవాళ బాలకృష్ణ కూర్చున్నారు. పైనుంచి ఎన్టీఆర్‌చూసి సంతోషపడి ఉంటారన్నారు. మానసికంగా సమస్యలున్న బాలకృష్ణను సభలోకి రానిస్తే మనల్ని గన్తో కాల్చినా కేసులుండవనా న్నరు. మాజీ మం త్రి కన్నబాబు మాట్లాడుతూ చంద్రబాబును జైల్లోకి దోమలను పంపి చంపేందుకు కుట్ర జరుగుతుందని టీడీపీ నేత ఒకరు అడ్డగోలుగా ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబుపై బయోవెపన్స్‌ను కుడా పురమాయిసు_ రంటూ ఓ అడ్డగోలు కథ అల్లుతున్నారన్నారు. చంద్రబాబు విజనరీ కాదు. ప్రిజనరీ అన్నారు. ఇప్పటి వరకు ఈ కేసులో 10మందిని అరెస్ట్ చేసారన్నారు. ఏడుగురు నిందితులు బెయిల్‌పై బయటకు వచ్చారు. బెయిల్ మీద వచ్చిన సుమన్‌బోస్ బాబుకు మద్దతు పలకడం విడ్డూరమన్నారు. 17మంది వాంగ్మూలాలను మెజిస్ట్రేట్ ముందు రికార్డు చేసారు. గొప్ప నాయకుడిలా చంద్రబాబు ఫోజులిస్తున్నారన్నారు. దమ్ము దైర్యం ఉంటే టీడీపీ సభ్యులు చర్చకు రావాలని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో చంద్రబాబు అనే సైకో పాలన ఎప్పుడోపోయిందని మంత్రి జోగిరమేష్ వ్యాఖ్యానించారు. ఇక రెండవ రోజు తెలుగుదేశం సభ్యులు ప్రదర్శనగా అసెంబ్లీకి వచ్చారు.

**శాసనమండలిలోను టీడీపీ సభ్యుల ఆందోళన:** శాసనమండలి సమావేశాలు రెండవ రోజు శుక్రవారం ఉదయం 10గంటల ప్రాంతంలో ఆరంభమయ్యాయి. మండలి చంద్రబాబు అరెస్ట్‌పై వాయిదా తీర్మానంను టీడీపీ సభ్యులు మండల ఛైర్మన్ మోషెన్ రాజుకు అందజేశారు. జాబ్ కాలెండర్‌పై పీడీఎఫ్ ఎంఎల్‌సీలు వాయిదా తీర్మానం అందచేసారు. వాయిదా తీర్మానాలను ఛైర్మన్ తిరస్కరించారు. ఈ దశలో టీడీపీ సభ్యులు ఛైర్మన్ పోడియం దగ్గర చంద్రబాబుపై వాయిదా తీర్మానానికి పట్టుబట్టారు. ప్రాపర్ ఫార్మేట్‌లో వస్తే చర్చిస్తామన్నారు. అయినప్పటికి నినాదాలు చేసారు. దీంతో 10నిమిషాలు సమావేశాన్ని వాయిదా వేసారు మండలి ఛైర్మన్, మండలిలో టీడీపీ సభ్యులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. అరుపులు కేకలతో సమావేశం గందరగోళంగా మారింది. ఈ నడమ మండలి క్వశ్చన్ అవర్ కొనసాగింది. ఈ క్రమంలో అయిదు టీడీపీ సభ్యులను ఛైర్మన్ పోడియం వద్దకు వెళ్ళేందుకు ప్రయత్నించారు. వారిని అక్కడ నుంచి పంపించాలని మం డలి ఛైర్మన్ మార్షల్స్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా టీడీపీ సభ్యులు పంచుమర్తి అనురాధ, పరుచూరి అశోక్ బాబులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసారు. చేతనైతే చంద్రబాబు అవినీతిపై చర్చకు రావాలని విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ సవాల్ చేసారు.

## వారం - వర్జ్యం

23-9-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
అష్టమి మ.12.18; మూల మ.2.56
వర్జ్యం: మ.1.22-2.56
మరల రా.12.02-1.33
శుభ సమయం: లేదు
రాహుకాలం: ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** విశాల హృదయంతో వ్యవహరిస్తారు. శుభ కార్య యత్నాలు కలిసి వస్తాయి. వాహన మరమ్మత్తులు చేస్తారు.

**వృషభం:** రాజకీయ రంగంలోని వారికి అనుకూలం. కొనుగోళ్లు సాగిస్తారు. కీలక విషయాల గురించి చర్చిస్తారు.

**మిథునం:** క్రీడాకారులకు శుభ యోగం. దీక్షా కార్యక్రమాలు చేపడతారు. మిత్రుల సలహాలు, సూచనలు పాటిస్తారు.

**కర్కాటకం:** మీ అభిప్రాయాలతో పెద్దలు కూడా ఏకీభవిస్తారు. అవకాశాలు కలిసి వస్తాయి.

**సింహం:** సొంత నిర్ణయాలు తీసుకుంటారు. సెంటిమెంట్ విషయాలు కలిసి వస్తాయి. వాహన యోగం.

**కన్య:** విలాసాలకు, వినోద కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు. దైవ దర్శనం చేసుకుంటారు.

**తుల:** ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. మానసిక వత్తిడికి దూరంగా ఉంటారు.

**వృశ్చికం:** శుభ వార్తలు వింటారు. సలహాలు ఇచ్చేవారు అధికంగా వుంటారు. పుకార్లను నిజమని నమ్ముతారు.

**ధనుస్సు:** పార్ట్ టైం జాబ్ వర్కులను సంపాదిస్తారు. ఆశించిన రుణాలు లభిస్తాయి.

**మకరం:** రచనా వ్యాసంగాలు సాగిస్తారు గృహాలంకరణకు ప్రాముఖ్యతనిస్తారు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కుంభం:** చర్చలు సాగిస్తారు. ఆహార నియమాలు పాటించడం మంచిది. ఆర్థిక స్థితి మెరుగ్గా ఉంటుంది.

**మీనం:** అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటారు. చెల్లింపుల విషయాల గురించి ఎక్కువగా ఆలోచిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ల్యాండర్, రోవర్‌పై ఇంకా ఉత్కంఠ

## పార్లమెంటు ఉభయ సభల్లో ప్రశంసల జల్లులు, చంద్రయాన్-3పై చర్చోపచర్చలు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 ద్వారా ప్రయోగించిన విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు నిద్రావస్థ నుంచి మేల్కొని మళ్లీ పరిశోధనలు ప్రారంభిస్తాయా అన్నదానిపై ఇంకా సందిగ్ధం వీడలేదు. అయితే దేశ వ్యాప్తంగా చంద్రయాన్-3 విజయోత్సవాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రత్యేకించి పార్లమెంటు ఉభయ సభల్లో చంద్రయాన్-3పై ప్రత్యేక చర్చ ప్రారంభించారు. చంద్రయాన్-3 ప్రయోగం, దానిని విజయవంతం చేసిన తీరుపై ఇస్రో శాస్త్రవేత్తలను పార్లమెంటు ఉభయ సభలు అభినందించాయి. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, ప్రాజెక్టు డైరెక్టర్ వీరముత్తువేల్‌లను ప్రశంసల జల్లులతో కేంద్రమంత్రులు, ఎంపీలు ముంచెత్తారు. ముఖ్యంగా కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్ ఇస్రో శాస్త్రవేత్తలను మరోసారి ప్రశంసించి చంద్రయాన్-3తో ప్రపంచరికార్డు సాధించినందుకు అభినందించారు. రాజ్యసభలో ఇంతకు ముందే వేణుంబాక విజయసాయిరెడ్డి, బీద మస్తాన్




జాబిల్లి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్, కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ మంత్రి జితేంద్రసింగ్

రావులు చంద్రయాన్-3పై ప్రసంగించగా, లోక్‌సభలో నరసారావుపేట ఎంపి కృష్ణదేవరాయలు, రాజమండ్రి ఎంపి మార్గాని భరత్, శ్రీకాకుళం ఎంపి కె.రామ్మోహన్‌నాయుడుతదితరులు ప్రశంసించారు. మన రాష్ట్రంలోని శ్రీహరికోట నుంచి ఈ ప్రయోగం జరగడం పట్ల గర్వంగా ఉందని ఎంపిలు పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున చంద్రయాన్-3 నుంచి సిగ్నల్స్ అంగినట్లు ఇస్రో ముందుగా ప్రకటించింది. విక్రమ్ ల్యాండర్ నుంచి సిగ్నల్ అందాయని, జాబిల్లి దక్షిణ ధ్రువంపై అది క్షేమంగా ఉందని ఇందులో పేర్కొన్నారు. మొదట కౌరవ్ స్టేషన్ నుంచి సిగ్నల్స్ అందినట్లు చెప్పారు. అయితే అనంతరం ఈ సిగ్నల్స్ పూర్తిగా చంద్రయాన్-3 నుంచి వచ్చాయా అన్నది కొంత సందేహంగా ఉంది.

ప్రస్తుతానికి అక్కడ శాస్త్రవేత్తలు ఊహించిన దాని కన్నా ఎక్కువ మైనస్ వాతా వరణం ఉండటంతో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు ఇక పనిచేసే అవకాశం లేదని కొందరు అంటున్నారు. మైనస్ 140 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండి ఉంటే ఫలితం వేరేగా ఉండేదని, అక్కడ మైనస్ 200 డిగ్రీల కన్నా ఎక్కువ చలి వాతావరణం వల్ల ల్యాండర్, రోవర్‌లలోని కొన్ని సాంకేతిక ఉపకరణాలు పనిచేసే అవకాశం లేదంటున్నారు. అయితే ఇప్పటికే మన ప్రజ్ఞాన్, విక్రమ్‌లు ఆశించిన మేరకు చంద్రుడి దక్షిణ ధ్రువంపై పరిశోధనలు చేసి భూకేం ద్రాలకు ఎప్పుడో సమాచారం అందించేశాయి.

## పాదయాత్రకు బయలుదేరిన బేబినాయన అరెస్ట్

## 52మంది తెలుగుతమ్ముళ్ల ధర్నా, అరెస్ట్



**బొబ్బిలి, సెప్టెంబర్ 22ప్రభాతవార్త:** చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్‌విఎస్‌కెకెరంగా రావు(బేబినాయన)ఆద్వర్యంలో వివిధరూపాలలో ధర్నా చేసారు. 22న చంద్రబాబునాయుడు సంఘీ భావంగా బొబ్బిలిలో ఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయం నుంచి సింహాలం దేవస్థానంకు కాలినడకన వెళ్ళి మొక్కు చెల్లించుకొంటానని ముందుగా తెలియజేసారు. శుక్రవారం కోట నుంచి ఉదయం బయలుదేరి వెళ్ళుటకు సిద్ధం కావడంతో డిఎస్పీ టి శ్రీధర్ ఆద్వర్యంలో సిఐలు నాగేశ్వరరావు, తిరుమలరావు ఎస్సై ప్రసాద్ ఇతర సిబ్బంది కలిసి బేబినాయన దీక్షను భగ్నంచేసి అడ్డుకొని బలవంతంగా కారులో ఎక్కించికొని బొబ్బిలి పోలీస్ స్టేషన్లో కాకుండా మొరకముడిదాం మండలం బుదరాయివలస గ్రామం పోలీస్ స్టేషన్‌లో ఉంచిం చారు. అనంతరం ఉన్న కార్యకర్తలు బొబ్బిలి బస్ స్టాండ్ కూడలిలో ధర్నాచేసారు. దీనిని పోలీసులు బలవంతంగా 52మంది తెలుగుతమ్ముళ్ళు అరెస్ట్‌లు చేసి నిర్బందించారు. ఇలా చేయడంపై రాష్ట్రవ్యాప్తంగా బేబినాయనకు సంఘీ భావం తెలియజేయడం విశేషం, ఈకార్యక్రమంలో తెంటు లక్ష్మునాయుడు, రాంబర్కిశరత్, ఇతరకార్యకర్తలు అరెస్ట్ చేసారు. జనసేన పార్టీ రాష్ట్రకార్యక్ర మాల కార్యదర్శి పాలూరు బాబు, అతని అను చరులు, చీపురుపల్లి ఇన్‌చార్జ్ కిమిడి నాగార్జున, మాజీ మంత్రి ఆర్‌వి సుజయకృష్ణరాంగారావు విజయనగరం జనసేనపార్టీనేత గురాన అయ్యాలు తమ సంఘాభావం తెలియజేసారు. ఆటవిక పాల నును ముగించేవరకు అందరం ఒక్కటవ్వాలని పిలుపు నిచ్చారు.



మంత్రి బొత్స, మాజీ మంత్రి కన్నబాబు

## ప్రజలను ఈ విధంగానూ మోసం చేస్తారా?:మంత్రి బొత్స

**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు ప్రవర్తన చూస్తుంటే నిజాన్ని అసత్యమని ప్రజలను నమ్మించడానికి నానా పాట్లు పడుతున్నట్లు అర్ధమవుతుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సమావేశాలు టీడీపీ ఎంఎల్‌ఎలు చర్చలు కోసం రావడం లేదని. కేవలం రచ్చ చేయడానికి వస్తున్నారని ఏద్దేవా చేసారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ అసెంబ్లీ సమయాన్ని వృధా చేయడం ధ్యేయంగా టీడీపీ పెట్టుకుందన్నారు. అసభ్యకరంగా ప్రవర్తించి బయటి వెళ్ళిపోతుందన్నారు. అవినీతి కేసులో ఇరుకున్న చంద్రబాబు కేసుపై రెండు రోజులుగా సభలో అసభ్యకరంగా ప్రవర్తిస్తోందన్నారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు అరెస్ట్‌పై సభలో చర్చిద్దామంటే రాకుండా పారిపోతుందన్నారు. చంద్రబాబు నీతిమంతుడు. నిజాయితీ పరుడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ టీడీపీ సభలో నినాదలు చేయడం సబబుకాదన్నారు. ఇలా కుడా ప్రజలను మోసగించాలని టీడీపీ ప్రయత్నిస్తోందన్నారు. రెండు రోజులుగా సభలో టీడీపీ మాట్లాడే భాష చూస్తుంటే అసహ్యం కలుగుతోందన్నారు. చంద్రబాబుపై సీఐడీ కేసు నమోదు చేసింది. కోర్టుకు ఆధారాలు చూపించింది. న్యాయస్థానం ఆ మేరకు స్పందించింది. ఈ విషయంలో వ్యాఖ్యానించడం సరికాదన్నారు. చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఏమీ జరిగిందో ప్రభుత్వం వివరించిందన్నారు. అదే అంశాన్ని శాసనసభలో చర్చించామన్నారు, ఇదే సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి కన్నబాబు మాట్లాడుతూ చంద్రబాబు అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయన్నారు. ఆయన బాగోతాలను ఎవ్వరు దాచిపెట్టలేరన్నారు.

# టిడిపికి బ్రాహ్మణి సారధ్యం తప్పదా?

## వ్యూహంలో భాగమే అయ్యన్నతో ప్రకటన

**విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి** రాష్ట్ర రాజకీయాలు రోజురోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. రాష్ట్ర రాజకీయాలు వేడిక్కెడానికి టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు చేయడమే. ప్రభుత్వం టీడీపీని నాశనం చేయడానికే ఎన్నికలు సమీస్తున్న కొద్దినెలలు ముందు చంద్రబాబును ప్రభుత్వం లేనిపోని అరోపణలతో అరెస్టు చేసిందని టీడీపీ ఆరోపిస్తోంది. ఒకవైపు మాజీ సీఎం చంద్రబాబును అరెస్టుతో టీడీపీలో టెన్షన్ కొనసాగుతుంటే మరోవైపు మిగిలిన రాజకీయపార్టీలు , ప్రజానీకం టీడీపీ భవిష్యత్తు పరిణమాలపై చర్చించుకుంటున్నారు. స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులు దుర్వినియోగంపై ప్రభుత్వం చంద్రబాబును అరెస్టు చేశారు. ప్రస్తుతం చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న విషయం పాఠకులకు తెలిసిందే. చ ంద్రబాబు అరెస్టుతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. కేవలం టీడీపీలో కాకుండే అధికార పార్టీలోనూ రాష్ట్రంలో రాజకీయాలు మలుపు తిరిగాయి. చంద్రబాబు అరెస్టుతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు బ్రేక్ పడింది. ప్రస్తుతం చంద్రబాబుని జైలు నుంచి బయటకు తీసుకువచ్చే పనిలో ఢిల్లీలో కొద్దిరోజులుగా బిజీగా ఉన్నారు. కానీ మరోవైపు



లోకేష్ కూడా ప్రభుత్వం అరెస్టు చేస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ నుంచి రాజమండ్రికి రాగానే లోకేష్‌ను అరెస్టు చేస్తారని సమాచారం టీడీపీకి ఉంది. ఈ విషయంపై ఢిల్లీలో సీనియర్ నాయకులు చర్చించారు. శుక్రవారం హైకోర్టు చంద్రబాబు క్యాష్ పిటిషన్‌ను డిస్మస్ చేయడం, ఎసీబీ కోర్టు రెండు రోజులకు కస్టడీకి అనుమతి ఇవ్వడం వంటి పరిణామాలతో టీడీపీలో మరింత గందరగోళం నెలకొంది. ఈ తరుణంలో భవిష్యత్తులో ఎటువంటి పరిణామాలు ఎదురైన ఎదుర్కొనడానికి స్వర్గీయ ఎన్టీఆర్ కుటుంబంలోనూ, పార్టీలో తీవ్ర స్థాయి లో చర్చలు జరుగుతున్నాయి. పార్టీ బాధ్యతలు ఎవరు భుజాన వేసుకుంటారు? కేడర్‌కు మరింత మనోస్థైర్యం కల్పించడానికి చర్చలు జరుగుతున్నాయి. చంద్రబాబు అరెస్టు తర్వాత ఇప్పటివరకు ఒక్క జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణరామ్ తప్ప స్వర్గీయ ఎన్టీఆర్ కుటుంబమంతా చంద్రబాబుతో ఉన్నాయి. కొన్ని సంవత్సరాలుగా జూనియర్ ఎన్టీఆర్ మాత్రం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. చంద్రబాబు అరెస్టు కొనసాగితే సినీనటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ పార్టీని నడిపించగలరా? అంత ఈజీ కాదనే అభిప్రాయం పార్టీలోనూ, అభిమానుల్లోనూ వ్యక్తమవుతోంది. ప్రస్తుతం పార్టీలో అందరీ నోట నారా చంద్రబాబు నాయుడు కోడలు, బాలకృష్ణ కుమార్తె నారా బ్రాహ్మణి పేరు వినిపిస్తోంది. బ్రహ్మణికి రాజకీయాల్లోకి వచ్చేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని పార్టీలో సీనియర్లు చర్చించుకుంటున్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ మనవరాలిగా, చంద్రబాబు కోడలుగా పార్టీని నడిపించే అన్ని అర్హతులు ఉన్నాయని పార్టీ కేడర్‌లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే పార్టీలో సీనియర్ నాయకుడు, మాజీ మంత్రితి, పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు నారా బ్రాహ్మణి నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధమేనని ప్రకటించారు. టీడీపీ ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొందని ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొంటామని అయ్యన్న ప్రకటించారు. లోకేష్ జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని, టీడీపీని నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, అది సాధ్యం కాదని అయ్యన్న ప్రభుత్వానికి హెచ్చరించారు. పార్టీలో నాయకులకు కొరత లేదని అయ్యన్న స్పష్టంచేశారు. ఈ మాటలన్నీ ఎన్టీఆర్ కుటుంబం అయ్యన్నతో ప్రకటించారని పార్టీ వర్గాలు అంటున్నాయి. వ్యూహంలో భాగంగానే బ్రాహ్మణి పేరును అయ్యన్నతో ప్రకటంచారని పార్టీ వర్గాలు అంటున్నాయి. అందువల్ల చంద్రబాబు అరెస్టు, ఆ తర్వాత లోకేష్ అరెస్టు ఉంటుందని వదంతులకు ఫుల్‌స్టాపు పెట్టాలంటే , కేడర్ చెక్కు చెదరకుండా ఉండడానికి వెంటనే నిర్ణయం తీసుకోవడం మంచిదని పార్టీలో సీనియర్లు అభిప్రాయం వ్యక్తం చేశారని సమాచారం. ఇటీవల మీడియా ముందుకు వచ్చి బ్రాహ్మణి రాజకీయాలపై బాగానే మాట్లాడిందని, పాలిటిక్స్‌పై అవగాహన ఉందని కేడర్ అంటోంది. బ్రాహ్మణి రాజకీయాల్లోకి వస్తే, నందమూరి కుటుంబం సెంటిమెంట్ పార్టీకి బాగానే కలిసి వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదీ ఇలా ఉండగా, టీడీపీకి వెన్నుముక బిసిలే. బీసీ ఓటు బ్యాంకు చేజారి పోకుండా పార్టీలో కొనసాగుతున్న సీనియర్ బీసీ నాయకులకు ప్రాధాన్యత ఇస్తూ, నారా బ్రాహ్మణికి పార్టీ బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని పార్టీ కేడర్ అభిప్రాయపడుతున్నాయి. ఇక ఎన్నికల సమయం దగ్గర పడుతోంది. లోకేష్ అరెస్టు అయితే బ్రాహ్మణి రాజకీయంగా యాక్టివ్ అవ్వడానికి సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే రాజమండ్రిలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా క్యాండిల్ ర్యాలీని చేపట్టారు. లోకేష్ అరెస్టు అయితే ఆగిపోయిన యువగళం పాదయాత్రను బ్రాహ్మణి ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. అయితే, ఏం జరుగుతుందో కొద్ది రోజులు వేచిచూడాల్సిందే.



## వాహానం బేరర్లు, మేళం సిబ్బందికి దాత ఉదారత

**తిరుమల,సెప్టెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు వేంకటేశ్వరస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు గరుడవాహనసేవ సందర్భంగా స్వామివారి వాహనాలను మోసే మోతదారులు, మేళం సిబ్బందికి దాత తన ఉదారతను చాటుకున్నారు. 2లక్షలు రూపాయలు విలువైన 120 పంచెలను బహుమానంగా అందించారు. ఈ పంచెలను ఉదయం పల్లకీ ఉత్సవం అనంతరం వైభవోత్సవమండపంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి చేతుల మీదుగా దాత తమిళనాడుకు చెందిన తంగదొరై అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ తులసీప్రసాద్ పాల్గొన్నారు.

## నిరసన దీక్షలో జెసి సోదరులు

### దివాకర్ రాకతో కార్యకర్తల్లో ఉత్సాహం, అధికారులు సర్వనాశనమవుతారన్న జెసి

**అనంతపురం,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో :** టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా తొందరగా జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ శుక్రవారం తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండల కేంద్రంలో టిడిపి నాయకులు చెన్నకేశవ స్వామి గుడి ఎదురుగా నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు అనంతపురం మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి హాజరు కావడం విశేషం. కొద్ది కొద్దికాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్న మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి యాడికి పర్యటనకు రావడం విషయం అభిమానుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులపై విరుచుకుపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు చేసి అధికారులు సర్వనాశనం అయిపోతారని జెసి వ్యాఖ్యానించడం విశేషం. 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని అన్యాయంగా జైల్లో ఉంచడం సరైంది కాదన్నారు. 70 సంవత్సరాల వయస్సులో తానే జైలుకు వెళ్లి వచ్చానని, 74 యేళ్ల వయసులో ఉన్న చంద్రబాబు జైలుకు వెళ్లిన భయపడే ప్రసక్తే లేదన్నారు. చంద్రబాబు ప్రజల కోసం ఎన్ని త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల సొమ్ము తిన్నవారెవరు బాగుపడే అవకాశాలే లేవన్నారు. ఆయన జైలుకు వెళ్లడం వల్ల ప్రజల్లో మరింతసానుబూతి పెరిగిందని పేర్కొన్నారు. ప్రజలు రోడ్లపై వచ్చే అవకాశం ఉందని, ప్రజలురోడ్లపైకి రాకముందే చంద్రబాబుని విడుదల చేయాలని జెసి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.



యాడికి దీక్ష శిబిరం వద్ద మాట్లాడుతున్న తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, నిరసన దీక్షలో మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి

## తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



## 'కమనీయం శ్రీకాంతుని రూపం'

### పల్లకిపై మోహినీ అలంకార కటాక్షం

**తిరుమల,సెప్టెంబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరుడుగా ఆవిర్భవించి స్వయంగా బ్రహ్మదేవుని చేత బ్రహ్మోత్సవాలు జరిపించుకొంటారనే విశ్వాసం నేటికీ ఉంది. అంతటి మహిమాన్వితుడు శ్రీనివాసుడు బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు ఉదయం కమనీయమైన శ్రీకాంతునిరూపం ధరించి జగత్సమ్మోహకంగా భక్తులకు దర్శనభాగ్యమిచ్చాడు. శుక్రవారం ఉదయం శృంగారరసాధిదేవతగా మోహినీరూపంలో భక్తులకు మోక్షంకలిగించాడు. ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీనివాసుడు దంతపుపల్లకిపై చేతిలో బంగారపుచిలుకను ధరించి మరోరూపంలో పక్కనే శ్రీకృష్ణుడు అలంకృతుడై కన్నులపండువగా ఆలయంముందుకు విచ్చేశారు. 'పుంసాంమోహసరూపాయ' అన్నట్లు శ్రీమహావిష్ణువు ఏరూపం ఎత్తినా, పురుషులకు కూడా సమ్మోహకుడవుతాడు. ఇక మోహినీ రూపంలో చెప్పాల్సిన అవసరం లేదు. భక్తులకు అభయమిచ్చాడు. ఏనుగులు,అశ్వాలు ముందుకు కదులుతుండగా భక్తుల కోలాటాలు, డ్రమ్స్‌వాయిద్యాలు,ఇతర కళాప్రదర్శనల నడుమ ఊరేగింపు అత్యంత రమణీయంగా జరిగింది. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తనలీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలుకాక తప్పదని స్వామివారు చాటి చెప్పారు. తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరని ఈ మోహినీ రూపంలో ప్రకటించాడు. అన్ని వాహనాలు వాహనమండపం వద్దనుండి బయలుదేరితే మోహినీఅలంకారం ఆలయం ముందు నుండే కదలడం విశేషం. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, బోర్డు సభ్యుడు యానాదయ్య, టిటిడి జెఇఒ సదా భార్గవి, వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షి తులు, సివిఎస్ఒ నరసింహకిశోర్ ,జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



అశేషభక్తకోటి మధ్య గరుడునిపై దర్శనమిస్తున్న మలయప్ప

## గరుడునిపై జగన్నాటకసూత్రధారి

### దివ్యమంగళరూప దర్శనంతో భక్తజనం పులకింత

**తిరుమల,సెప్టెంబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజురాత్రి జరిగే గరుడవాహనసేవకు 108 దివ్యదేశాల్లోనే అత్యంత విశిష్టత సంతరించుకుంది. గరుడునిపై ఏడుకొండలవాడిని దర్శించుకుంటే తమ జన్మం పావనమవుతుందని హిందూ భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే ఏడాదిలో జరిగే గరుడసేవలకు భక్తుల నుంచి అంతటి పవిత్రత, ప్రాధాన్యత కనిపిస్తుంది. వార్షిక బ్రహ్మోత్సవాలలో ఐదవరోజు శుక్రవారంరాత్రి జగన్నాటకసూత్రధారి శ్రీమలయప్పస్వామి తనకిష్టమైన గరుడునిపై విహరిస్తూ భక్తజనానికి దర్శనమిచ్చాడు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత విశేషసర్వాలంకభూషితుడైన మలయప్పను సర్వాంగసుందరంగా, లక్ష్మీకాసుల హారం, పచ్చల హారంతో అలంకరించిన అర్చకులు 7గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చి ఊరేగించారు. చల్లటివాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య మెల్లగా మలయప్ప స్వామి భక్తకోటిని కరుణించడానికి ఆలయమాఢవీధుల్లో ఊరేగడానికి కదిలాడు. ఆద్యంతం భక్తుల భక్తిపారవశ్యంతో గరుడునిపై కటాక్షించాడు. గోదాదేవి ప్రత్యేక పూలమాలలు ,సహస్రనామమాలహారం అలంకృత ఛత్రాలు స్వామివారి గరుడవాహనసేవకు మరింత శోభను చేకూర్చాయి. గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజేశారు. గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. మెల్లగా మాఢవీధుల్లో వేచివున్న భక్తజనానికి స్వామివారు నేనున్నానంటూ అభయమిచ్చాడు.



## మధ్యాహ్నానికే నిండిన కొండ!

### ఉదయం నుండే గరుడవాహానానికి పోటెత్తిన భక్తులు

### తిరుమలలో 2.50లక్షలమంది భక్తులు , సౌకర్యాలు భేష్ అయినా తప్పని తిప్పలు

**తిరుమల,సెప్టెంబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** స్వయంగా బ్రహ్మదేవుడే ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి బ్రహ్మోత్సవాలు జరిపిస్తారని, ఇందులో 108 వైష్ణవ దివ్యదేశాలలో ఎంతో విశిష్టమైన గరుడసేవ వీక్షణం భక్తులకు ముక్తిదాయకమని విశ్వాసం ఉంది. ఇదే నేపథ్యంలో బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజురాత్రి జరిగే గరుడసేవకు శుక్రవారం ఉదయంనుండే భక్తులు తిరుమలకు చేరుకోవడం, ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో గంటలతరబడి వేచివుండటం జరిగింది. రాత్రి 7గంటలకు గరుడవాహనసేవ వాహనమండపం వద్దనుండి మొదలైనా ఉదయం11గంటల నుండే భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. గరుడవాహనసేవ వీక్షణకు తెలుగురాష్ట్రాల్లోనుండేగాక తమిళనాడు,కర్నాటక,మహారాష్ట్ర ప్రాంతాలనుండి భారీగా భక్తులు రావడంతో తిరుమలకొండలు భక్తజనసందోహంగా మారింది. శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2.10లక్షల మంది భక్తులు నిండిపోయారు. మిగిలిన భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడానికి ప్రత్యేక క్యూలైన్ల వద్ద వేచిఉండాల్సి వచ్చింది. కొండపై ఎక్కడ భక్తులను అక్కడే నిలువరించారు. దాదాపు 50వేల మందివరకు భక్తులు తిరుమలలోనే పలు చోట్ల వెలుపల వేచివుండటం విశేషం. సాయంత్రం 4గంటల తరువాత భక్తులను గ్యాలరీ ల్లోకి అనుమతించలేదు. ఉదయానికే ఒకలక్షమందివరకు భక్తులు వున్నారు. ఉదయం 11గంటలనుండి మధ్యాహ్నం 1గంటవరకు తిరుమలలో ఆలయతూర్పుమాఢవీధి, దక్షిణమాఢ, ఉత్తర పడ మరవీధుల్లో గ్యాలరీలు పూర్తిగా నిండిపోయాయి. మధ్యాహ్నం 12గంటలనుండి భక్తులకు నిరంతరాయం గా భక్తులకు అల్పా హారం టీ,మజ్జిగ పంపిణీ చేశారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నెం.09/టి.ఓ/2023-24 తేదీ: 21.09.2023
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గల రామచంద్రపురం నందు గల కొత్త గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ భవనములో మొదటి అంతస్తు నందు అదనపు గదే నిర్మాణము కొరకు బిడ్డను కోరబడుచున్నవి. టెండరుదారు వారి బిడ్స్‌ను 06.10.2023, మ.2.30గం. వరకు ఆఫర్ చేయవచ్చును. వివరాలను www.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్: 9440818052.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజన్, అమలాపురం.
DIPR.No.11020/CL/Advt/1/1/2022-23 తేదీ: 22.09.2023

వార్త

మానవత్వం విజయం పొందాలంటే సాత్వికశక్తి అవసరం.

-బాబా ఆమ్టే

# భద్రత కంటే రాబడే ముఖ్యమా?

మానవుడి సుఖానికి, సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. మరి ఆ సోపానాలు మృత్యువుకు మార్గాలు అయితే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రోడ్డు ప్రమాదాలలో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారిసంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. రహదారి భద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్ద పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడో లేక ప్రముఖులు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడో అన్ని స్థాయిల్లో చర్చలు జరుగుతాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించిడం,ఆ తర్వాత మరిచిపోవడమో, లేక మరిచిపోయినట్లు నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. ఫలితంగా యేడాదియేడాదికి ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఈ రోజు, ఆరోజు అనికాదు దేశంలో రక్తసిక్తం కాని రోజంటూ ఉండదు. మొన్న ఆదివారం తెలంగాణకు చెందిన ఎనిమిది మంది మిత్రుల బృందం పయనిస్తున్న వాహనం మహారాష్ట్రలోని అమరావతి జిల్లా చిక్కల్‌దార్ సమీపంలో ఘాట్‌రోడ్డుపై అదుపు తప్పడంతో రెండు వందల అడుగుల లోతు లోయలో పడిపోయింది. నలుగురు అక్కడికక్కడే మరణించగా మరో నలుగురు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. అంతకుముందు రోజు చిత్తూరుజిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మరణించగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం నల్గొండ జిల్లాలో జరిగిన రోడ్డ ప్రమాదంలో ఐదుగురు మరణించారు. రహదారి భద్రతలో వేగంకన్నా ప్రాణం మిన్నఅనే ప్రధాన సూత్రాన్ని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నారు. మరొకపక్క గంటకు రెండువందల కిలోమీటర్లకుపైగా దూసుకువెళ్లే అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతాపరమైన ఏర్పాట్లతో వాహనాలను తయారు చేస్తున్నారు. ఇంకొకపక్క ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ఎప్పటికప్పుడు ప్రకటిస్తున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. అయినా ప్రమాదాల సంఖ్యఅంతకంతకు పెరుగుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా ప్రమాదాల పెరుగుదలలో భారతదేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. ప్రపంచ వ్యాప్తంగా యేటా రహదారి ప్రమాదాల్లో దాదాపు పద్నాలుగు లక్షలమందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నట్లు అంచనా. భారత్‌లో 2018లోనే దాదాపు లక్షాయాభైవేల మంది చనిపోయారు. ప్రపంచంలోని మోటారు వాహనాల్లో భారత్‌లో ఉన్నది రెండు శాతం మాత్రమే. అయినా మొత్తం రహదారి ప్రమాదాల్లో పదకొండు శాతం భారత్‌లోనే జరగడం ఆందోళనేకాదు ఆవేదనకలిగిస్తుంది. ఇక ప్రమాదాల్లో క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంచనాలకే అందడం లేదు. కొందరు శాశ్వత వికలాంగులుగా మారిపోతున్నారు. ఆస్తినష్టం కూడా భారీగానే జరుగుతున్నది ఆస్ట్రేలియా, బ్రిటన్ తదితర దేశాల్లో ఆయా ప్రభుత్వాలు సమర్థవంతమైన చట్టాలు తీసుకురావడంవల్ల కొంతవరకు ప్రమాదాలు నియంత్రించగలిగాయి. భారత్‌లో ప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. 2014 జూన్‌లో అప్పటి కేంద్రమంత్రి జోగినాథ్ ముండే రహదారి ప్రమాదంలో మరణించినప్పటి నుంచి ఈ రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు ప్రయత్నాలను తీవ్రతరం చేశారు. 2020 నాటికి రహదారి ప్రమాదాల మరణాలను సగానికి తగ్గించాలంటూ బ్రెసిలియా ఒప్పందంపై భారత్ సంతకం చేసిన తర్వాత నూతన బిల్లుకు రూపకల్పన జరిగింది. మోటార్ వాహనాల సవరణ బిల్లు 2019కి పార్లమెంటు ఆమోదముద్ర వేసింది. నిబంధనలను అతిక్రమించే వాహనదారులపై భారీగా జరిమానాలను విధించాలని ప్రతిపాదించింది. ఈ చట్టంతోనైనా కొంతలో కొంత మార్పువస్తుందని ఆశించారు.కానీ తగ్గడం అటుంచి పెరిగిపోతున్నాయి. ఇక ఈ ప్రమాదాల్లో మరణించేవారి మృతదేహాలను కడసారి చూపులకైనా ఇంటికి తీసుకువెళ్లాలని మనసులో ఉన్నా ఆర్థిక పరిమితుల దృష్ట్యాఎందరో ప్రమాదం జరిగిన ప్రదేశంలోనే ఖననం చేసి వెళ్లిపోతున్నారు. ఇక ఒంటరిగా ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురై, ఏ ఆధారం లేక గుర్తింపునకు నోచుకోలేకమరణించే వారివి అనాధశవాలుగా మిగిలిపోతున్నాయి. మరికొన్ని ప్రమాదాలు వెలుగు చూడకుండా పోలీసు రికార్డులకు ఎక్కకుండా కనుమరుగైపోతున్నాయి. ఈ ప్రమాదాలకు ఎన్నో కారణాలున్నా మద్యం కీలకపాత్ర పోషిస్తుందనేది అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. ఈ మద్యానికి మాదకద్రవ్యాలు తోడౌతున్నాయి. అయినా ఆదాయ ఆరాటంలో మద్యాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. రహదారుల పక్కనే అందుబాటులో ఉండేవిధంగా మద్యం షాపులు పెట్టించి అమ్మేందుకు ప్రభుత్వాలే ప్రోత్సహించడం దురదృష్టకరం. దీనివల్ల ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం విచారకరం. ఒకపక్క మద్యం సేవించండి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అంటూ మరొకపక్క మద్యం తాగి వాహనాలను నడిపితే శిక్షలు తప్పవని హెచ్చరిస్తూ కేసులు పెట్టి భారీగా జరిమానాలు విధించి ఖజానాను నింపుకోవడం ఎంతవరకు సమంజసం? ఇప్పటికైనా పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడంమాని మానవతాదృష్టితో ప్రమాదాల నివారణకు నడుంకట్టాలి. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యుదేవతల్లా రోడ్లపై వీరవిహారం చేసి వేలాది మంది ప్రాణాలను బలికొనక తప్పదు.

సరైన ప్రదేశంలో, సరైన విషయం చెప్పడం ఎంత అవసరమో, తగనిచోట, తగనిమాట చెప్పకుండా ఉండటం అంతే అవసరం.



రాల్ఫ్‌వాల్డో ఎమర్సన్

మూర్ఖులకు వివేకం బోధించడం వృధా, శ్రమ. బొగ్గును ఎంత కడిగినా తెల్లబడదు.



కబీరు

## ప్రజావాక్కు

### ఓటు రాజకీయాలు

రెండువేల పద్నాలుగుకి ముందు గ్యాస్ సిలిండర్ ధర 400 రూపాయలు ఉండేది. బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక దాని ధర పెరిగి పెరిగి 1200 రూపాయలు అయింది. రాఖీ పండగ సందర్భంగా మోడీ మహిళలకు ఇస్తున్న కానుక అంటూ బండ ధరను 200 రూపాయలు తగ్గించి వెయ్యికి అందిస్తున్నారు. ఇదీ ఎక్కువే కదా! ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు జరగవలసి ఉంది కాబట్టి ఈ మాత్రమైనా తగ్గించారు. లేకుంటే ఈ తగ్గుదలా ఉండేది కాదు. మరోవంక లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభ ఎన్నికలు ఏకకాలంలో జరిపితే తమకే విజయావకాశాలు అధికంగా ఉంటాయనే ఉద్దేశ్యంతో జమిలి ఎన్నికల ప్రతిపాదన తెచ్చింది.ప్రతిపక్షపార్టీలు బలపడక ముందే ఎన్నికలు నిర్వహించాలని తొందరపడుతోంది. గతంలో కూడా ఎన్నికలుజరిగే ముందు పుల్వామా సంఘటన చోటు చేసుకుంది. దాన్ని ప్రచారం చేసుకుని లబ్ధి పొందింది. తన స్వార్థ ప్రయోజనాలకోసమే బిజెపి పనిచేస్తుంటుందని చెప్పడానికి ఈ చర్యలే ఉదాహరణ.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నినాదంగానే మిగిలిన నిరుద్యోగం

ఏడు దశాబ్దాల స్వాతంత్ర్య భారత్‌లో పేదరికం, నిరుద్యోగ నిర్మూలన ఒక నినాదంగానే మిగిలిపోయింది. పేదరికం నిరుద్యోగం పరస్పర ప్రభావిత అంశాలు. పేదరికం, నిరుద్యోగానికి దారితీస్తేనిరుద్యోగం పేదరికాన్ని విస్తృతపరుస్తుంది. నిరుద్యోగ యువత సామాజిక అశాంతికి దారితీయడం శోచనీయం. దేశ యువత నిరాశ నిస్పృహల్లో చిక్కుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు యువతను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకునే సంస్కృతి మారాలి. ప్రతి రాజకీయ పార్టీయువత సాధికారిత సాధనదిశగా శిక్షణ అవగాహన చైతన్య సదస్సులు,నిర్వహించి యువతను తీర్చిదిద్దాలి. ప్రభుత్వభృతి పెన్షన్‌మీద ఆధారపడేవిధానాలకు స్వస్తి పలకాలి.

-ఎన్. కనకయ్య, హైదరాబాద్

### దొరికేంతవరకే దొరలు

చిదంబరం,మనీష్ సిసోడియా, రేవంత్, జగన్, తాజాగా చంద్రబాబు వీరంతాసెలబ్రెటీలు.సమాజంలో పేరు ప్రఖ్యాతులు ఉన్నవారు. ఇలాంటి వారి వద్దకు వెళ్లవలసిన అవసరం పోలీసులకి ఎందుకుఉంటుంది. ఏఆధారాలు లేకుండా అదుపులోకి ఎందుకు తీసుకుంటారు. అనవసరంగా పెద్ద మనుషుల వరకు వెళ్లి వారు తమ డిపార్టుమెంటుకి చెడ్డపేరు ఎందుకుతెచ్చుకుంటారు. అని కనీసపు ఆలోచన చేయకుండా అందరు పోలీసులనే తప్పుపడుతుంటారు.

-శ్రీవిద్య, హైదరాబాద్

### మహిళాబిల్లు చరిత్రాత్మకం

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 22 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'నారీ శక్తి వందన్ అధినీయం'కు లోక్‌సభ ఆమోదం తెలపడం చారిత్రాత్మకం.మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభ ఏకగ్రీవంగా ఆమోదించడం దేశ చరిత్రలోనే సంచలన మార్పుగా అభివర్ణించవచ్చు. రాజ్యాంగ సవరణ బిల్లుకు సంబంధించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 368(2) ప్రకారం ఈబిల్లు ఆమోదం పొందడం దీని ప్రకారం సభలోని మొత్తం సభ్యులు మూడింట రెండోవంతు మంది మద్దతు తెలపాల్సి ఉండగా 454మంది ఎంపిలు అనుకూలంగా ఇరువురు ఎంపిలు వ్యతిరేకంగా ఓటు వేయడం సుమారు ఎనిమిది గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన చర్చలో 60 మంది ఎంపిలు పాల్గొని అందులో 27మంది మహిళా ఎంపిలు పాల్గొని బిల్లుపై అధికార విపక్షసభ్యులు, విమర్శలు, వాదోపవాదాలు జరిగి ఎట్టకేలకు ఈబిల్లు పాస్ అయింది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అనవసర రాద్ధాంతం

రాజకీయ నాయకుడు ఎవరైనా అరెస్టు అవగానే జరగరానిదేదో జరిగిపోయినట్టు బ్రహ్మాండంబద్దలైపోయినట్టు మా నాయకుడిని అరెస్టు చేయడం అన్యాయం. అక్రమం అంటూ గొడవ చేయడం హింసకు పాల్పడటం పాలక పార్టీ వారే పనిచేస్తారంటూ నెపం వారిపై నెట్టేయడం రాజకీయ పార్టీల వారికి మామూలైపోయింది. జగన్‌అరెస్టు అయినప్పుడు కూడా ఇలానే జరిగింది. ఆయనపై కక్షగట్టి అరెస్టు చేయించారని అప్పట్లో జగన్ అభిమానులు రెచ్చిపోయి విధ్వంసం సృష్టించారు. కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై చంద్రబాబు నాయుడే జగన్‌ను అరెస్టు చేయించారని వారిని బాగాతిట్టుకున్నారు.శాపనార్థాలుపెట్టారు.ఇప్పుడు చంద్రబాబువిషయంలోను అలానే జరుగుతోంది. చంద్రబాబు అరెస్టుకు జగనే కారణమంటున్నారు. అందరూ ఆయన్నే నిందిస్తున్నారు. ఎవరు కరెక్ట్? ఎవరు రాంగ్? ప్రజలు ఎవర్ని నమ్మాలి?

-మిథునం, హైదరాబాద్

### మినీ బస్‌డిపోలు ఏర్పాటు చేయాలి

రెండుతెలుగురాష్ట్రాల్లో మినీబస్‌డిపోలు ఏర్పాటు చేయాలి. మినీ డిపోలుంటే బస్సులకు ఇంధనం మార్చుకోవడానికి, టిక్కెట్ మిషన్‌లు మోరాయిస్తే మార్చుకోవడానికి అవకాశం కూడా ఉంటుంది.పాలకులు ఇచ్చినవాగ్దానాలలో మినీ బస్ డిపోలుకూడాఉన్నాయి.సత్వరం మినీబస్‌డిపోలు ఏర్పాటుకు సంబంధిత అధికారులతో ప్రతిపాదనలు తీసుకొని నిర్మితమయ్యే విధంగా చూడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మోసాల ఊబిలో బ్యాంకులు!

**బ్యాంకింగ్ వ్యవస్థ ఎంత అభద్రతతో కొనసాగుతున్నదో జరిగిన,జరుగుతున్న ఈ మోసాలు రుజువు చేస్తున్నాయి.ఎన్ని చట్టాలున్నా నిబంధనలు ఎంత కఠినతరం చేసినా తనిఖీ వ్యవస్థలను ఇవి అమలు చేసి బ్యాంకుల్లోని ప్రజాసొమ్మును కాపాడేందుకు నెలనెలా వేలు,లక్షల రూపాయల జీతభత్యాలు తీసుకుంటున్న అధికారగణంఉన్నా ఈ దోపిడీ మాత్రం ఆగడంలేదు. బ్యాంకులను మోసంచేసి ఇలా వేల కోట్లు దోచుకోవడం ఇది మొదటిది కాదు. చివరిది కూడా కాదు. ఇప్పటికే ఎందరో ఘరానాపెద్దలు వేలాది కోట్లరూపాయలను బ్యాంకులకు టోపీపెట్టి విలాసవంతమైన జీవితాన్ని విదేశాల్లో గడుపుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

ఒక్కసారి మోసపోతే దగా చేసిన వారి తప్పు. రెండోసారి దగాపడితే మోసపోయిన వారిది కూడా తప్పంటారు పెద్దలు. ఒకసారి కాదు రెండుసార్లు కాదు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ వందల సార్లు పాలకులు మోసపోతూనే ఉన్నారు. అధికారంలో ఎవరు ఉన్నా, కారణాలు, కారకులు ఎవరైనా,ఈ దోపిడీ యధేచ్ఛగానే జరుగుతున్నది. ఎన్నివేల కోట్ల రూపాయలు అక్రమార్కుల పాలయ్యాయో లెక్కలకు అందకపోవచ్చు. బ్యాంకుల్లో ఉన్న ప్రజాసొమ్మును భోంచేయడం, విదేశాలకు పారిపోవడం పరిపాటిగా మారిపోతున్నది.వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీకానీ అంతకుముందు పారిశ్రామికవేత్త విజయ్‌మాల్యాకానీ బ్యాంకులను వేలాదికోట్ల రూపాయలు మోసంచేయడం ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తోంది. వారు,వారి సన్నిహితులు దేశసరిహద్దులు దాటిపోయిన తర్వాత కానీ పాలకులు కళ్లుతెరవలేదు. బ్యాంకింగ్ వ్యవస్థ ఎంత అభద్రతతో కొనసాగుతున్నదో జరిగిన, జరుగుతున్న ఈమోసాలు రుజువుచేస్తున్నాయి. ఎన్నిచట్టాలున్నా నిబంధనలు ఎంత కఠినతరం చేసినా తనిఖీ వ్యవస్థలను ఇవి అమలుచేసి బ్యాంకుల్లోని ప్రజాసొమ్మును కాపాడేందుకు నెలనెలా వేలు, లక్షలరూపాయలు జీతభత్యాలు తీసుకుంటున్న అధికారగణం ఉన్నా ఈదోపిడీ మాత్రం ఆగడంలేదు. బ్యాంకులను మోసంచేసి ఇలా వేలకోట్లు దోచుకోవడం ఇది మొదటిది కాదు.చివరిది కూడా కాదు. ఇప్పటికే ఎందరో ఘరానా పెద్దలు వేలాది కోట్లరూపాయలను బ్యాంకులకు టోపీపెట్టి విలాసవంతమైన జీవితాన్ని విదేశాల్లో గడుపుతున్నారు. చట్టాలున్నా,నిబంధనలున్నా జంకుగొంకు లేకుండాపోతున్నారు. అంతేకాదు అటు దర్యాప్తు అధికారులపట్ల కూడా పెద్దగా భయభక్తులు లేకుండాపోయాయి. కర్రలేని వారిని గొర్రెకూడా కరుస్తుందంటారు.అలాఉంది మన దర్యాప్తు అధికారుల పరిస్థితి. చట్టంలో కూడా కొన్ని లోపాలు ఉన్నాయనేది కూడా నిజమే కావచ్చు. మన రాజ్యాంగ నిర్మాతలు కులమత, వర్గ లింగబేధాలు లేకుండా అందరికీ సమానంగా వర్తించేవిధంగా శాసనాలతో రాజ్యాంగాన్నిరూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలుచేస్తారనే ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగి, దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాదిరూపాయలు పంచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారుచేసి అవసరమైన సాక్ష్యాలతో కోర్టు ముందు నిలబెట్టి నేరాన్ని రుజువుచేయడంలో అధికారులు విఫలం అవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసు వీగిపోయేలా తయారుచేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టులముందు రుజువులు సర్వంసిద్ధం చేసినపుడు రాజకీయ కారణంగా పాలకులు మోకాలొడ్డిన సందర్భాలున్నాయి. ఇలాంటి పాలకుల చర్యలు సమర్థవంతంగా దర్యాప్తుచేసి అధికారుల్లో నిస్పృహ పెంచుతున్నారు. ఇక చట్టం అప్పటిపరిస్థితులకు అనుగుణంగా తయారుచేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే దర్యాప్తు అధికారుల వాదన కూడా సమంజసమే కావచ్చు. కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద తేడాలేకుండా ఎంతవరకూ చిత్తశుద్ధితో వ్యవహరించగలరనేదే ముఖ్యం. నిరుపేదలు పోలీస్ స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో, వారిని ఏదో నేరంలో అదుపులోకి తీసుకున్నపుడు ఎలా ప్రవర్తిస్తారో అలాగే ఘరానా పెద్దల విషయంలో ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. అందుకే వైట్‌కాలర్ నేరాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. మద్యం వ్యాపారి విజయ్‌మాల్యా కేసునే తీసుకుందాం. ఆయన మోసం 2011లోనే ఆరంభమైంది.అయినా 2016వరకు ఫిర్యాదు చేయడానికి కూడా బ్యాంకులు ముందుకు రాలేదు.ఆయన వెనుకవున్న రాజకీయశక్తి అలాంటిది. భారతీయ బ్యాంకులకు ఆయన దాదాపు తొమ్మిదివేల కోట్లకుపైగా టోకరా వేసారు. 2016లో పలు బ్యాంకులు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి.ఆయన విదేశాలకు వెళ్లకుండా ఆదేశాలివ్వాలని,సుప్రీంకోర్టును చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం స్పందించేలోగా ఆయన విదేశాలకు వెళ్లిపోయారు.

ఒక్క మాట

ఆయన 2017లో లండన్‌లో అరెస్టు అయిన వెంటనే బెయిల్ దొరికింది. భారత్‌కు తీసుకువచ్చేందుకు దర్యాప్తు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఇంకా కొలిక్కిరాలేదు. ఇపుడు వడ్డీతోకలిసి దాదాపు అప్పు 20వేల కోట్లవరకూ చేరి ఉండవచ్చు. ఆ సంగతి అటుంచితే కేసు దర్యాప్తుకు ఎన్నికోట్లు ఖర్చుపెట్టారో?ఎన్ని వ్యయప్రయాసలకు లోనవుతున్నారో? లెక్కకు అందదు. ఇక సాఫ్ట్‌వేర్ కంపెనీ సలహాదారుగా పనిచేసిన దీపక్ తల్వార్ ఆదాయం పన్ను ఎగవేయడంలో బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్ లాంటిప్రాంతాలనుంచి పెద్ద ఎత్తున లావాదేవీలు జరిపారు. భారీగా మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆయుధాల వ్యాపార రంగంలో అత్యంత వివాదాస్పదుడుగా పేరుపొందిన సంజయ్‌భండారి ఇంటిపై జరిపిన దాడుల్లో రక్షణశాఖ కొనుగోళ్లకు సంబంధించిన అత్యంత రహస్య కీలక సమాచారం లభించింది. అధికారిక రహస్య చట్టాల కింద ఢిల్లీలోని న్యాయస్థానం ఆయన్ను నేరస్తుడిగా ప్రకటించింది. దర్యాప్తు అధికారులు అప్రమత్తం అయ్యేలోగా ఆయన విదేశాలకు పారిపోయారు. ఇలా ఎన్నో కేసులను ఉదహరించవచ్చు. ఇక పలు బినామీ కంపెనీల పేరుతో ఖాతాలను తెరిచి బ్యాంకులను భారీగా మోసం చేసారన్న ఆరోపణలపై ఆంధ్రాబ్యాంకు మాజీ డైరెక్టర్ ఒకరిని 2018లో అరెస్టుచేసారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర పూణె జోన్ మాజీ అధిపతి దాదాపు800 కోట్లరూపాయలకుపైగా దగాచేసారని 2017లోనే సిబిఐ అరెస్టుచేసింది. నిబంధనలను అతిక్రమించి ఒక సరుకు రవాణా కంపెనీకి ఫోర్జరీ పత్రాల ఆధారంగా 2800 కోట్లరూపాయలు రుణం ఇచ్చినట్లు ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. అలాగే కెనరా బ్యాంకు, విజయా బ్యాంకులను మోసంచేసి దాదాపు 790 కోట్లరూపాయలమేరకు రుణం పొంది ఆ సొమ్ము ఇతర అవసరాలకు మళ్లించిన కేసులో అజిత్‌గ్రూప్ డైరెక్టర్‌ను పోలీసులు అరెస్టుచేసారు. ఈగ్రూపు సంస్థలు దాదాపు 11 వేలకోట్లకుపైగా అప్పులుతీసుకుని తిరిగి చెల్లించలేకపోతున్నాయి. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సారథ్యంలో 25 బ్యాంకుల కన్సార్టియం కోల్‌కత్తాకు చెందిన జ్యూయలెరీ హౌస్‌పేరుతో అప్పులు తీసుకుని రెండువేల కోట్లకుపైగా నష్టం చేకూర్చినందుకు ఆ సంస్థ ప్రమోటర్‌ను అరెస్టుచేసారు. న్యూఢిల్లీలోని బ్యాంక్ ఆఫ్ బరోడా అశోక్ విహార్‌శాఖలోని 2016లో ఐదువేల కోట్ల విదేశీ మారకద్రవ్యం బదలీ కుంభకోణం వెలుగు చూసింది. ఈకేసులో మనీష్‌తోపాటు మరోనలుగురు దర్యాప్తు అధికారులను అరెస్టు చేసారు. గుజరాత్‌కు చెందిన ఏబీజీ షిప్‌యార్డు లిమిటెడ్ సంస్థ 2012-2017 మధ్యకాలంలో దాదాపు 22వేలకోట్ల రూపాయలకుపైగా బ్యాంకులకు ఎగనామం పెట్టింది. ఈ సంస్థ చేతిలో మోసపోయింది ఒకటోరెండో కంపెనీలు కాదు. ఏకంగా 28బ్యాంకుల కన్సార్టియంకు కుచ్చు టోపి పెట్టింది. ఈ దగా ఒకటి రెండేళ్లలో జరగలేదు ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నా దాదాపు 90కి పైగా సంస్థలకు బ్యాంకుల నుండి తీసుకొన్న డబ్బు మళ్లిస్తున్నా పసిగట్టలేకపోయారంటే ఏమనుకోవాలి? ఇలా చెప్పుకుంటూపోతే గత రెండుమూడు దశాబ్దాలుగా బ్యాంకులను మోసం చేసే ఘరానా పెద్దలు పెరిగిపోతున్నారు. ఇందులో ఆయా బ్యాంకులకు సంబంధించిన కొందరు అధికారులు కూడా చేతులు కలుపుతున్నారనేది కాదనలేని వాస్తవం. 2019-20 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో 4,413 మోసాలు జరిగి లక్షానలభైఎనిమిదివేల కోట్ల మేర దగా చేశారు. ప్రైవేట్ బ్యాంకుల్లో కూడా ముప్పైనాలుగువేల కోట్లవరకు దగా జరిగినట్లు రిజర్వుబ్యాంకు నివేదిక వెల్లడించింది. సాధారణ ఖాతాదారుడు బ్యాంకుకువెళ్లి లక్షరూపాయలు అప్పుకావాలంటే సవాలక్ష ప్రశ్నలు అడుగుతారు. నెలల తరబడి బ్యాంకుచుట్టూ తిప్పించుకుంటారు. ఇచ్చే రుణానికి నాలుగురెట్లు అదనంగా విలువ ఉన్నఆస్తులను తనఖా పెట్టుకుంటారు. మూడు వాయిదాలు కట్టకపోతే ఎన్‌పిఎ అంటూ, ఆస్తుల రికవరీ, పత్రికా ప్రకటనలు ఇచ్చి నానాయాగీ చేస్తారు. ఇటీవల కాలంలో అప్పుల వసూళ్లకు బ్యాంకులు ప్రైవేటు వ్యక్తులను నియమించుకుంటున్నాయి. కొన్ని బ్యాంకులైతే ఈ అప్పులను వసూలు చేయడంలో వడ్డీ వ్యాపారస్తులను మించిపోతున్నాయి. కానీ అదే బ్యాంకు యాజమాన్యాలు పెద్దల విషయంలో ఇందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. రాజకీయ పలుకుబడితోనో, లేక దక్షిణలు సమర్పించుకుంటూనో ఏదో రకంగా డబ్బు సంపాదించ గలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకూ పెరిగిపోతున్నది. అందుకే ఒకరిని మించి ఒకరు పోటీపడి ఇటు ప్రజలను అటు బ్యాంకులను మోసం చేసి కోట్లకు పడగలెత్తుతున్నారు. వైట్‌కాలర్ నేరాలు ప్రధానంగా బ్యాంకును మోసంచేసే వారిపై మరింత కఠినంగా వ్యవహరించాలి. అవసరం అయితే చట్టాన్ని సవరించాలి. ●

# చింతలపూడి ఎత్తిపోతలు పూర్తయ్యేనా?

కె.శ్రీనివాస్

ఎన్నికల సమయం దగ్గరకు రావడంతో మళ్లీ తెరపైకి చింతలపూడి ఎత్తిపోతల పథకం వచ్చింది. గత నాలుగున్నర ఏళ్లుగా చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులుఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ముందుకు సాగలేదు. మరలా అధికార ప్రధాన ప్రతిపక్షపార్టీలు మాత్రం హామీలతో చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రాంత రైతులు, ప్రజలపై మోసపూరిత హామీల వర్షం కురిపిస్తున్నాయి. 2008లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చింతలపూడి ఎత్తిపోతలు పథకం రూ.1701 కోట్ల అంచనాతో ఫేజ్-1 పనులు ప్రారంభించారు. ఆ తర్వాత 2017లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఫేజ్-2 డిజైన్ రూపొందించారు. ఈ డిజైన్ ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో తొమ్మిది నియోజకవర్గాలకు సాగు, తాగునీరును అందించేందుకు గోదావరి జలాలను ఎత్తిపోసేందుకు చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించారు. ఈ ఎత్తిపోతలు పథకం ద్వారా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని రెండులక్షల ఎకరాల నూతన ఆయకట్టుకు, కొవ్వాడ కాలువ ప్రాజెక్టు కింద ఉన్న 17వేల ఎకరాలకు, ఎర్రకాలువ ప్రాజెక్టు కింద ఉన్న 28వేల ఎకరాలకు, తమ్మిలేరు ప్రాజెక్టు కింద ఉన్న25వేల ఎకరాలకు,ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని నాగార్జున సాగర్ ఎడమ కాలువ జోన్-3 పరిధిలో ఉన్న2లక్షల 10వేలఎకరాల ఆయకట్టు స్థిరీకరణ మొత్తం కలిపి నాలుగు లక్షల 80వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించేలా డిజైన్ రూపొందించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లాల పరిధిలో పోలవరం, చింతలపూడి దెందులూరు, నూజివీడు, గోపాలపురం నందిగామ, మైలవరం తిరువూరు ప్రస్తుత (ఎన్టీఆర్‌జిల్లా) గన్నవరం (ప్రస్తుత కృష్ణాజిల్లా) 9 నియోజకవర్గాల్లో 33 మండలాల్లో నాలుగు లక్షల 80వేల ఎకరాలకు సాగునీటితోపాటు 410 గ్రామాలకు



21 లక్షల జనాభాకు తాగునీరు అందించబడుతుంది. 200 చెరువులలో నీటిని నింపుకోవడానికి 10 లిఫ్టులు కింద 35వేల ఎకరాలకు పరోక్షలబ్ధి చేకూరుతుంది. మొదట ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని రెండులక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఈపథకం రూపొందించారు. ఆ తర్వాత ఈ పథకాన్ని ఉమ్మడి కృష్ణాజిల్లాలకు కూడా విస్తరింపచేసి రూ.4909.80 కోట్ల రూపాయలతో పరిపాలన ఆమోదం తెలుపుతూ జీవో 94ను 2016 సెప్టెంబర్ 3న ఉత్తర్వులు జారీ చేశారు. జీవో జారీ చేసి ఏడుసంవత్సరాలు పూర్తి అవుతున్నది.ఎన్నికలు సమీపించడంతో అధికార, ప్రతిపక్షపార్టీలకు చింతలపూడి ఎత్తిపోతల పథకం ఎజెండాగా మారింది.తెలుగుదేశం జాతీయ ప్రధానకార్యదర్శి ఈ పథకం మేమే పూర్తిచేస్తాం అని హామీలు ఇస్తున్నారు. మరి వీరి ప్రభుత్వంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇచ్చి ఉంటే ప్రాజెక్టు పనులు మరింత ముందుకు సాగి ఉండేవి. అధికారంలోకి వచ్చిన వెంటనే భూనిర్వాసిత రైతులకు న్యాయంచేస్తాం, ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా స్వయంగా చింతలపూడిలో ఇచ్చిన హామీపై ఇప్పుడేమి మాట్లాడుతారు. నాలుగున్నర సంవత్సరాలుగా మాటతప్పం మడమతిప్పం అంటూనే చింతలపూడి ఎత్తిపోతల భూనిర్వాసిత రైతులను పాలకులు మభ్యపెడుతూనే ఉన్నారు. ఎప్పటికప్పుడు రైతుల నెత్తిపై శఠగోపం పెడుతున్నారు.ఎన్నికల సందర్భంగా మాత్రమే పాలక పార్టీలకు చింతలపూడి ఎత్తిపోతలపథకం గుర్తుకురావడం బాధాకరం.రైతులు ప్రజలప్రయోజనాలను పట్టించుకోకుండా ఓట్లకోసం ఈపథకాన్ని వాడుకోవడం అన్యాయం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ పథకం భూనిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం అందించాలి.తగినన్ని నిధులు కేటాయించి ఈపథకాన్ని వెంటనే పూర్తిచేయాలి.రానున్నది ఎన్నికలకాలం.కాబట్టి రైతులు, ప్రజానీకం తమ పోరాటాన్ని కొనసాగించి చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తిఅయ్యేందుకు ఐక్యంగా కృషిచేయాలి. ●

# పేద విద్యార్థులకు 'డిజిటల్ బోధన' అందేనా?

వి.వి.రమణ

డిజిటలైజేషన్ ఉపయోగించడంలో ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు సైతం కొవిడ్-19కు ముందు, తర్వాత అని నిస్సందేహంగా చెప్పుకోవాల్సిందే. ఎంతో అభివృద్ధి చెందిన దేశాలైనా అన్ని విభాగాలలో డిజిటల్ ఉపయోగించడంలో కొవిడ్-19 ముందు కంటే తరువాత పెరిగిందనే చెప్పాలి. ప్రస్తుత యుగంలో ఎంత పెద్ద చదువులు చదివినప్పటికీ టెక్నాలజీ పరంగా అవగాహన లేకపోతే వారిని నిరక్షరాస్యులుగానే భావించే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నది. అందుకనే భావితరాల వారికి ఇలాంటి పరిస్థితి లేకుండా ఉండటానికి పేద విద్యార్థులకు టెక్నాలజీని అందించడానికి ప్రభుత్వం నిత్యం కృషిచేస్తుంది. గ్లోబలైజేషన్‌లో భాగంగా టెక్నాలజీ గొప్పతనం, ప్రస్తుత యుగంలో వాటి అవసరం గురించి దానిని చిన్నతరగతుల నుండే విద్యార్థులకు అలవాటు చేయదలచి రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలను డిజిటలైజేషన్ చేసి టెక్నాలజీ ద్వారా ఈనాటికి ఎక్కువ మొత్తంలో డిజిటల్ విద్యను అందించడంలో సఫలీకృతం అవుతున్నదని అనేక విషయాల ద్వారా మనకు తెలుస్తుంది. కొవిడ్-19 సమయంలో వాట్సాప్ గ్రూపులతో ఆన్‌లైన్ తరగతులతో ప్రారంభమై నేడు తరగతి గదులలో స్మార్ట్ టీవీలో, టాబ్స్‌లో, ఆన్‌లైన్ తరగతులు, తరగతి గదుల్లో ఐఎఫ్‌పిల ద్వారా క్లాసులు నిర్వహించడం వరకు పాఠశాలలను డిజిటలైజేషన్ చేసి ప్రపంచంతో మన విద్యార్థులు టెక్నాలజీలో పోటీపడే విధంగా అడుగులేస్తుంది. తరగతి గదిలో బ్లాక్ బోర్డులు, శుద్ధ ముక్కలు నుండి ఇంగ్లీషు ల్యాబ్‌లో సిడి, ఎల్సిడి నుండి తర్వాత గ్రీన్ బోర్డు, వైట్‌బోర్డుల నుండి నేడు టెక్నాలజీలను ఉపయోగించుకుంటూ స్మార్ట్ టీవీలతో, ట్యాబ్‌లతో ఆన్‌లైన్ ఐఎఫ్‌పిలతో డిజిటలైజేషన్స్‌లో తరగతులను నిర్వహించుకునే నూతన విధానంలో ప్రభుత్వ బడులు అడుగులు వేస్తున్నాయి. అంతేకాకుండా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎక్కడికెళ్లినా వారి చేతిలో టాబ్స్ ఉండి వాటి ద్వారా కంటెంట్ నేర్చుకునే పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయి. జాతీయ నూతన విద్యావిధానం 2020 ప్రణాళిక సైతం అత్యున్నత నాణ్యత గల విద్య అందరికీ సమానంగా అందుబాటులో ఉండేందుకు పలు విప్లవాత్మక సంస్కరణలు ఆవిష్కరించాలన్నది లక్ష్యం. దీనికి ముందే మన రాష్ట్రంలో విద్యావిధానాలలో భాగంగా విద్యా డిజిటలైజేషన్ కోసం బీజం పడింది. 2020 ఎడ్యుకేషన్ పాలసీ



గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పాఠశాల విద్యలో 100 శాతం ఉండాలని నిర్దేశించింది. అది రాష్ట్రంలో 98 శాతం సాధించిందని నీతి అయోగ్ కొనియాడింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన రెండు శాతం కూడా సాధించడానికి కృషి చేసింది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో వర్చువల్ తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ అవి నామమాత్రంగా కొన్ని స్కూళ్లలోనే ఉండేవి. ఇప్పుడు వాటిని ఆధునీకరించి అంత డిజిటలైజేషన్‌తో పూర్తిగా మార్పు చేయడం ఎంతో శుభపరిణామం. గతంలో ధనిక విద్యార్థులు, పట్టణ విద్యార్థులు ఉపయోగించే ఆన్‌లైన్ తరగతులవైపు డిజిటల్ క్లాస్ వైపు గ్రామీణ విద్యార్థులు, పేదవిద్యార్థులు ఎంతో ఆశగా ఎదురుచూసేవారు. వాళ్లు కూడా టెక్నాలజీని నేర్చుకుని ఉపయోగించాలని కలలుకనే పరిస్థితి ఉండేది. నేడు మన రాష్ట్ర ప్రభుత్వం ఆ కలలను సాకారం చేయడానికి ఎక్కడో మారుమూల ప్రాంతాలలోఉన్న పాఠశాలలను సైతం ఆధునీకరించి తరగతి గదిలో ఐఎఫ్‌పి బోర్డులను ఉపయోగించుకునే అవకాశం అందుబాటులోకి తీసుకొచ్చింది. అంతేకాకుండా విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసి వాటి ద్వారా విద్యార్థులు టెక్నాలజీ నేర్చుకుని ఆన్‌లైన్ తరగతులను అందిపుచ్చుకుంటున్నారు అంటే కేవలం రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్కరణలో చేసిన ఒక గొప్ప విధానపరమైన రూకల్పన అని చెప్పవచ్చు. డిజిటలైజేషన్‌లో భాగంగా ప్రతి మారుమూల ప్రాంతంలో ఉన్న చిన్న పాఠశాలలకు సైతం డిజిటల్ తరగతులను అందించేందుకు సుమారుగా 45వేల పాఠశాలలకు ఫైబర్ నెట్ కనెక్షన్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేసింది. ఫైబర్ కనెక్టివిటి, ఇంటర్నెట్, ఉపగ్రహాల ద్వారా డిటిహెచ్ విస్తరణ సహాయంతో డిజిటల్ విద్యారంగం నవ్యపదంలో పయనిస్తుంది. ఎంత చదువుకున్నా టెక్నాలజీ తెలియకపోతే వారిని నిరక్షరాస్యులతో సమానంగా చూసే యుగంఇది. అలాంటి సమస్య రాకుండా టెక్నాలజీ, డిజిటల్ యుగంలో దూసుకెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, వారికి బోధించే ఉపాధ్యాయులకు బైజోస్ కంటెంట్‌తో కూడిన టాబ్స్‌లను పంపిణీ చేయడం కోసం సుమారుగా 685.87 కోట్ల రూపాయలు పేద విద్యార్థుల కోసం విద్యాభివృద్ధి కోసంఖర్చు చేసింది. రాబోవు రోజుల్లో ఈ బడ్జెట్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదంతా భవిష్యత్ తరానికి పెట్టుబడిగా చెప్పవచ్చు. డిజిటలిజంలో విద్యను అందించేందుకు దాదాపు 1.34 లక్షల మంది ఉపాధ్యాయులకు తరగతి గదిలో టెక్నాలజీని ఉపయోగించే విధానంపై ప్రత్యక్ష శిక్షణ ఇస్తున్నారు. అంతేకాకుండా అన్ని తరగతులకు సంబంధించిన ఉపాధ్యాయులకు సైతం ఆన్‌లైన్ ద్వారా దీక్ష యాప్‌లో కూడా కొన్ని రకాల కంటెంట్‌కు సంబంధించిన ట్రైనింగ్ ఇస్తూనే ఉంటారు. ●

# చైర్మన్‌జీ! మీ కుర్చీ చాలా విశేషమైనది!

## ధన్‌ఖడ్‌పై జయాబచ్చన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 22:** మహిళా కోటా బిల్లుపై ఎగువసభలో జరిగిన చర్చసందర్భంగా సమాజ్‌వాదీ పార్టీ ఎంపి జయాబచ్చన్ ఛైర్మన్‌జగదీప్ ధంకర్‌పైఆసక్తికరమైన చర్చ నడిపింది. బిల్లుపై మాట్లాడుతూ జయాబచ్చన్ సార్ మీకుర్చీ చాలా ఆసక్తికరమైన కుర్చీ అని అన్నారు. మీరు



ఎందుకు వెనక్కి వచ్చి ఇక్క సుదీర్ఘంగా కూర్చున్నారో నాకు ఇప్పుడు తెలిసింది. ఈరోజు ఏదయినా మంచి జరిగింది అంటే అది మీ కుర్చీవల్లనే అని ఆమె పేర్కొన్నారు. కొందరు మహిళా ఎంపిలకు కూడా అవకాశం ఇచ్చి అధ్యక్షస్థానంలో ఉండి సభను నడిపించే ఛాన్స్ ఇచ్చారని ధంకర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత ప్యానెల్ వైస్‌ఛైర్ పర్సన్లుగాపోటు 13 మంది ఎంపిలు ధనకర్‌తోపాటే సభా కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఇదేవిధానం కొనసాగాలని, అయితే కంటితుడుపుగా కాకుండా ఇదే తీరు కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు. లేనిపక్షంలో ఈ సభలోని మహిళలు మీపై ప్లాస్టిక్ సర్జన్‌ముద్రవేస్తారని ఛలోక్తి విసిరారు. దీనికి ధంకర్‌కూడా తక్కువేమీ తినలేదు. మీఫైర్‌పవర్ నాకు తెలుసుగా అంటూ బదులిచ్చారు. రాజ్యసభలో మహిళాకోటా బిల్లు ముందురోజు క్లియర్ అయింది.



# ఉదయనిధికి సుప్రీం నోటీసులు

**చెన్నై, సెప్టెంబరు 22:** తమిళనాడు ముఖ్యమంత్రి కొడుకు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై కొన్ని వ్యాఖ్య లు చేశారు. అంటురానితనం పోవాలంటే సనాతన ధర్మం నాశనం కావాలని స్పష్టం చేశారు. దీనిపై దేశవ్యాప్తంగా పలువురు ఆందోళన చేశారు. ఉదయనిధిపై ఎఫ్ఐఆర్ నమోదుచేయాలంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. పిటిషన్ను స్వీకరించిన తమిళనాడు ప్రభుత్వం ఉదయనిధి స్టాలిన్ నుంచి సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీచేసింది. న్యాయమూర్తులు అనిరుద్ధ బోస్, బేల ఎమ్ త్రివేదిలతో కూడిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి, ఉదయనిధికి నోటీసులు జారీచేసింది. పిటిషనర్‌కు మొదట దీనికి అధికార పరిధి గల హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందని పేర్కొన్నారు. మీరు హైకోర్టుకు వెళ్లండి. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మీ ప్రార్థన. మీరు మమ్మల్ని పోలీసు స్టేషన్‌గా మారుస్తున్నారు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిటిషన్‌లో అభ్యర్థించిన విధంగా ఆర్డర్‌ను ఆమోదించడానికి హైకోర్టుకు సమాన సామర్థ్యం ఉందని పేర్కొంది. అయితే పిటిషనర్ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది, ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన కొన్ని విషయాలు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని సూచించారు. రాష్ట్రమే ఫలానా మతానికి వ్యతిరేకంగా విరుచుకుపడినప్పుడు, పిల్లలను ఒక నిర్దిష్ట మతానికి వ్యతిరేకంగా మాట్లాడమని బలవంతం చేసినప్పుడు, సుప్రీంకోర్టు మాత్రమే పరిష్కారమని వాదించారు. రాజ్యాంగబద్ధమైన అధికార యంత్రాంగం మతపరమైన భావాలను రెచ్చగొట్టే కేసు అని, అందువల్ల సుప్రీంకోర్టు రావాల్సి వచ్చిందని సీనియర్ న్యాయవాది అన్నారు. ఉదయనిధి తన వివాదాస్పద వ్యాఖ్యలపై పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు దాడి చేయడంతో, అతడి వ్యాఖ్యలు భారీ రాజకీయ వివాదానికి దారితీసినప్పటికీ, మంత్రి తర్వాత అతను తన మాటలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.

# అరుణాచల్ అథ్లెట్లకు వీసాలు నిరాకరించిన చైనా

## ఆగ్రహించిన భారత్, కేంద్ర క్రీడలమంత్రి పర్యటన రద్దు



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 22:** చైనాలో జరగనున్న 19వ ఆసియా క్రీడలకు సంబంధించి భారత్‌కు చెందిన క్రీడాకారులపై చైనా వివక్ష చూపుతున్నది. అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన అథ్లెట్లకు వీసాలతోపాటు అక్రిడిటేషన్‌ను నిరాకరించినట్లు తేలింది. దీనిపై తాజాగా భారత్ స్పందించింది. క్రీడాకారులను అడ్డుకునేందుకు చైనా ఉద్దేశ్యపూర్వకంగానే ఈచర్యలకు దిగిందని చెపుతూ అధికారికంగా నిరసన తెలిపింది. అంతేకాకుండా కేంద్రక్రీడలమంత్రి అనురాగ్‌ఠాకూర్ చైనా పర్యటన కూడా రద్దుచేసుకున్నట్లు వెల్లడించారు. భారత విదేశాంగశాఖసైతం మంత్రిపర్యటన రద్దుచేసుకున్నట్లు ధృవీకరించింది. చైనాలోని హ్యాంగ్‌జౌలో జరుగుతున్న 19వ ఆసియా క్రీడల ప్రవేశానికి భారత్‌కు చెందిన కొందరుక్రీడాకారులకు అక్రిడిటేషన్ నిరాకరించినట్లుప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఉద్దేశ్యపూర్వకంగానే భారత క్రీడాకారులపై చైనా ఈ వివక్ష చూపిస్తోందని క్రీడా వర్గాలు ధ్వజమెత్తాయి. స్థానికత, వర్గం ఆధారంగా తమ పౌరులను భిన్నంగా చూడటాన్ని భారత్ తిరస్కరిస్తోంది. అరుణాచల్‌ప్రదేశ్ ఎల్లప్పుడూ భారత్‌లోభాగమే అని భారత విదేశీ వ్యవహారాలశాఖ కార్యదర్శి అరిందమ్ బాగ్చిపేర్కొన్నారు. భారత క్రీడాకారులపై ఉద్దేశ్యపూర్వకంగానే ఈచర్యలకు దిగుతోందని, బీజింగ్‌లోకూడా భారత్ నిరసన తెలిపింది. నిబంధనలు ఉల్లంఘించడమేనని, తనన రపయోజనాలకోసం అవసరమైన చర్యలు తీసుకునే హక్కు భారత్‌కు ఉందని విదేశాంగశాఖప్రకటన విడుదలచేసింది. సరిహద్దులపరంగా పదేపదే కవ్వింపులకు పాల్పడుతున్న చైనా ఇటీవలే అరుణాచల్, ఆక్సాయ్‌చిన్‌లను తమ భూభాగంలో చూపుతూ విడుదలచేసిన మ్యాప్ వివాదాస్పదం అయింది. భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది.సరిహద్దు వివాదాలను మరింత రెచ్చగొట్టడమేనని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎలాంటి ఆధారాల్లేకుండా మ్యాప్‌లు ఎందుకు రూపొందించినట్లని ప్రశ్నించింది. దౌత్యమార్గాల్లో నిరసన వ్యక్తంచేసినా చట్టప్రకారమే చేసామంటూ చైనా తన చర్యను సమర్థించుకుంటోంది. ఇందుకు సంబంధించి ఆసియా ఒలింపిక్స్ కౌన్సిల్ ఎథిక్స్ ప్యానెల్‌ఛైర్మన్ వీజిఝూంగ్ వాదన మరోలా ఉంది..చైనాలో అడుగుపెట్టేందుకు భారత అథ్లెట్లకు వీసాలు ఇచ్చారని, ఆవీసాలను చైనా ప్రభుత్వం నిరాకరించిందనడం వట్టిదేనని అన్నారు. దురదృష్ట వశాత్తూ భారత అథ్లెట్లే ఆ వీసాలను తాము అంగీకరించేదిలేదని చెప్పారని విజిఝూంగ్ తెలిపారు.

# భారత్, కెనడా వివాదం

# అమెరికా స్వరం మారుతోందా?

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో అమెరికా స్వరం మెల్లిగా మారుతోంది. తాజాగా అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సలీవాన్ మాట్లాడుతూ భారత్‌కు ప్రత్యేక మినహాయింపులు ఏమీ లేవని వ్యాఖ్యానించారు. దౌత్యవేత్తలతో ప్రైవేటుగా ఏం సంభాషణ జరిగిందో వెల్లడించను. కానీ ఈ విషయంలో మేము



భారత్‌లోని అత్యున్నత స్థాయి దౌత్యవేత్తలతో టచ్‌లో ఉన్నాం. ఇక ముందు కూడా ఉంటాం. ఇది అమెరికాకు ఆందోళనకరం. మేము తీవ్రంగా పరిగణించే విషయం. నిరంతరం దీనిపై సంప్రదింపులు చేస్తాం. ఈ విషయంలో భారత్‌కు ప్రత్యేకమైన మినహాయింపు లేదు అని పేర్కొన్నారు. భారత్‌తో సంబంధాలు బలోపేతం చేసుకునే క్రమంలో కెనడా వైపు బలంగా మాట్లాడటం లేదనే వాదనను అమెరికా ఎన్ఎస్ఎ సలీవాన్ తోసిపుచ్చారు. కెనడా ఆరోపణలను బైడెన్ కార్యవర్గం తీవ్రంగా పరిగణించిందని పేర్కొన్నారు. జి20లోనే నిజ్జర్ హత్యపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రస్తావించారని బ్రిటన్ పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ కథనం వెలువరించింది. ముఖ్యంగా ఆంగ్లో సాక్సన్ దేశాల సమూహమైన ఫైవ్ ఐస్ గ్రూప్‌లోని పలు సభ్యదేశాలు కూడా అదే సమయంలో తమ ఆందోళనను వ్యక్తం చేసినట్లు పేర్కొంది. వాస్తవానికి జి20 సదస్సు సందర్భంగా కెనడా, భారత్ ప్రధానుల మధ్య చర్చలు జరిగాయి. ఇవి ముగిసిన వెంటనే కెనడాలోని ఖలిస్థాన్ కార్యకలాపాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ భారత్ ప్రకటన వెలువరించింది. మరోవైపు నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందనడానికి బలమైన కారణాలున్నాయని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అన్నారు. ఆయన ఐక్యరాజ్యసమితిలోని కెనడా దౌత్య బృందంతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కెనడా వ్యక్తిని కెనడాభూమిపై చంపడంలో భారత్ పాత్ర ఉందని వ్యాఖ్యానించారు.



# మహారాష్ట్రలో మళ్లీ వేడెక్కిన రాజకీయం

## శరద్‌పవార్ వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ వేసిన అజిత్ పవార్ వర్గం

ముంబయి, సెప్టెంబరు 22: మహారాష్ట్ర రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. ఎన్సీపి చీఫ్ శరద్ పవార్ వర్గం, అజిత్ పవార్ వర్గం ఒకదానిపై మరొకటి అనర్హత పిటిషన్లు దాఖలు చేశాయి. కొందరు ఎమ్మెల్యేలు ఇంకా శరద్ వర్గానికి మద్దతుగా నిలుస్తుండటంతో అజిత్ వర్గం ఈ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. అజిత్ పవార్ క్యాంపుకు మద్దతు పలుకుతున్న 41 మంది ఎమ్మెల్యేలపై శరద్ పవార్ క్యాంప్ అనర్హత పిటిషన్ దాఖలు చేసిన వెంటనే అజిత్ వర్గం ఈ పిటిషన్ వేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పిటిషన్‌లో జయంత్ పాటిల్, జితేంద్ర అవహద్, రోహిత్ పవార్, రాజేశ్ తోపే, అనిల్ దేశ్‌ముఖ్, సందీప్ క్షీర్‌సాగర్, మాన్సింగ్ నాయక్, ప్రజక్తా తన్‌పురే, రవీంద్ర భూసరా, బాలాసాహెబ్ పాటిల్ పేర్లను పేర్కొన్నారు. నవాబ్ మాలిక్, సుమన్ పాటిల్, అశోక్ పవార్, చేతన్ తుపూ పేర్లను మినహాయించారు.

# చైనాను అడ్డుకోవాలంటే భారత్‌తో సంబంధాలను బలపర్చుకోవాలి

**వాషింగ్టన్, సెప్టెంబరు 22:** రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిత్వ రేసులో ఉన్న భారత సంతతి వ్యాపారవేత్త వివేక్ రామస్వామి భారత్‌తో సంబంధాలపై కీలక వ్యాఖ్యలుచేశారు. భారత్ వంటి దేశాలతో సంబంధాలను పెంపొందించేందుకు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. చైనా నుంచి అమెరికా వాణిజ్య స్వాతంత్ర్యం పొందాలంటే భారత్, ఇజ్రాయెల్, బ్రెజిల్, చిలీ వంటి దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని వివేక్ రామస్వామి చెప్పినట్లు న్యూయార్క్ ఓ కథనంలో పేర్కొంది. చైనా ఆధిపత్యాన్ని అడ్డుకునేందుకు ఆయన నాలుగు అంశాలతో ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించింది. అమెరికా ఫార్మా రంగం చైనాపై ఆధారపడడాన్ని తగ్గించేందుకు భారత్, ఇజ్రాయెల్‌తో సంబంధాలను విస్తరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. కంప్యూటర్ చిప్స్ తయారీ కోసం ఉపయోగించే లిథియం వంటి ఖనిజాల దిగుమతి కోసం చైనాకు బదులుగా భారత్, బ్రెజిల్, చిలీ వంటి దేశాలను ఆశ్రయించాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీ కోసం ఉపయోగించే ఖనిజాల కోసం అమెరికా అధికంగా చైనాపైనే ఆధారపడుతోందని, ఫలితంగా ఎలక్ట్రిక్ వాహనాలపై అమెరికా అందించే సబ్సిడీలతో పరోక్షంగా చైనాకు లబ్ధి చేకూరుతుందని వివేక్ రామస్వామి తెలిపారు. దానికి బదులుగా ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీకి అవసరమైన మినరల్స్‌ను భారత్, బ్రెజిల్, చిలీ వంటి దేశాల నుంచి దిగుమతి చేసుకోవచ్చని సూచించారు. చిప్స్ తయారులో చైనా ఆధిపత్యాన్ని తగ్గించేందుకు జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలను పునర్వ్యవస్థీకరించుకోవాలని అభిప్రాయపడ్డారు. మరోవైపు రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం రేసులో వివేక్ రామస్వామి వేగంగా దూసుకెళుతున్నారు. ఇటీవల నిర్వహించిన జివోపి పోల్స్‌లో ఆయన మూడో స్థానం నుంచి రెండో స్థానానికి ఎగబాకారు. అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం జరుగుతున్న రేసులో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 39శాతం మంది మద్దతుతో మొదటి స్థానంలో ఉండగా, 13 శాతం మంది మద్దతులో వివేక్ రామస్వామి రెండో స్థానానికి చేరుకున్నారు.



వివేక్ రామస్వామి

# యుపిలో మరో ఎన్‌కౌంటర్ - మహిళా కానిస్టేబుల్‌పై దాడి చేసిన నిందితుడు హతం

**లక్నో, సెప్టెంబరు 22:** ఉత్తరప్రదేశ్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. రైల్లో ఓ మహిళా కానిస్టేబుల్‌ను వేధించిన కేసులో ప్రధాన నిందితుడు శుక్రవారం పోలీసుల కాల్పుల్లో హతమయ్యాడు. గత కొంతకాలంగా పరారీలో ఉన్న అతడిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా, ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. కాల్పుల్లో మరో ఇద్దరు నిందితులు గాయపడినట్లు యుపి పోలీసులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. ఆగస్టు 30న సరయూ ఎక్స్‌ప్రెస్‌లో ఓ మహిళా కానిస్టేబుల్‌పై దాడి జరిగింది. సీటు విషయంలో ఆమెతో ఓ వ్యక్తి గొడవపడ్డాడు. అది కాస్త ఘర్షణగా మారి, నిందితుడు తన స్నేహితులతో కలిసి ఆమెను తీవ్రంగా గాయపర్చాడు. అనంతరం అయోధ్య స్టేషన్ రాగానే వారంతా రైలు దిగి పారిపోయారు. రైలు కంపార్ట్‌మెంట్‌లో రక్తపు మడుగులో స్పృహకోల్పోయి ఉన్న ఆ మహిళా కానిస్టేబుల్‌ను రైల్వే పోలీసులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి వాట్సప్‌లో వైరల్ అయిన వార్తలను సుమోటోగా స్వీకరించిన అలహాబాద్ హైకోర్టు, యుపి ప్రభుత్వం, రైల్వే పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితులను గుర్తించి, అరెస్టు చేయాలని యుపి పోలీసులను ఆదేశించింది. ఈ క్రమంలోనే దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక సమాచారం ఆధారంగా ప్రధాన నిందితుడిని అనీశ్ ఖాన్‌గా గుర్తించారు. అతడిని అరెస్టు చేసేందుకు అయోధ్యలో సోదాలు చేపట్టారు. పోలీసులను చూసిన అనీశ్, అతడి అనుచరులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో పోలీసులు ఎన్‌కౌంటర్ జరపాల్సి వచ్చింది. ఈ కాల్పుల్లో గాయపడిన అనీశ్, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మరో ఇద్దరు నిందితులు కూడా గాయపడినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఓ పోలీసుకు తూటా గాయాలయ్యాయని పేర్కొన్నారు.


# రమేష్ బిధూరి వ్యాఖ్యలపై స్పీకర్ ఆగ్రహం సంజాయిషీ నోటీసులు జారీచేసిన బిజెపి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** పార్లమెంటుప్రత్యేక సమావేశాల వేళ ఢిల్లీకి చెందిన బిజెపి ఎంపి రమేష్ బిధూరిచేసిన వ్యాఖ్యలు దుమారంరేపాయి. బహుజన్ షమాజ్‌పార్టీకిచెందిన ఎంపి డానిష్ ఆలీపై లోక్‌సభలో ఆయన చేసిన వ్యాఖ్యలను విపక్షాలు ఖండించాయి. ఆయనను సస్పెండ్‌చేయాలనికాంగ్రెస్ పార్టీ డిమాండ్‌చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాసైతం రమేష్ వ్యాఖ్యలపై ఆగ్రహం



వ్యక్తంచేయగా బిజెపి ఆయనకు షోకాజ్‌నోటీసులు జారీచేసింది. చంద్రయాన్3 విజయంపై చర్చ సందర్భంగా బిదూరి బిఎస్పీ ఎంపి డానిష్ ఆలీని అభ్యంతరకర పదజాలంతో దూషించారు. ఈ వ్యాఖ్యలనను తర్వాత రికార్డులనుంచి తొలగించారు. బిదూరీ వ్యాఖ్యలపట్ల విపక్షాలు అభ్యంతరంవ్యక్తంచేసాయి. డానిష్ ఆలీగురించి బిదూరీచేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయం. ఇలాంటి పదజాలం గతంలో ఎప్పుడే లేదని, పార్లమెంటు కొత్తభవనం ఇలాంటి మాటలతోప్రారంభం కావడం బాధాకరమని బిదూరీ వ్యాఖ్యలు బిజెపి ఉద్దేశ్యాన్ని స్పష్టంచేస్తోందని, ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. ఓబిసిలను ముస్లింలను అవమానించడం బిజెపి సంస్కృతిలోభాగమని టిఎంసి ఎంపి మహువా మోయిత్రా అన్నారు. ముఏస్లిం ఎంపి పట్లబిజెపి ఎంపి రమేష్ బిదూరిచేసిన వ్యాఖ్యలను ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్‌యాదవ్ ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలతో దేశంలోని పార్లమెంటరీ సాంప్రదాయాలకు తిలదకాలిస్తున్నారని విమర్శలుచేసారు. ప్రధాని ఆదేశాలప్రకకారమే పార్లమెంటులోప్రతిపక్ష ఎంపిపై బిజెపి సభ్యులు అసభ్యపదజాలం వినియోగించడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. ఎంపీ వ్యాఖ్యలపట్ల స్పీకర్ ఓంబిర్లా ఆగ్రహం వ్యక్తంచేసారు. భవిష్యత్తులో పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రక్షణమంత్రిరాజ్‌నాథ్‌సింగ్ విచారం వ్యక్తంచేసారు. తనపై చేసిన వ్యాఖ్యలను ప్రివిలేజ్‌కమిటీ పరిశీలనకు పంపించాలనికోరుతూ డ్యానిష్ ఆలీ లేఖరాసారు. అభ్యంతరకర పదజాలం వినియోగించడంపై బిజెపి బిదూరీకి షోకాజ్‌నోటీసులు జారీచేసింది. రమేష్ బిదూరి మాట్లాడుతునన సమయంలోనే పక్కనే ఉన్న బిజెపినేత హార్షవర్ధన్ నవ్వుతూ కనిపించడంకూడా విమర్శలకు తావిచ్చింది. దీనిపై ఆయన సోషల్‌మీడియా వేదికగా స్పందించారు. రమేష్ ఏంమాట్లాడారో తనకు సరిగా వినిపించలేదని, తనకు సంబంధం లేకపోయినా కావాలనే ఈ వివాదంలోకి లాగుతున్నారంటూ పోస్ట్‌చేసారు.

# సోర్స్‌కోడ్‌పై ఆడిట్ నిర్వహించాలని పిల్ నిరాకరించిన సుప్రీం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో (ఇవిఎం) ఉపయోగించిన సాఫ్ట్‌వేర్‌పై ఆడిట్ చేయాలని దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు భారత సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు చూపించే ఆధారాలేవీ పిటిషనర్ సమర్పించలేదని పేర్కొంది. ఈవిఎం సోర్స్‌కోడ్‌పై ఆడిట్ నిర్వహించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం పరిశీలించింది. అనంతరం సదరు పిటిషన్‌ను కొట్టివేసింది.' ఎన్నికల నియంత్రణను కేంద్ర ఎన్నికల కమిషన్‌కు అప్పగించారు. అయితే ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలను పిటిషనర్ కోర్టుకు అందించలేదు. ముఖ్యంగా ఇవిఎంలపై అనుమానాలు కలిగించే ఏ సమాచారాన్ని ఇవ్వలేదు' అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. కొన్నేళ్ల క్రితం బ్యాలెట్ స్థానంలో తీసుకువచ్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోంది. అయితే వాటి పనితీరుపై కొందరు అనేక సందర్భాల్లో అనుమానాలు వ్యక్తంచేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఇవిఎంలలో ఉపయోగించిన సోర్స్ కోడ్‌పై ఆడిట్ చేపట్టాలని కోరుతూ సునీల్ ఆహ్యా అనే వ్యక్తి ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు.' సోర్స్ కోడ్ అనేది ఇవిఎంకు ఎంతో కీలకం. ఇది ప్రజాస్వామ్య మనుగడకు సంబంధించింది' అని అందులో పేర్కొన్నారు. ఇదే విషయంపై ఆడిట్ నిర్వహించాలంటూ సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేయగా, అక్కడ చుక్కెదురయ్యింది.


# ట్రూడోకు షాక్.. పాపులారిటీలో ప్రతిపక్షనేత ముందజ

**ఒట్టావా, సెప్టెంబరు 22:** ఖలిస్థాన్ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో భారత్‌తో వివాదం ముదురుతున్న వేళ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడోకు షాక్ తగిలింది. కెనడాలో ప్రధానిగా ఆయన పాపులారిటీ గణనీయంగా పడిపోయింది. ప్రధానిగా ప్రతిపక్ష నేత పియారీ పొయిలివ్రే వైపు దాదాపు 40 శాతం మంది కెనడా ప్రజలు మొగ్గుచూపుతున్నట్లు తేలింది. ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా జస్టిస్ ట్రూడో ఆయన కంటే వెనుకపడిపోయారు. కెనడాకు చెందిన ఒక సంస్థ నిర్వహించిన పోల్స్‌లో ఈ విషయం వెల్లడైంది. 2025లో కెనడాలో ఎన్నికలు జరుగనున్నాయి. వీటిల్లో ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలున్నట్లు ఈ పోల్స్ చెబుతున్నాయి. ఈ యేడాది ప్రారంభంతో పోలిస్తే మరో ఐదు శాతం పియరీ పాపులారిటీ పెరిగింది. ట్రూడో పాపులారిటీ నిలకడగా 31శాతం వద్దే స్థిరపడింది. ఇక జస్టిస్ ట్రూడో ప్రభుత్వానికి ప్రస్తుతం మద్దతు ఇస్తున్న ఎన్‌డిపి నేత జగ్మీత్‌సింగ్ పాపులారిటీ కూడా నాలుగు శాతం పతనమైంది. ప్రస్తుతం ఆయనకు మద్దతు 26శాతం నుంచి 22శాతానికి తగ్గింది. అన్నింటి కంటే ముఖ్యంగా దాదాపు 60శాతం మంది ప్రజలు ట్రూడో పదవి నుంచి వైదొలగాలని కోరుకుంటున్నట్లు ఈ పోల్స్‌లో తేలింది. ప్రస్తుతం కెనడా ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సమస్యలతో కొట్టుమిట్లాడుతోంది.

దీనికి తోడు అక్కడి ఆరోగ్య, గృహ రంగాల సమస్యల పరిష్కారంలో కూడా ట్రోడో ప్రభుత్వం విఫలమైంది. ఈ మూడు రంగాల్లో పియరీ వద్ద మెరుగైన ప్రణాళికలు ఉన్నట్లు పోల్స్‌లో పాల్గొన్నవారు చెబుతున్నారు. తాజాగా భారత్‌తో వివాదం విషయంలో ప్రతిపక్ష నేత పియరీ ఆచితూచి స్పందించారు. ప్రధాని ట్రూడో అన్ని సాక్ష్యాలు, వాస్తవాలతో ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎటువంటి సాక్ష్యాలు చూపించడం లేదని విమర్శించారు.

# ఉద్యోగం పోలీసు శాఖలో, విధులు ఉగ్రవాదంలో!

**శ్రీనగర్, సెప్టెంబరు 22:** ఉద్యోగమేమో పోలీసు శాఖలో..చేసేదేమో ఉగ్రవాదులకు సహకారం. ఒక డిఎస్పీ నిర్వాకమిది. జమ్మూకశ్మీర్ పోలీసు శాఖలో డిఎస్పీగా పనిచేస్తున్న షేక్ ఆదిల్ ముస్తాక్, ఉగ్ర ఆపరేటీవ్‌లకు సహకరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా అతడిపై దర్యాప్తు చేస్తున్న అధికారిని దీనిలో ఇరికించాలని యత్నించాడు. తాజాగా ముస్తాక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతడిని శ్రీనగర్‌లోని న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చి ఆరు రోజుల కస్టడీకి తీసుకొన్నారు. జులైలో పోలీసులు ఓ ఉగ్రవాదిని అరెస్టు చేశారు. అతడి ఫోన్‌ను విశ్లేషించారు. అనంతరం సదరు ఉగ్రవాదిని విచారించగా, డిఎస్పీ ఆదిల్



ముస్తాక్‌తో తాను నిరంతరం టచ్‌లో ఉన్నట్లు వెల్లడించాడు. చట్టం కన్ను గప్పడంలో అతడు తనకు సాయంచేసినట్లు ఉగ్రవాది వెల్లడించాడు. టెలిగ్రామ్ యాప్ ద్వారా ముస్తాక్ ఉగ్రవాదితో మాట్లాడడం, మెసేజ్‌లు చేయడం వంటివి చేసినట్లు సీనియర్ అధికారులు గుర్తించారు.' డిఎస్పీకి ఉగ్రవాదికి మధ్య 40 ఫోన్‌కాల్ సంభాషణలు జరిగాయి. అరెస్టును తప్పించుకోవడం, న్యాయసాయం పొందడంపై డిఎస్పీ అతడికి సలహాలు ఇస్తున్నాడు' అని ఈ కేసును దర్యాప్తుచేస్తున్న సీనియర్ అధికారి వెల్లడించారు. సదరు డిఎస్పీకి వ్యతిరేకంగా టెక్నికల్ సాక్ష్యాలతో పాటు నగదు ఎలా అతడి వద్దకు చేరిందనే అంశాలను కూడా సేకరించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈక్రమంలో ఉగ్ర నగదు సేకరణపై దర్యాప్తు చేస్తున్న అధికారినే కేసులో ఇరికించాలని ఆదిల్ యత్నించినట్లు పోలీసులు చెబుతున్నారు.' ఈ యేడాది ఫిబ్రవరిలో ఉగ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.31 లక్షలు స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసులో ముజ్మిల్ జహూర్ అనే వ్యక్తి కీలకమని గుర్తించి వేట మొదలుపెట్టారు. మరో వైపు అరెస్టు అయిన వారిలో ఒక వ్యక్తి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌పై అవినీతి ఆరోపణలు చేసినట్లు ఆదిల్ ఓ ఫిర్యాదును సృష్టించాడు' అని దర్యాప్తు అధికారి పేర్కొన్నారు. లష్కరే తొయిబాకు నిధులు సేకరించే ముజ్మిల్ జహూర్‌తో డిఎస్పీ ఆదిల్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. అతడిని ఆదిల్ అరెస్టు నుంచి తప్పించినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఉగ్రవాదుల నుంచి డిఎస్పీ రూ.5 లక్షలు సొమ్ము తీసుకొన్నట్లు తేలింది. దర్యాప్తు అధికారులపైనే ఉగ్రవాదులు ఆరోపించినట్లు తప్పుడు ఫిర్యాదులను కూడా ఆదిల్ సృష్టించాడు. జులైలో ముజ్మిల్‌ను పోలీసులు అరెస్టు చేయడంతో అతడి విషయం వెలుగులోకి వచ్చింది.

# జైలును నైట్‌క్లబ్, ఆటస్థలం, జూగా మార్చేసిన ముఠా

## వెనిజులాలోని టోకోరన్ జైలుపై 11వేల మంది పోలీసుల దాడి

**వెనిజులా, సెప్టెంబరు 22:** వెనిజులాలోని ఓ జైలు నుంచి పెద్ద ఎత్తున బిట్‌కాయిన్, మైనింగ్ మెషీన్లు, రాకెట్ లాంచర్లు బయటపడడం సంచనలమైంది. జైలు గదిని ఆటస్థలంగా, నైట్ క్లబ్‌గా, జూగా మార్చేసిన ముఠా నుంచి వీటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 11వేల మంది పోలీసులు, సైనికులు ట్యాంకులు, సాయుధ వాహనాలతో పెద్ద టోకోరన్ జైలుపై గురువారం దాడిచేసి తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. ఈ ఆపరేషన్‌లో ఓ సైనికుడు మృతి చెందాడు. యేడాదికిపైగా ప్లాన్ చేసి ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు అంతర్గత, న్యాయశాఖ మంత్రి రెమిగియో సెలబాలస్ తెలిపారు. జైలు గది నుంచి స్నిపర్ రైఫిల్స్, పేలుడు పదార్థాలు, రాకెట్ లాంచర్లు, గ్రేనేడ్లతో పాటు కొకైన్, గంజాయి, ఖరీదైన దిచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. అంతేకాకుండా ఖైదీలతో కలిసి ఉంటున్న వారి భార్యలు, గార్ల్‌ఫ్రెండ్స్‌ను బయటకు పంపినట్లు పేర్కొన్నారు. జైలు నుంచి స్వాధీనం చేసుకున్న వాటిని బయట మీడియాకు ప్రదర్శించారు. అందులో బకెట్ల కొద్దీ బులెట్లు, మెషీన్ గన్ బులెట్ బెల్టులు, క్రిప్టో కరెన్సీల బిట్‌కాయిన్లు తయారు చేసే మిషన్లు వంటివి ఉన్నాయి. అలాగే టివిలు, మైక్రోవేవ్‌లు, ఎసిలు ఉన్నాయి. వాటిని చూసిన మహిళలు అవన్నీ తమవేనని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంతేకాకుండా జైలును జూలా మార్చేశారని, ఖైదీలు నిప్పు అంటించడంతో కొన్ని జంతువులు చనిపోయినట్లు మంత్రి తెలిపారు.

# భారత్‌లో ప్రజాస్వామ్య దాడిపై చాలా మంది పోరాడుతున్నారు - ఓస్లో విశ్వవిద్యాలయంలో రాహుల్ వ్యాఖ్యలు

**ఓస్లో, సెప్టెంబరు 22:** నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్‌లోని ప్రజాస్వామ్యానికి సంబంధించి ప్రతి ఒక్కటీ మార్పునకు గురయ్యాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఇప్పుడు బలహీన పడుతోందని, జనాభాలో ఎక్కువ మందిని మాట్లాడటానికి అనుమతించడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం తీవ్ర దాడికి గురవుతున్నప్పటికీ దేశం దానిని రక్షించుకుంటోందని అన్నారు. ఆ రక్షణ కనుక ఆగిపోయినప్పుడు భారత్ ఇక ప్రజాస్వామ్య దేశం కాదని తాను చెబుతానని పేర్కొన్నారు. మన ప్రజాస్వామ్య నిర్మాణంపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా ఇప్పటికీ చాలా మంది పోరాడుతున్నారని, అదింకా ముగియలేదని,



తాము గెలుస్తామని భావిస్తున్నట్లు రాహుల్ చెప్పుకొచ్చారు. ఈ నెల మొదట్లో నార్వేలోని ఓస్లో విశ్వవిద్యాలయంలో రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యల వీడియోను కాంగ్రెస్ పార్టీ నిన్న విడుదల చేసింది. ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తలపైనా రాహుల్ స్పందించారు. ఇండియా పేరు భారత్‌గా మారిందని విపక్ష ఇండియా కూటమి కూడా పేరు మార్చుకుంటే, అప్పుడు ప్రధాని మరోమారు దేశం పేరును మారుస్తారని ఎద్దేవా చేశారు.

# మహిళాకోటా బిల్లును తక్షణమే అమలుచేయాలి

## ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 22:** మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలుచేయాలని వాయనాడు ఎంపి, ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ డిమాండ్‌చేసారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసుకున్న ప్రభుత్వం అమలుకు మాత్రం జనాభా గణన, పునర్విభజన లింకులు జతచేసిందని ఆయన ఆరోపించారు. మహిళాకోటా బిల్లు వాయిదాకు ఈ రెండూ ఒక సాకుగా బిజెపి, ఎన్డీయే ప్రభుత్వానికి లభించిందని ఆయన స్పష్టంచేసారు. ఈ కసరత్తు మొత్తం కేవలం ఎన్నికలకోసమేనని, వెంటనే అమలుచేసి బిజెపి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. విపక్షం ఈ బిల్లును ఒక ఆటపట్టించే భ్రమగా మాత్రమే ఉందని దుయ్యబట్టింది. ఈ బిల్లుద్వారా మహిళలకు లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో 33శాతం సీట్లను కేటాయించాల్సి ఉంటుంది. బిల్లును తనకు అనుకూలంగా మార్చుకునేందుకు వీలుగా జనాభాగణన, పునర్విభజన సాకులు తెస్తోందని ఇండియా కూటమినేతలు విమర్శించిన సంగతి తెలిసిందే.

# హిజాబ్‌ను కాదంటే పదేళ్ల జైలు శిక్ష

**రియాద్, సెప్టెంబరు 22:** ఇస్లాం సంప్రదాయం ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో హిజాబ్ ధరించేందుకు విముఖత వ్యక్తం చేసే మహిళలకు, ఇందుకు మద్దతు తెలిపేవారికి భారీ శిక్షలు విధించేలా ఇరాన్ పార్లమెంటు



బిల్లును ఆమోదించింది. దీని ప్రకారం గరిష్టంగా పదేళ్ల వరకు జైలుశిక్ష విధించే అవకాశముంది. హిజాబ్ ధరించని మహిళలకు సేవలందించే వ్యాపారులకు సైతం ఈ చట్టం వర్తిస్తుంది. గతేడాది హిజాబ్ వివాదం కారణంగా పోలీస్ కస్టడీలో మృతి చెందిన మహసా అమిని (22) ఘటనకు సరిగ్గా ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఇరాన్ ఈ బిల్లును తీసుకు రావడం గమనార్హం. ఈ బిల్లు రాజ్యాంగ పరిరక్షకులుగా పనిచేసే మతాధికార సంస్థ గార్డియన్ కౌన్సిల్ అంగీకారం పొందాల్సి ఉంది. ఈ అంగీకారం కూడా పొందాక ప్రాథమికంగా మూడేళ్లపాటు బిల్లు అమలులోకి వస్తుంది.



## 'విభూది గణపతి' గా దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మీ గణపతి..

అంబాజీపేట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త..



గణపతి నవరాత్రులను పురష్కరించుకుని అంబాజీపేట తహశీల్దారు కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో స్వామివారు 'విభూది గణపతి' గా భక్తులకు శుక్రవారం దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు మర్ల వెంకట శ్రీనివాస శర్మ స్వామివారిని విభూదితో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్వాష్టమి సందర్భంగా స్వామివారికి మోదక (ఉండ్రాళ్ళు) పూజను నిర్వహించారు.అలాగే మండలంలో ఉన్న గణపతి ఆలయాలు, మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసారు. ఆయా కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. స్థానిక కొర్లపాటివారిపాలెం సత్తెమ్మ తల్లి వీధిలో యువ గణపతి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన చేపట్టారు.

## వీసీకి వచ్చి తప్పని తిప్పలు..

### గదిలో ఖాళీ లేక బయట పడిగాపులు...
### ఇది ఆరోగ్య శాఖ హెల్త్ సిబ్బంది పరిస్థితి....

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త):**

జగనన్న ఆరోగ్య సురక్షపై ఉన్నతాధికారుల వీడియో కాన్ఫరెన్స్ ఉందంటూ హెల్త్ సిబ్బందిని రమ్మన్నారు. తీరా వచ్చాక వీడియో కాన్ఫరెన్స్ గదిలో ఖాళీ లేకుండా పోయింది. చేసేదేమి లేక వారు ఆరుబయట పడిగాపులు కాశారు. ఇది అమలాపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ సిబ్బందికి ఎదురైన పరిస్థితి. పూర్తి వివరాల్లోకి వెళితే.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత ఆరోగ్య భద్రత కల్పించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాంకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రోగ్రాంపై వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈనెల 22వ తేదీన జరగనున్న ఉన్నతాధికారుల వీడియో కాన్ఫరెన్స్ కు హెల్త్ సిబ్బంది అంతా హాజరు కావాలంటూ వారి సెల్ ఫోన్స్ కు మెసేజ్ లు వచ్చాయి. వీడియో కాన్ఫరెన్స్ కు అనువుగా ఉన్న మండల మండల పరిషత్ కార్యాలయాలకు హాజరు కావాలంటూ ఆదేశించారు. దాంతో హెల్త్ సిబ్బంది అంతా ఆయా మండల పరిషత్ కార్యాలయాలకు హాజరయ్యారు. అందులో భాగంగానే అమలాపురం రూరల్ మండలంలో గల హెల్త్ సిబ్బంది అంతా అమలాపురం మండల పరిషత్ కార్యాలయానికి శుక్రవారం పరుగులు తీశారు. అయితే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే ఎంపీడీవో చాంబర్ చిన్నదిగా ఉండడంతో కొంతమందితోనే నిండిపోయింది. దాంతో మిగిలిన హెల్త్ సిబ్బంది చేసేదేమీ లేక ఎంపీడీవో కార్యాలయం ఆరుబయట పడిగాపులు కాశారు. వీడియో కాన్ఫరెన్స్ గది ఖాళీ లేకపోవడంతో బయటే మొబైల్ ఫోన్స్ తో బిజీగా గడిపారు. ఇందులో కొందరు ఆ శాఖకు సంబంధించిన పనులపై సెల్ ఫోన్స్ లో బిజీ అయ్యారు. కానీ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న హెల్త్ ఉద్యోగుల్లో కొందరు ఉన్నతాధికారుల వీడియో కాన్ఫరెన్స కన్నా వారి వద్ద నున్న సెల్ ఫోన్స్ పై దృష్టి సారించారు. వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్నారో లేదో ఏమోగానీ సెల్ ఫోన్స్ లో మాత్రం బిజీ అయ్యారు. ఈ దృశ్యాలు వార్త కెమెరాకు చిక్కాయి. ఇదిలా ఉంటే ఆరుబయట పడిగాపులు కాస్తున్న హెల్త్ సిబ్బందికి మున్సిపల్ కార్యాలయంలో జరిగే వీడియో కాన్ఫరెన్స్ కు హాజరు కావాలంటూ సమాచారం అందడంతో వారు అక్కడికి బయలుదేరారు.



## జనసేన పార్టీలో చేరిన రావూరి

శంకవరం సెప్టెంబర్ 22 ప్రభాత వార్త

శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన రావురి వెంకటేశ్వరరావు జనసేన పార్టీలో చేరారు. శుక్రవారం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రత్తిపాడులో చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపేందుకు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కందులు దుర్గేష్ ప్రత్తిపాడు వచ్చారు. అనంతరం ఏలేశ్వరం లో నియోజకవర్గ జనసేన నాయకులు వరుపుల తమ్మయ్య బాబు ఆధ్వర్యంలో పార్టీ లో చేరారు. కందులు దుర్గేష్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని వెంకటేశ్వర పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జ్యోతుల శ్రీనివాస్ నల్లల రామకృష్ణ వీర మహిళ గౌతు లక్ష్మి కుమారి తదితరులు ఉన్నారు



## చీడిగలో చంద్రబాబు అరెస్టుకు నిరసన

కాకినాడ కలెక్టరేట్, సెప్టెంబర్ 22( ప్రభాత వార్త)

తెలుగు దేశం పార్టీ జాతీయ అద్యక్షులు మాజి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరెస్టుకు నిరసనగా కాకినాడ రూరల్ మండలం చీడిగలో నులుకుర్తి వెంకటేశ్వరరావు ఇంటివద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబును ఆక్రమంగా అరెస్టు చేసారని కక్ష పూరితంగా చేసారని వాపోయారు. 10 వ రోజు రిలే నిరాహార దీక్ష చేశారు. ముందుగా చీడిగ వెంకటేశ్వరస్వామి ఆలయం దర్శించి చంద్రబాబు నాయుడు గోత్రం చెప్పి పూజ నిర్వహించి చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని స్వామిని కోరారు. ఆనంతరం 118 కొబ్బరి కాయలు కొట్టారు. జిల్లా టి డి పి ప్రదాన కార్యదర్శి పెంకె శ్రీనివాసబాబు మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికీ బాబుని అరెస్టు చేయడానికి ఉన్న శ్రద్ధ నీరుద్యోగులకు ఉద్యోగం కల్పిద్దమాని కాని పొలవరం పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని కాని ఎకోశాన లేదని అన్నారు.ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా మాజీ మంత్రి చిక్కాల రామ చంద్రారావు పాల్గొన్నారు పేరాబత్తుల రాజశేఖర్ వి వై దాసు పితాని అప్పన్న దొరబాబు తదితరులు పాల్గొన్నారు



# ఒక కుటుంబంలా కలిసి పనిచేద్దాం

### - చేయి చేయి కలిపిన బండారు బ్రదర్స్
### - టీడీపీ, జనసేన కలయికతో వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయం.
### - జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్






**రావులపాలెం, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త) :**

రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులు ఒక కుటుంబంలా కలిసి ముందుకు సాగుదాం అని, విజయమే లక్ష్యంగా సమిష్టిగా పనిచేద్దామని, ఈ కలయికతో వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయమైందనిటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందంరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ అన్నారు.కొత్తపేట నియోజకవర్గ రాజకీయాల్లో కొత్త మార్పులకు శుక్రవారం బీజం పడింది. ఇన్నాళ్ళూ నియోజకవర్గంలో టీడీపీ, జనసేన పార్టీలకు ఇన్చార్జులుగా ఉంటూ ఉప్పూ నిప్పుగా రాజకీయాలు చేసిన అన్నదమ్ములు బండారు సత్యానందంరావు, బండారు శ్రీనివాస్ లు రాష్ట్రంలో చోటు చేసుకున్న తాజా రాజకీయ పరిణామాలతో చేయి చేయి కలిపారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ? రావులపాలెం టీడీపీ కార్యాలయం వద్ద జరుగుతున్న రిలే నిరాహారదీక్షా శిబిరం ఈ అరుదైన ఘటనకు వేదికైంది. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ? టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందంరావు ఆధ్వర్యంలో రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద జరుగుతున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారం 10వ రోజుకు చేరుకున్నాయి. టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో నాయకులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు నియోజకవర్గంలోని కల్లు గీత కార్మికులు, చేతి వృత్తుల వారు, మేదర, గంగిరెడ్ల తదితర అన్ని బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారు అధిక సంఖ్యలో వచ్చి మద్దతు తెలిపారు.

**జనసేన పార్టీ సంఘీభావం:**

అలాగే జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కొత్తపేట నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ పార్టీ శ్రేణులతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించారు. స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ కాపు కళ్యాణ మండపం వద్ద నుంచి పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా టీడీపీ కార్యాలయం వద్దకు చేరుకుని దీక్షలకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ తన అన్న బండారు సత్యానందంరావుతో కలిసి దీక్షా శిబిరంలో కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న నరకాసురుడు జగన్ ని తరిమి కొట్టడానికి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు శ్రీకృష్ణుడిగా, పవన్ కళ్యాణ్ అర్జునుడిగా యుద్ధం చేయనున్నారన్నారు. ఉత్తర కొరియాలో కిమ్, అఫ్ఘనిస్తాన్ లో తాలిబన్ల మాదిరిగా జగన్ నియంతలా దుర్మార్గమైన పాలన సాగిస్తున్నారన్నారు. టీడీపీ, జనసేన కూటమి జగన్ నియంతృత్వ పాలనను పాతాళానికి తొక్కి అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేసారు. సంఘీభావం తెలిపిన జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజలకు సేవలందించిన చంద్రబాబును ఈ జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి శారీరకంగా, మానసికంగా హింసించడం దారుణమని అన్నారు. ఈ దుష్ట రాక్షస పాలనను అంతమొందించడానికి టీడీపీ, జనసేన కలిసి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు టీడీపీ చేపట్టే ప్రతి కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్, మండల పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కాసా విజయసాగర్, కేతా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట స్వామి, అంబటి కిషోర్, సంగిత సాయి, బండారు బాబి, సయ్యపరాజు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ, జనసేన శ్రేణుల్లో కొంత ఉత్సాహం**

టీడీపీ, జనసేన పొత్తు నేపథ్యంలో వీరి కలయిక ఇరు పార్టీల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కలయికతో వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి విజయం ఖరారయిందని ఇరు వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రమంతా వేరు, కొత్తపేట నియోజకవర్గంలో పరిస్తితులు వేరు.. ఇక్కడ అన్న దమ్ముల మధ్య విభేదాలు ఉన్నాయి.. ఎలా కలిసి రాజకీయం చేస్తారనే వాళ్ళకి ఈ రోజుతో డౌట్ క్లియర్ అయిందని, తమ కలయికతో బండారు బ్రదర్స్ ఈ ఊహలకు చెక్ పెట్టారనే చెప్పవచ్చు.

## మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కల్పించాలి

### : కలెక్టర్ కృతికా శుక్లా

ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త

మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రధానంగా విద్యా సంస్థల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన కలెక్టరేట్‌లో నార్కో జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్, సెబ్ అడిషనల్ ఎస్పీ ప్రేమ్ కాజల్, డీఎఫ్‌వో ఎస్.భరణి తదితరులతో పాటు రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, ఔషధ, విద్య, వైద్యం, ఆరోగ్యం, అటవీ, రవాణా తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. తొలుత సెబ్ అడిషనల్ ఎస్పీ ప్రేమ్ కాజల్ జిల్లాలో నమోదు చేసిన గంజాయి కేసులు, గంజాయి అక్రమ రవాణాపై నిఘా తదితరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ఏడాది మే 15వ తేదీ నుంచి సెప్టెంబర్ 20వ తేదీ వరకు చూస్తే 16 గంజాయి కేసుల్లో 88 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. 16 యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నిఘాను పటిష్టం చేసి, విస్తృత స్థాయిలో ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై పాఠశాలలు, కళాశాలల్లో ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందుకు విద్యా సంస్థల్లో ప్రత్యేకంగా నోడల్ అధికారులను, కమిటీలను నియమించాలని సూచించారు. ఉత్పత్తి, రవాణా, వినియోగం.. ఈ మూడు దశలపై సమన్వయ శాఖల అధికారులు పటిష్ట నిఘా పెట్టి జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషిచేయాలని సూచించారు. రైల్వే స్టేషన్లలో సీసీటీవీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. మెడికల్ దుకాణాలను తరచు తనిఖీలు చేయాలని.. రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు.జీజీహెచ్‌లో ప్రత్యేకంగా డీఅడిక్షన్, రిహాబిలిటేషన్ కేంద్రం పనిచేస్తోందని తెలిపారు. ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ గంజాయి రహిత జిల్లాగా కాకినాడ జిల్లాను మార్చేందుకు పోలీసు శాఖ చేస్తున్న కృషి మంచి ఫలితాలు ఇచ్చినట్లు తెలిపారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల ఆచూకీ గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. సెబ్ టోల్‌ఫ్రీ నంబరు 14500 అందుబాటులో ఉన్నట్లు ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. సమావేశంలో జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ డా. ఎల్.సుమలతబీ కాకినాడ, పెద్దాపురం డీఎస్పీలు కె.మురళీకృష్ణారెడ్డి, కె.లతా కుమారిబీ ఉప రవాణా కమిషనర్ ఎ.మోహన్, డీఈవో జి.నాగమణి, మెప్మాపీడీ బి.ప్రియంవద తదితరులు హాజరయ్యారు.



## అట్టహాసంగా బాలికల నియోజకవర్గ స్కూల్ గేమ్స్

**జగ్గంపేట/గండేపల్లి సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):**

జగ్గంపేట నియోజకవర్గ బాలికల స్కూల్ గేమ్స్ పోటీలు రాజపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అట్టహాసంగా జరిగాయి.నియోజకవర్గం పరిధిలోని గండేపల్లి, జగ్గంపేట, గోకవరం, కిర్లంపూడి మండలాల నుండి సుమారు 500 మంది విద్యార్థినిలు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిట్, షటిల్ బ్యాడ్మింటన్, త్రోబాల్ క్రీడలలో పాల్గొన్నారు. అథ్లెటిక్స్ కి బాలురు బాలికలు పాల్గొన్నారు.అండర్-14,అండర్-17 విభాగాలలో వాలీబాల్ కి 12 మంది, కబడ్డీ 12 మంది,ఖోఖో 16 మంది, త్రోబాల్ కి 12 మంది, సెటిల్ బ్యాట్మెంటన్ 5 గురు, టెన్నికోయిట్ లో 5 గురుని ఎంపిక చేశారు. అండర్- 14 విభాగం లో 62 మంది ని అండర్- 17 లో 62 మందిని ఎంపిక చేశారు. అథ్లెటిక్స్ నందు ప్రతి విభాగానికి ఇద్దరు చొప్పున 20 విభాగాలకు.అండర్ 14 బాలుర కి 40,అండర్ 17 బాలుర కి 40 మందిని, అండర్ 14 బాలికల విభాగంలో 40 మంది, అండర్ 17 బాలికల విభాగంలో 40 మందిని జిల్లా పోటీలకు ఎంపిక అయినారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాస్,పిడిలు నవీన్ కుమార్,పిఇటిలు ఆనంద్, సూరిబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## వాడపల్లి వెంకన్న ఆలయ హుండీల ఆదాయం 81 లక్షలు ఈవో సత్యనారాయణ రాజు

**ఆత్రేయపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఆలయ హుండీల ద్వారా 30 రోజులకు 81 లక్షల 56 వేల 398 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. హుండీలను దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి, తనిఖీదారు జి సత్య వరప్రసాద్, ఈవో పి.వి.వి.ఎస్ కామేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కమిటీ సభ్యులు గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ హుండీలను లెక్కించారు. ఆలయ ప్రధాన హుండీల ద్వారా 61 లక్షల 75 వేల 263 రూపాయలు, అన్న ప్రసాదం హుండీల ద్వారా 19 లక్షల81 వేల 135 రూపాయలు, లభించాయన్నారు. 16 గ్రాములు బంగారం, 635 గ్రాములు వెండి, పలు విదేశీ కరెన్సీ నోట్లు లభించినట్లు తెలిపారు. ఆలయ ఆవరణలో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారికి హుండీల ద్వారా ఈ 30 రోజులకు 2లక్షల 7 వేల 472 రూపాయలు ఆదాయం లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం బాను , రొట్టె రాజేశ్వరి రాజబాబు, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, కే శారదాంబ శ్రీనివాస్, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ పర్యవేక్షకులురాపాక శ్రీనివాస్, శ్రీదేవి,అర్చకులు,సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆత్రేయపురం ఎస్ఐ బీవై కిరణ్, పోలీస్ సిబ్బంది, వె దిరేశ్వర%శీ%,యూనియన్ బ్యాంక్, రావులపాలెం బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీల సిబ్బంది,మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పెన్నలు పంపిణీ...

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త)**

పవిత్ర వినాయక చవితి పండుగ సందర్భంగా అమలాపురం శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో శుక్రవారం వినాయకునికి పూజించిన పెన్నలను విద్యార్థులకు పంపిణీ చేశారు. వినాయక స్వామికి, సరస్వతీ దేవి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన అనంతరం ఆ పెన్నలను విద్యార్థులకు అందజేశారు అంతేకా కుండా భక్తులందరికీ ప్రసాదాల పంచారు. ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్, డీన్ రాంబాబు, ప్రిన్సిపాల్ జి ఆర్ కె, స్కూల్ అధ్యక్షులు మంగళంపల్లి అంజిబాబు, మంగళంపల్లి ప్రదీప్, బాజీ , షేక్ వల్లీ, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.



## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగ భారీ కార్ల ర్యాలీ ...

### : మేము సైతం అంటున్న తెలుగు తమ్ముళ్లు

### : అడ్డుకున్న పోలీసులు

**కాకినాడరూరల్,సెప్టెంబర్22(ప్రభాతవార్త):**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు 100 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. సైకో జగన్ పోవాలి సైకిల్ రావాలి అంటూ తెలుగు తమ్ముళ్లు తెలుగుదేశం పార్టీ జెండాలతో ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, జగన్ కి ఉన్న అవినీతి మరకలను ఎదుటివారికి అంటించాలనే ప్రయత్నంలో భాగంగానే చంద్రబాబును అరెస్ట్ చేసినట్లు కనబడుతుందే తప్ప ఈ కేసులో ఎంత మాత్రం వాస్తవం లేదని ధ్వజమెత్తారు . సుమారు 500మంది కార్యకర్తలు, భారీ స్థాయిలో కార్ల ర్యాలీ తో కాకినాడ రూరల్ నియోజక వర్గంలోని రూరల్ , కరప మండలాలలో ప్రతీ గ్రామం మీదుగా కార్ల ర్యాలీ తలపెట్టగా పోలిసులు ఆప్రయత్నాన్ని అడ్డుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రి వెంకటరాజు, బుంగ సింహాద్రి, తాతపూడి రామకృష్ణ, పెంకె వీరబాబు, బొజ్జ భవాని, పలివెల గాయత్రి, లక్ష్మి,అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు ఓపిఎస్ విధానామే అమలు చెయ్యాలి

**గోపాలపురం సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త):**

రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా ఉన్న సిపిఎస్, జీపీఎస్ విధానాలను రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరారు. గోపాలపురం మండలంలోని, రాజంపాలెం, హుకుంపేట జడ్పీ హై స్కూళ్ళ వద్ద ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ఉపాధ్యాయులు నల్ల బాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. మధ్యాహ్నం సమయంలో ధర్నా నిర్వహించి ప్రస్తుత సీఎం జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో పాదయాత్ర చేసిన సమయంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు వారం రోజుల్లో సిపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడేమో జీపీఎస్ ను తీసుకొచ్చి ఉద్యోగులకిచ్చిన మాట తప్పారన్నారు. సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చెయ్యాలని కోరారు.




## ప్రజారోగ్యమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం.. ఎంపీపీ దొమ్మేటి..

**అంబాజీపేట,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త..**

ప్రజారోగ్యమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి ఒక్కరిఆరోగ్య సంరక్షణకే ప్రభుత్వంఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎంపీపీ దొమ్మేటివెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని మాచవరం సచివాయలం-4లో జరుగుతున్నఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగాఎంపీపీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్యసేవలు అందుతాయన్నారు. రోగులకు ఏమైన అనారోగ్య సమస్యలుంటే వాటిని యాప్లోనమోదు చేసి టోకెన్ ఇస్తారన్నారు. ఈ నెల 30న అంబాజీపేటలో నిర్వహించేమోగా వైద్య శిబిరంలో అన్ని విభాగాల వైద్య నిపుణులు వస్తారన్నారు.ఈకార్యక్రమంలో సీహెచ్ఓ బి.అప్పారావు, పీహెచ్ఎన్ కె.రత్నకుమారి,నాయకులు కుడుపూడి సత్తిబాబు,నెల్లి వెంకట్రావు, నందెపు సూరిబాబు, మట్టపర్తి భాస్కరరావు, ఎఎన్ఎంలు, ఆశాలు, వలంటీర్లు పాల్గొన్నారు.



## నాణ్యతాప్రమాణాలు ఎక్కడ- ఇన్చార్జ్ బొడ్డు.

**సీతానగరం సెప్టెంబర్ 22 ప్రభాతవార్త.**

సీతానగరం రాజమహేంద్రవరం ప్రధాన రహదారి నిర్మాణంలో కనీస ప్రమాణాలు పాటించడంలేదని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. ప్రధాన రహదారి నిర్మాణాన్ని వెదుళ్ళపల్లి రాజంపేట గ్రామాల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ రహదారి నిర్మాణం నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం పాటించకుండా జరుగుతుందని, సిమెంటు రోడ్డు వేసి వారం కూడా గడవక ముందే అనేక చోట్ల పగిలిపోయి నెర్రలు తీసిందని అన్నారు. దీనికి తోడు నిబంధన మేరకు నిర్మాణం చేపట్టకుండా బొబ్బిలంక వద్ద ఒకలాగా ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న చోట మరొక మందంతో నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. అలాగే కొన్నిచోట్ల అధికార పార్టీ వారు తమకు అనుకూలంగా రోడ్డు నిర్మాణాన్ని పక్కకి జరిపి మరి నిర్మాణం చేపట్టి పక్షపాతం చూపించి రాజకీయం చేశారని, చాలాచోట్ల కోర్టు నుంచి స్టేలు తెచ్చుకున్న పట్టించుకోకుండా వ్యవహరించారని ఇది సరైన విధానం కాదన్నారు. పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నామని చెప్పిన రాత్రి సమయాలలో నిర్మాణం చేపట్టడం, సంబంధిత రహదారుల భవనాల శాఖ అధికారులు కనీస పర్యవేక్షణ లేకుండా రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. సుమారు 100 కోట్ల రూపాయలు విలువైన రహదారిని హైవే ప్రమాణాలతో నిర్మిస్తామని చెప్పి వారం రోజులు కూడా కాకుండా నిర్మాణం పూర్తి కాకుండా ఈ విధంగా పగిలిపోవడం దారుణమని అధికారులు చర్యలు చేపట్టి పూర్తి నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మించాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెటూరి విశ్వనాథం, గెడ్డం తిమ్మారావు, గద్దె సురేష్, రమేష్ తెదేపా నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీని కలిసిన సీఐ సిహెచ్ విద్యాసాగర్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):**

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వన్ టౌన్ క్రైమ్ సిఐగా సిహెచ్ విద్యాసాగర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ను ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఎస్పీ జగదీష్ కు క్రైమ్ సీఐ సీహెచ్ విద్యాసాగర్ మొక్కను అందజేశారు.క్రైమ్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన విద్యాసాగర్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



## వాహనచోదకులకు నిర్లక్ష్యం తగదు

**గోపాలపురం సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త):**

ట్రాఫిక్ నిభంధనలు ఉల్లంఘించి నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కే.సతీష్ కుమార్ వాహనదారులను హెచ్చ రించారు. గోపాలపురం మీదుగా ఉన్న 516డీ జాతియ రహదారిలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపధ్యంలో ఎస్సై సతీష్ కుమార్ ప్రమాదాలు అరికట్టెందుకు గోపాలపురం టౌన్ లో రేడియం స్టికర్లను అతికించిన సూచిక డ్రమ్ములను పలు చోట్ల ఏర్పాటు చేశారు. క్రాసింగ్ రోడ్లు, డివైడర్ల వద్ద ఈ సూచికలను ఉంచారు. వాహన చోదకులు తమను తాము కాపాడుకుంటూ ఇతరులకు కూడా ఎటువంటి ప్రమాదం జరగకుండా ట్రాఫిక్ నిబంధనలు, జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలను నడపాలని ఆయన సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కొందరి జీవితాలను బలితీసుకుంటుందని, దాని వలన వారివారి కుటుంబాలు దిక్కులేనివారై రోడ్డును పడతారని, మరిముఖ్యంగా యువత నిర్లక్ష్యం విడనాడి వాహనాలను జాగ్రత్తగా నడపాలని ఎస్సై సతీష్ కోరారు. వేగం కన్నా ప్రాణం మిన్న అని ప్రతిఒక్కరు గుర్తించాలన్నారు.



## ఘనంగా సామూహిక కుంకుమ పూజలు...

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త):**

అమలా పురం రూరల్ మండలం బండారు లంక గ్రామ పరిధి మట్టపర్తి వారిపాలెంలో వేంచేసియున్న శ్రీ సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి వారికి శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. స్వామివారి 15వ వార్షికోత్సవ సంద ర్భంగా ఆలయ పురోహితులు బళ్ల గోపీనాథ్ బ్రహ్మత్వంలో 5వ రోజు కూడా వినాయకునికి పూజలు జరి పించారు. స్వామివారిని దర్శించుకు నేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనం తరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కడలి రాజు, మట్టపర్తి అజయ్, మామిడిశెట్టి విష్ణు, మట్టపర్తి వరప్రసాద్, కడలి రామకృష్ణ, మట్టపర్తి కృష్ణ, నాగేంద్ర, మట్టపర్తి పండు తదితరులు పాల్గొన్నారు.



## కిషోర్ హత్య కేసులో మరో ముగ్గురు అరెస్ట్ ...

### ముద్దాయిల అరెస్టు 16 కు చేరింది

### డిఎస్పీ అంబికా ప్రసాద్

**అమలాపురం టౌన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త.**

అమలాపురం పట్టణం ఈదరపల్లి లో ఈనెల ఒకటో తేది మధ్యాహ్నం అదే గ్రామానికి చెందిన పోలిశెట్టి రామకృష్ణ కిషోర్ అలియాస్ కిషోర్ అను వ్యక్తిని కొందరు వ్యక్తులు హత్య చేసి అతనితో పాటు ఉన్న అడపా సాయి అనే వ్యక్తిని తీవ్రంగా గాయపరిచి పారిపోయిన విషయం తెలిసిందే నని అమలాపురం డిఎస్పీ అంబికా ప్రసాద్ అన్నారు. ఈ కేసులో నిందితులైన ముగ్గురు ముద్దాయిలను గురువారం సాయంత్రం అరెస్ట్ చేశామన్నారు. ఇండుగుల ఆనంద్ కుమార్ అలియాస్ ఆనంద్, 36 సంవత్సరాలు కొంకాపల్లి, అమలాపురం పట్టణం. మేడిద వెంకట రామకృష్ణ దొరబాబు అలియాస్ దొరబాబు, 29 సంవత్సరాలు, గూడాల గ్రామం, అల్లవరం మండలం. నూకల వెంకటేష్, 29 సంవత్సరాలు, గూడాల గ్రామం, అల్లవరం మండలం. వీరి వద్ద నుండి మోటార్ సైకిల్ ఒకటి స్వాదీనం చేసుకున్నామన్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో 16 మందిని అరెస్టు చేశామని డిఎస్పీ తెలిపారు. ఈ కేసులో ఇంకా కొంతమంది నిందితులను అరెస్ట్ చేయవలసి ఉన్నది. జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ గారి ఆదేశాల ప్రకారం ముద్దాయిల కొరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు,జిల్లా ఎస్పీ గారి ఆదేశాల ప్రకారం, అడ్మిన్ అడిషనల్ ఎస్పీ శ ఎస్. ఖాదర్ భాషా ప్రత్యక్ష పర్యవేక్షణలో, అమలాపురం డి.ఎస్.పి. అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్ ఇంచార్జి సి.ఐ. పి. వీరబాబు బృందం ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారని అంబికా ప్రసాద్ తెలిపారు.

## నేడు ములగపూడిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**రౌతులపూడి, సెప్టెంబర్ 22( ప్రభాస్ వార్త ):**

మండలంలోని ములగపూడి లో ఉన్న వాసవి సుధా ఆగ్రో ఫుడ్స్ ఆవరణ యందు తునికి చెందిన వాసవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం వారి పర్యవేక్షణలో శనివారం ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం నిర్వహింపబడనని అధ్యక్షులు కుసుమంచి ఎన్ వి సత్యనారాయణ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కంటిలో శుక్లం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ చేయబడునన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు, తెల్ల రేషన్ కార్డు, ఈ హెచ్ ఎస్ కార్డు ఉన్నవారు శిబిరానికి తీసుకురావాలన్నారు.

## సంపూర్ణ ఆరోగ్య సంరక్షణకై జగనన్న ఆరోగ్య సురక్ష దోహదం-సర్పంచ్ సత్యనారాయణ

**శంఖవరం సెప్టెంబర్22 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ పొందవచ్చని కత్తిపూడి గ్రామ సర్పంచ్ కోల్లు వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు.గ్రామంలో చేపట్టిన ఇంటింటి సర్వే పై వాలంటీర్స్,ఆరోగ్య సిబ్బంది తో చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు ఈ నెల 30 నాటికి సర్వే పూర్తి చేయాలని , జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంలో భాగంగా ప్రతి కుటుంబాన్ని సందర్శించి సక్రమంగా వారి ఆరోగ్య వివరాలు నమోదు చేయాలన్నారు. అక్టోబర్ 5 న నిర్వహించే వైద్య శిబిరాలను ప్రణాళిక ప్రకారం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినందునా ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అధికారులు ప్రత్యేకంగా చొరవచూపాలన్నారు. ప్రధానంగా చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు రక్తహీనతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని ఈ పథకాలన్నీ సమర్థవంతంగా అమలయ్యే విధంగా వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రసాయిలో ఏఎన్ఎం, ఆశా, అంగన్వాడీ సిబ్బందిని సమన్వయం చేసుకుని పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి , హేమ , వాలంటీర్ అడపా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడుగా కుడుపూడి.

**అమలాపురం, సెప్టెంబరు22, ప్రభాతవార్త.**



అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి పార్టీ లీగల్ అధ్యక్షునిగా అమలాపురం కి చెందిన ప్రముఖ న్యాయవాది కుడుపూడి అశోక్ ను నియమించారు..ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి తాను అందించిన సేవలకు గాను, తనకి ఈ పదవి అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ,పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు పార్టీ విజయానికి రాబోయే రోజులలో మరింత కృషి చేస్తానని అన్నారు.త్వరలో జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించడం జరుగుతుందని అన్నారు..తనకి పదవి రావడానికి కృషి చేసిన మంత్రులు పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ కు.,పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధకు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే చిట్టిబాబు ను సన్మానించిన నాయిబ్రాహ్మణులు.

**మామిడికుదురు. సెప్టెంబర్22 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం లోని అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానం కళ్యాణకట్ట కేశఖండన శాల నందు విధులు నిర్వహిస్తున్న నాయిబ్రాహ్మణులు శుక్రవారం పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ను ఆయన స్వగృహం వద్ద ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేశఖండనశాలలో విధులు నిర్వహిస్తున్న నాయిబ్రాహ్మణులు 24 మందికి జి.ఓ.నెం.110 కనీస కమీషన్ హామీ పై నెలకు రూ.20వేలు జీతం అమలు చేయడం జరిగిందని తెలిపారు.గతంలో37 మందికి జి.ఓ.అమలు చేయాలని సంఘం ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు కత్తి డౌన్ చేశామని,దానిపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, దేవస్థానం పాలక మండలి చైర్మన్,సభ్యులు చర్చించి 37మందిలో 13మంది విధులకు సరిగా హాజరుకాని కారణంగా మిగిలిన 24 మందిని అర్హులుగా గుర్తించి ఇంప్లిమెంట్ చేయడం జరిగిందన్నారు.వారి నిర్ణయాన్ని సంఘం ఆమోదం తెలిపిందన్నారు.ఆ 24మందితో పాటు సంఘ సభ్యులు కృతజ్ఞతా పూర్వకంగా స్థానిక సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మి,వెంకటేశ్వరరావు,ఎమ్మెల్యే చిట్టిబాబు ను సన్మానించామన్నారు.



## సొసైటీ మహాజన సభ సమావేశం.

**మామిడికుదురు. సెప్టెంబర్22 ప్రభాతవార్త.**



మామిడికుదురు సొసైటీ మహాజన సభ సమావేశం చైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది.ఈ సమావేశంలో ఆదిత్య మాట్లాడుతూ రైతు నేస్తం పథకం ద్వారా ఎకరానికి రూ.8 లక్షల రుణం అందిస్తున్నామన్నారు. రైతులు ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు ఎకరానికి రూ.8లక్షల చొప్పున తీసుకోవచ్చునన్నారు. దీనిపై 12 శాతం వడ్డీ చెల్లించ వలసి ఉంటుందని ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సొసైటీలో 2265 మంది రైతులు సభ్యులుగా సభ్యులుగా ఉన్నారని ఆదిత్య తెలిపారు.స్వల్ప కాలిక రుణాలుగా 631 మందికి రూ.3.67కోట్లు, దీర్ఘకాలిక రుణాలు గా 67మందికి 1.14కోట్లు,మధ్య కాలిక రుణాలుగా 68మందికి రూ.1.71కోట్లు అందించామన్నారు. రైతుల నుంచి రూ.1.16 లక్షలు డిపాజిట్లుగా స్వీకరించామని, బంగారం తాకట్టు పై 72 మందికి రూ.62లక్షలు రుణాలుగా ఇచ్చామన్నారు.ఈ సమావేశంలో సభ్యులు కొల్లాబత్తుల మధువాసన్, కాండ్రేగుల శ్రీనివాసరావు,సిఇఓ ఆర్.కె.రెడ్డి,డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ ఎం.హెచ్.అబ్బాస్,మాజీ సర్పంచ్ నైనాల సత్యనారాయణ రైతులు కంచి శ్రీరామ్,పినిశెట్టి నాగబాబు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం.. - ఎంపీపీ రాజబాబు

**శంఖవరం సెప్టెంబర్22 ప్రభాత వార్త**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని శంఖవరం మండల పరిషత్ అధ్యక్షులు పర్వత రాజబాబు అన్నారు. కత్తిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రత్తిపాడు నియోజకవర్గం స్థాయి బాలుర స్కూల్ గేమ్స్ పోటీలను ఆయన ప్రారంభించారు. నియోజకవర్గంలోని ఏలేశ్వరం ప్రత్తిపాడు రౌతులపూడి శంకవరం మండలాల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు..దీనిలో 9 క్రీడాంశాలు గాను ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వాలీబాల్ త్రోబాల్ కబడ్డీ కోకో బాల్ బ్యాట్మెంటన్ బ్యాట్మెంటన్ యోగ అథ్లెటిక్స్ నందు ఎంపిక నిర్వహించడం జరిగింది ఈ ఎంపిక కార్యక్రమంలో నాలుగు మండలాల నుండి 80 మంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఆకెళ్ళ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఎంపీపీ శ్రీ పర్వత రాజబాబు పోటీలను ప్రారంభించారు. కత్తిపూడి సర్పంచ్ కొల్లు సత్యనారాయణ ,గాబు కృష్ణ, పాఠశాల చైర్మన్ వెలగ బుల్లి పాపారావు, ఎంపీడీవో శివరామకృష్ణయ్య

ఎంపీటీసీ సభ్యులు చల్ల ప్రసాద్ ,ఉప సర్పంచ్ గౌతునాగు, ఎంపీటీసీ సభ్యులు చప్పా రాంబాబు, గౌతు అర్జిబాబు, మండల విద్యాశాఖ అధికారి 2 టి గోవింద్ మాదేపల్లి మహేష్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీల నందు ఏ మల్లవరం, కత్తిపూడి, ధర్మవరం, ఏలేశ్వరం, ములగపూడి, వొమ్మంగి, సిరిపురం, కొంతంగి కొత్తూరు పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పి. డి లు వీరేష్, దేవి కుమారి ,వెంకట్రాజు, చంటిబాబు, శ్రీను ,నాని ఆటల పోటీలను పర్యవేక్షించారు.



## డిజిటలైజేషన్ యుగంలో ఫార్మాసిస్ట్ పాత్ర కీలకం

### -రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ విలియం కారె

### ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. జాతీయ స్థాయి సదస్సు

**గండేపల్లి సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):**

డిజిటలైజేషన్ యుగంలో ఫార్మాసిస్ట్ పాత్ర కీలకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.విలియం కారె అన్నారు.గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాలల ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సదస్సు ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. ప్రారంభమైంది. ఈ సమావేశానికి ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి అధ్యక్షత వహించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫార్మసి కౌన్సిల్ రిజిస్ట్రార్ డా.ఎం.విలియం కారె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర, ఫార్మా రంగంలో దాని ప్రాముఖ్యత గురించి వివరించారు.ఆధునిక డిజిటలైజేషన్ యుగంలో ఫార్మాసిస్ట్ పాత్ర ను ముఖ్య అతిథి వివరించారు. ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి ప్రిన్సిపాల్ డా కే.రవిశంకర్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో గల ఫార్మసీ కళాశాలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన కళాశాలల నుండి విచ్చేసిన సుమారు రెండు వేల మంది విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరయ్యారని తెలిపారు.ఈ రెండు రోజుల జాతీయ స్థాయి సదస్సు నందు డిజిటల్ యుగంలో ఫార్మాస్యూటికల్ పరిశ్రమ, ఫార్మా రంగంలో అభివృద్ధి చెందుతున్న ట్రెండ్స్, ఉపాధి అవకాశాల గురించి వివిధ రంగాలలో నిష్ణాతులైన వారి ప్రసంగాలు సూచనలు సలహాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.దేశంలో 30 వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొని దాదాపు 300 శాస్త్రీయ ప్రదర్శనలు చేశారు.ప్రొ.డా కె శ్రీనివాస్, ప్రొఫ్. డా. జి రమణ రెడ్డి, ప్రొఫ్. డా.ఏ లక్ష్మణ రావు ప్రొఫ్. డా. డి . నరేంద్ర ప్రొఫ్. డా. బి. భవాని ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలు గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సతీష్‌కుమార్, రెండు ఫార్మసీ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కడియం లో సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు.






**కడియం, సెప్టెంబర్ 22 ( ప్రభాతవార్త):-**

సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకుంటే సామాన్యుడి చేతిలో వజ్రాయుధం వంటిదని సమాచార హక్కు చట్టం జాతీయ కన్వీనర్ వరద నాగేశ్వరరావు అన్నారు. కడియం మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో దామిశెట్టి నాగరాజు మరియు పళ్ళ వెంకటగిరి ఆధ్వర్యంలో శుక్రవారం సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వరదా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12న అమలులోకి వచ్చిందని, సామాన్యుల నుండి పండితుల వరకు ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం గురించి తెలుసుదకోవాలని అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జేగురుపాడు సర్పంచ్ వై సతీష్ చంద్ర స్టాలిన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ విషయాలు అన్నీ తెలుసుకునే హక్కును ప్రజలకు రాజ్యాంగం కల్పించిందని, ప్రజాస్వామ్యానికి సమాచార హక్కు చట్టం ప్రాణవాయువు వంటిదని అన్నారు. జాతీయ మహిళా కన్వీనర్ ఆకుల విజయభారతి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా తాము సాధించిన విజయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వి లజపతిరాయ్, ఈవోపిఆర్డి యండమూరి లక్ష్మి, ప్రముఖ న్యాయవాది తోరాటి వసంతరావు, తమ్మిశెట్టి ప్రసాద్, చిరుకూరి నాగేశ్వరరావు, యండమూరి శ్రీనివాస్, అడ్డగళ్ళ దుర్గాప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో ఘనంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు...

**కాకినాడ రూరల్,సెప్టెంబర్22(ప్రభాతవార్త)**



రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలో ప్రజ్ఞ కన్వర్షన్ హాల్ ఎదురుగా వినాయక చవితి 16వ మహోత్సవాలను మాదారపు సత్య నారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ చే పీటలపై కూర్చున్న సామిరెడ్డి రమణ వెంకటలక్ష్మి దంపతులు, నాగబాబు భవాని దంపతులు, రాంబాబు సునీత దంపతులు, మరియు సత్తిబాబు చంటమ్మలు దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ పార్వతి పరమేశ్వర్లు భజన సమాజం గోర్స వారిచే భక్తి గీతాల ఆలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసు సోమేశ్వరరావు,కుర్ర చంటిబాబు,ముద్దన శ్రీను,పోలినాటి నాగబాబు, కొల్లం శెట్టి నాగేశ్వరరావు,ఆకుల వెంకటరమణ,ఆడప గంగ,వాకాడ శీను, మామిడాల మహేశ్వర రావు, తలాటం సత్యనారాయణ, పెంకె రామకృష్ణ, మిరియాల హైమావతి, మాదారపు రాజు, చందు, దొడ్డిపట్ల శ్రీను,గణపతి మాల సభ్యులు, భక్తులు, మహిళలు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి ఆ గణనాథుడి కృపకు పాత్రులయ్యారు. శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు.

## గోకవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష

**గోకవరం. సెప్టెంబర్ 22: ప్రభాత వార్త**



గోకవరం మండలం లోని వివిధ ప్రాంతాలయిన ఇటికాయలపల్లి, కామరాజుపేట1, కొత్తపల్లి-1, రంపఎర్రంపాలెం-1, తంటికొండ, గోకవరం3, వీరలంకపల్లి గ్రామాలలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి పలు వివరాలు అడిగి వారికి కొన్ని ఆరోగ్య పరీక్షలు నిర్వహించి విరాలను టాబ్స్ లో పొందుపరిచారు.వారు చేయు చున్న సర్వే ను వైద్యాధికారులు,సూపర్ వైజరీ సిబ్బంది పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఈరోజు జి.కొత్తపల్లి వైద్యాధికారి డా.తిరన్ రంపఎర్రం పాలెం సందర్శించగా, డా.ఆలేఖ్య ఎమ్. పి.హెచ్. ఈ.ఓ.శంకర్. ఇటికాయలపల్లి, తంటి కొండ సందర్శించారు. కొత్తపల్లి, కామరాజు పేట గ్రామాలను డా.నిఖిత ఏమ్.పి.హెచ్.ఈ.ఓ. మూర్తి పరిశీలించారు.ఈ సర్వే లో ప్రతీ కుటుంబ సభ్యులు ను పరీక్షించే విధానం మరియు కరపత్రాల పంపిణీ, ఆరోగ్యశ్రీ యాప్ రిజిస్ట్రేషన్, టోకెన్స్ పంపిణీ వంటి అంశాలను గురించి ప్రజలలో అవగాహన కల్పించారు.సెప్టెంబెర్ నెల 30 నుండి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అందరూ వైద్య శిభిరాలు కు వచ్చి సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు.

## ఘనంగా బలరామ జయంతి

**ప్రత్తిపాడు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:**

ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి మరియు లంపకలోవ గ్రామాల్లో బలరాముని జయంతి జరపడం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోపు నారాయణ మూర్తి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్ల సూర్యనారాయణ పాల్గొని సంఘ జండా ఆవిష్కరణ బలరాముని చిత్ర పటానికి పూజలు నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశం లో వీరు మాట్లాడుతూ మనమంతా వ్యవసాయం వృత్తి పడిన వారని దాన్ని ఇష్టం తో చేయాలి అని వ్యవసాయం మళ్లీ మంచి రోజులు వస్తాయి అని సంఘం గా ఏర్పడి మన సమస్యలు పరిష్కరించుకోవచ్చని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి రాసంశెట్టి రాజా అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతు చక్రం ను సన్మానించడం జరిగింది.



## జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి సర్వే.

**మామిడికుదురు. సెప్టెంబర్22 ప్రభాతవార్త.**



జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా లూటు కుర్రు వైద్య సిబ్బంది శుక్రవారం ఇంటింటికీ సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ అడబాల రామ సత్యనారాయణ (తాత కాపు) ప్రారంభించారు.సర్వే లో భాగంగా ప్రతీ వ్యక్తికి వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అవసరమైన వారికి అక్టోబర్ 9 వ.తారీకున స్థానిక ఉన్నత పాఠశాల వద్ద జరిగే మెగా వైద్య శిబిరానికి వచ్చే విధంగా ప్రోత్సహిస్తున్నామని ఎంపిహెచ్ఈఓ డి.వి.ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లూటు కుర్రు పి.హెచ్.సి.వైద్యాధికారి స్పందన,వైద్య సిబ్బంది రాజేంద్ర, సంపూర్ణ, ఎ.ఎన్. ఎం.లు,వాలంటీర్లు పాల్గొన్నారు.

## తీపర్రులో కుందుల అధ్వర్యంలోజలదీక్ష

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబరు 22 (ప్రభాతవార్త):**



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల్లో అరెస్ట్ ను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు పిలుపు మేరకు 10 వ రోజున పెరవలి మండలం తీపర్రు లో నిడదవోలు కాలువలో జలాదీక్ష చేపట్టిన నిడదవోలు నియోజక వర్గ టీడీపీ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు అభిమానులు అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్ట్ చేసిన చంద్రబాబును విడుదల చేయాలని కోరారు ఈకార్యక్రమానికి అంబటి వెంకట రమణ, నిడదవోలు నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడుసిర్రా చిన ఆశీర్వాదం, నిడదవోలు పట్టణ మాజీ తెలుగు యువత అధ్యక్షుడు వాకలపూడి వెంకట రత్నం, కరుటూరి సరయ్యు, ఆకుల అన్నవరం, కొండపల్లి నరేష్, మద్దుకూరి రాధా, కంటిపూడి రామకృష్ణ ,గజ్జరాపు శ్రీనివాస్, కరుటూరి లీలా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 10వ రోజుకు టిడిపి రిలే నిరాహార దీక్షలు

**అమలాపురం టౌన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త.**



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని జగన్ ప్రభుత్వం తప్పుడు కేసుల్లో ఇరికించి అరెస్ట్ చేసి జైల్లో పెట్టినందుకు నిరసనగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి అయితబాత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో మెట్ల స్వగృహం లో చేపడుతున్న సామూహిక రిలే నిరాహార దీక్షలు 10 రోజుకు చేరాయి. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, పెచ్చేట్టి చంద్రమౌళి,అల్లాడ స్వామి నాయుడు, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్,కర్రీ రామస్వామి,పెచ్చేట్టి విజయలక్ష్మి, పొలమూరి ధర్మాపాల్, బడుగు సత్యనారాయణ,అధికారి జయవేంకట లక్ష్మి, వేగిరాజు వెంకటరాజు, మల్లుల పోలయ్య, తిక్కిరెడ్డి నేతాజీ,ఎరుబండి వెంకటేశ్వరరావు, దాసం గోపి, యాళ్ల కాసుబాబు,బొర్రా వెంకటేశ్వరరావు,మక్కిరెడ్డి పూర్ణిమ,మంద గెడ్డయ్య, గోలకోటి చిన్న,భాస్కర్లా రామకృష్ణ,ఈతకోట నాగేశ్వరావు, చింతా శ్రీనివాస్, పేమ్మిరెడ్డి సత్యనారాయణ, చీకట్ల ఏసుబాబు,వలవల శివరావు, గెద్దాడ శ్రీనివాస్,పెద్దిరెడ్డి రాము,కాట్రూ కృష్ణ, కొల్లు విష్ణుమూర్తి, వాసంశెట్టి జగదీష్,గంపల దుర్గ ప్రసాద్,మండలిక సుబ్రహ్మణ్యం శర్మ,కారటం భాస్కరావు,జయంతి సురేష్, కుడిపూడి గంగాధర్ రావు, నల్లా సుబ్బారావు,సలాది పుల్లయ్య నాయుడు,పలివెల శ్రీనివాస్,పోతుల నాగరాజు, ఈసాకోను సాంబా,దేశనీడి శ్రీనివాస్,పిచ్చుక శ్యామ్,యాళ్ల ఈశ్వరావు,భూడితి రాజు,గెల్లా మీనా కుమారి,గెద్దాడ సత్యవతి, పెర్రురు విజయలక్ష్మి,వైవీ.మంద దుర్గారావు,వంటెదు స్వామి నాయుడు, నంబురి రాజేష్, నామాడి తారక్,ఐ టిడిపి కాట్రు శ్రీను బాబు, రాయపురెడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఒక కుటుంబంలా కలిసి పనిచేద్దాం

## - చేయి చేయి కలిపిన బండారు బ్రదర్స్

## - టిడిపి, జనసేన కలయికతో వైఎస్సార్సీ ప్రభుత్వం పతనం ఖాయం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టె ంబర్ 22, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులు ఒకే కుటుంబంలా కలిసి ముందుకు సాగుదాం అని, విజయమే లక్ష్యంగా సమిష్టిగా పనిచేద్దామని, ఈ కలయికతో వైసిపి ప్రభుత్వం పతనం ఖాయమైందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్త పేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బండారు శ్రీనివాస్ అన్నారు. కొత్తపేట నియోజకవర్గ రాజకీయాల్లో కొత్త మార్పులకు శుక్రవారం బీజం పడింది.



ఇన్నాళ్ళూ నియోజకవర్గంలో టిడిపి, జనసేన పార్టీలకు ఇంచార్జులుగా ఉంటూ ఉప్పూ నిప్పుగా రాజకీయాలు చేసిన అన్నదమ్ములు బండారు సత్యానందరావు, బండారు శ్రీనివాస్‌లు రాష్ట్రంలో చోటు చేసుకున్న తాజా రాజకీయ పరిణామాలతో చేయి చేయి కలిపారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ రావులపాలెం టిడిపి కార్యాలయం వద్ద జరుగుతున్న రీలే నిరాహార దీక్షా శిబిరం ఈ అరుదైన ఘటనకు వేదికైంది. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద జరుగుతున్న రీలే నిరాహార దీక్షలు శుక్రవారం 10వ రోజుకు చేరుకున్నాయి. టిడిపి బీసీ సెల్ ఆధ్వర్యంలో నాయకులు రీలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు నియోజకవర్గంలోని కల్లుగీత కార్మికులు, చేతి వృత్తుల వారు, మేదర, గంగిరెడ్ల తదితర అన్ని బిసీ సామాజిక వర్గాలకు చెందిన వారు అధిక సంఖ్యలో వచ్చి మద్దతు తెలిపారు.

-జనసేన పార్టీ సంఘీభావం... జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కొత్తపేట నియోజకవర్గ పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్ పార్టీ శ్రేణులతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించారు. స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ కాపు కళ్యాణ మండపం వద్ద నుంచి పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా టిడిపి కార్యాలయం వద్దకు చేరుకుని దీక్షలకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ తన అన్న బండారు సత్యానందంరావుతో కలిసి దీక్షా శిబిరంలో కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న నరకాసురుడు జగన్‌ని తరిమికొట్టడానికి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు శ్రీకృష్ణుడిగా, పవన్ కళ్యాణ్ అర్జునుడిగా యుద్ధం చేయనున్నారన్నారు. టిడిపి, జనసేన కూటమి జగన్ నియంతృత్వ పాలనను పాతాళానికి తొక్కి అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. సంఘీభావం తెలిపిన జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజలకు సేవలందించిన చంద్రబాబును ఈ జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి శారీరకంగా, మానసికంగా హింసించడం దారుణమన్నారు. ఈ దుష్ట రాక్షస పాలనను అంతమొందించడానికి టిడిపి, జనసేన కలిసి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు టిడిపి చేపట్టే ప్రతీ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు.

# అసెంబ్లీలో ఎమ్మెల్యే బాలకృష్ణ వెకిలి వేషాలు మానుకోవాలి: మంత్రి రోజా

**విజయవాడ,సెప్టెంబర్22, ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో ఎంఎల్ఏ బాలకృష్ణ వెకిలి వేషాలు మానుకోవాలని ఏపీ పర్యాటక శాఖా మంత్రి ఆర్కే రోజా హితవు చెప్పారు. నిన్న మీసం తిప్పి, తొడ కొట్టి సభా సంప్రదాయాలను అవమాన పరిచిన బాలకృష్ణ ఈ రోజు విజిల్స్ వేయడం ద్వారా తన వెర్రితనం చాటుకున్నారు. అవినీతి చేసి ఆయన బావ జైలుకు వేళ్తే అసెంబ్లీలో రచ్చ ఏమిటన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే న్యాయస్థానాల దగ్గరకు వెళ్ళి తమ ప్రతాపం చూపాలన్నారు. అసెంబ్లీలో చేసే గొడవేదో అక్కడ చేస్తే చట్టం ఎలా వ్యవహరిస్తోందో అర్థమవుతుందన్నారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడుతూ అవినీతికి పాల్పడిన 420 చంద్రబాబు యువతకు, ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చర్చ జరపాలని టీడీపీ నోటీసు ఇచ్చిందన్నారు. తీరా చర్చ సమయానికి పారిపోయిందన్నారు. స్కిల్ స్కాంలో 90శాతం సీమెన్ కంపెనీ గ్రాంటుగా ఇస్తుందని రాసారు. ఆ నిధులు ఎక్కడా రాలేదన్నారు. కేబినెట్‌నోటు, ఎంఓయూలు నియమనిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు,. 2017లోనే ఈ కేసు బయటపడింది. అన్ని అంశాలు పరిశీలించాక అవినీతి జరిగిందని నిర్దారణకు వచ్చాకే బాబును జైలు పంపారన్నారు. స్కిల్ స్కాంతో పాటు ఇన్నర్‌రింగ్ రోడ్డు, ఫైబర్‌నెట్ వంటి ఇతర అవినీతి అంశాలపై చర్చకు సిద్ధమన్నారు.




# తెలుగు రాష్ట్రాల రైల్వే మెకానికల్ ఉన్నతాధికారుల బదిలీలు

## - గుంతకల్లు సి అండ్ డబ్ల్యూ సీనియర్ డిఎంఇగా ముఖేష్‌కుమార్ నగార్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో పనిచేస్తున్న మెకానికల్ విభాగం ఉన్నతాధికారులను బదిలీలు చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాల జారీ చేశారు. ప్రస్తుతం తిరుపతిలోని సిఆర్ఎస్ వర్క్‌షాపు డిప్యూటీ సీఎంఇగా పని చేస్తున్న ముఖేష్‌కుమార్ నగార్‌ను, గుంతకల్లు సి అండ్ డబ్ల్యూ సీనియర్ డిఎంఇగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఆగ్నేయ రైల్వేలో సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తూ పర్సనల్ రిక్వెస్ట్‌పై దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు బదిలీపై విచ్చేసిన కె.విజయ్‌కుమార్‌ను తిరుపతి వర్క్‌షాపు మేనేజర్ (సమన్వయం)గా సర్దుబాటు చేశారు. గుంటూరు డివిజన్‌లో సీనియర్ డిఎంఇగా పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్‌ను రైల్వే బోర్డు ఆదేశాలు మేరకు నైరుతీ రైల్వే జోన్‌కు బదిలీ చేశారు. సికింద్రాబాద్‌లోని లాలాగూడ వర్క్‌షాపు డిప్యూటీ సిఎంఇగా పనిచేస్తున్న రాళ్లపల్లి దయాల్ శ్రీ హర్షను గుంటూరు సీనియర్ డిఎంఇగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుంటుపల్లిలోని రాయనపాడు వర్క్‌షాపులో డిప్యూటీ సిఎంఇగా పని చేస్తున్న కె.రవీంద్రనాథ్‌ను, సికింద్రాబాద్‌లోని లాలాగూడ వర్క్‌షాపు డిప్యూటీ సిఎంగా బదిలీ చేశారు.

# లోక కళ్యాణం కోసం వినాయక హోమాలు-పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** లోక కళ్యాణార్థం ప్రతి ఏడాది ఇక్కడి బేరివారి మండపం వద్ద నిర్వహించే వినాయక చవితి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వినాయక హోమాలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ సారధ్యంలో ఇక్కడ భారీ ఎత్తున నవగ్రహ హోమాల్ని ఏర్పాటు చేశారు. 1994 నుంచి ఇక్కడి బేరివారి మండపం వద్ద హోమాలు నిర్వహించటం ఆనవాయితి. పంటలకు నిలయమైన జిల్లాలోని తూర్పు మండలాల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు పండాలని గాదులు నిండాలని, ప్రజలు అభివృద్ధి పథంలో నడవాలని హోమాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుంచి బేరి వారి మండపం వద్ద భారీ ఎత్తున రెండు హోమ గుండాలను ఏర్పాటు చేసి వేదపండితులు పర్యవేక్షణలో ప్రత్యేకంగా రప్పించిన వేదపండితుల వేదఘోషతో పట్టణం దద్దరిల్లింది. హోమాల పొగతో పునీతమైంది. ఈ ప్రాంతాల్లో ఓ వైపు వర్షాభావం మరో వైపు రైతులకు గిట్టుబాటు ధరల్లేక తల్లడిల్లుతున్నారు. ఈ పరిస్థితిల్లో ప్రకృతిని పూజించటమే శరణ్యంగా హోమాలు నిర్వహిస్తున్నారు. సాధారణంగా వర్షాల కోసం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వరుణ జపం నిర్వహించటం ఆనవాయితి. సాంప్రదాయబద్దంగా ఈ జపాన్ని నిర్వహించటం మృత్యుంజయ ఆలయం వద్ద అభిషేకం నిర్వహిస్తే వర్షాలుసమృద్ధిగా కురుస్తాయనే నమ్మకం ఈ ప్రాంతాల్లో ఉంది. శుక్రవారం పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం వద్ద వినాయక హోమాల్ని నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు జరిపి వినాయకుని ప్రార్థించారు. ఈకార్యక్రమాలకు బిజెపి నాయకులు కార్యకర్తలు సహకరించారు. పట్టణ ప్రముఖులు హాజరై వినాయకుని ప్రార్థించారు. ఉదయం నుంచి హోమాలు నిర్వహించి మధ్యాహ్నం పూర్ణాహుతి గావించారు. నిలువెత్తు వినాయకునికి పూజలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో కోలా.విశాలాక్షి, కోలా.బాలాజీ, బిజెపి నాయకులు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు.



శ్రీకాళహస్తిలోని బేరివారి మండపం వద్ద ఏర్పాటు చేసిన హోమాల్లో పాల్గొన్న కోలా ఆనంద్‌కుమార్

సహపంక్తి భోజనాలు: వినాయక హోమాల సందర్భంగా బేరివారి మండపం వద్ద కోలా ఆనంద్ సారధ్యంలో భారీ ఎత్తున సహపంక్తి భోజనాల్ని ఏర్పాటు చేశారు. వేలాది మందికి ఇక్కడ భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ట్రాఫిక్‌ను మధ్యాహ్నం వరకు వివిఎంసి సర్కిల్ నుంచి అనుమతించలేదు. ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించటంలో పట్టణ సిఐ అంజూ యాదవ్, ట్రాపిక్ నిర్వాహకులు రియాజ్‌బాషా, జనార్థన్‌నాయుడు వారి సహచరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాలను కొండమిట్ట వరసిద్ది వినాయక భక్త బృందం సారధ్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కోలా ఆనంద్‌తో పాటు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, సాయి, కోనేటి అయ్యప్ప, వజ్రం కిషోర్, సొట్టా సుకుమార్ తదితరులుపాల్గొన్నారు. పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రతిరోజూ అన్నదానాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం చాలా చోట్ల నిమజ్జనం కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

# ద్విచక్ర వాహనం, కారు ఢీ - ఇద్దరు మృతి

**బంగారుపాళ్యం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి బ్రహ్మోత్సవాలు తిలకించడానికి వస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మొగిలి వద్ద శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకొంది. ఇందుకు సంబంధించి వివరాలిలా వున్నాయి. బైరెడ్డిపల్లి మండలం రామన్నపల్లికి చెందిన ముగ్గురు ద్విచక్ర వాహనంలో కాణిపాకంకు బయలు దేరారు. మార్గమధ్యలో మొగిలిలో వెలసిన స్వయంభూ మొగిలీశ్వరస్వామి దర్శనం కోసం రోడ్డు క్రాస్ చేస్తుండగా ముగ్గురు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనంను కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్రంగా గాయలు అయ్యాయి. రామన్నపల్లికి చెందిన వెంకటముని (50), నారాయణగౌడు(42), శ్రీరాములురెడ్డి(42) ద్విచక్రవాహనంలో కాణిపాకం బయలుదేరారు. మార్గమధ్యంలో మొగిలీశ్వరుడి దర్శనం కోసం జాతీయ రహదారిలో రోడ్డును క్రాస్ చేస్తుండగా చిత్తూరు నుండి పలమనేరు వైపు వెళ్తున్న కారు ఈ ద్విచక్రవాహనంను ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడిన వెంకటముని, నారాయణగౌడులను వెంటనే చికిత్స నిమిత్తం 108 వాహనంలో బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వీరు ఇద్దరు మృతి చెందారు. మరో అంబులెన్స్‌లో తీవ్రంగా గాయపడిన శ్రీరాములురెడ్డిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# రాష్ట్రంలోని పశువులన్నింటికీ బీమా సదుపాయం : సిఎం వైఎస్ జగన్

## - డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాలు

## - వాహనాల్లో 20 రకాల పేడ సంబంధిత పరీక్షలు, 15 రకాలు రక్తపరీక్షలు చేసే ల్యాబ్ ఏర్పాటు

**విజయవాడ, సెప్టెంబరు22, ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పాడి పశువులన్నింటికీ బీమా సదుపాయం కల్పిస్తామనిఏపీ సీఎం జగన్ తెలిపారు. పశుగణనను పూర్తి చేసి అక్టోబరులో పథకం ప్రారంభానికి సాధ్యమైనంత వరకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదవశాత్తు, రోగాల వల్ల పశువులు చనిపోతే రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితులు వస్తాయన్నారు. ఇలాంటి సమయంలో వారికి అండగా నిలిచేందుకు ఈ పథకం తోడ్పడుతుందన్నారు..బీమా మొత్తంలో 80శాతం ప్రీమియంను ప్రభుత్వమే భరిస్తోందన్నారు. పశు సంవర్ధక రంగంలో సంచలనాత్మక సంస్కరణలను తీసుకుని వస్తోన్నట్లు గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపదను ఆరోగ్యవంతంగా పెంచడంతో పాటుగా పాల ఉత్పత్తి పెంచుతామన్నారు. పశువులకు ఏ ఆరోగ్య సమస్యలు వస్తే, పాడిదారుల ఇంటి ముంగిటకే వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా కేటిల్ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేస్తామన్నారు. పశువైద్యశాలల్లో నాడు, నేడు కింద పనులు చేపట్టాలన్నారు. మండలం ఒక యూనిట్‌గా తీసుకుని ప్రతి చోటా వెటర్నరీ వైద్య సదుపాయాలు ఉండేలా సమగ్ర ప్రణాళిక అమలు చేయాలన్నారు. వ్యవసాయరంగానికి పాడి పరిశ్రమను అనుసంధానం చేసి పలు సదుపాయాలను అందుబాటలోకి తీసుకుని వస్తున్నామన్నారు. 108 అంబులెన్స్ తరహాలోనే ఇప్పుడు పశువులకు కూడా సేవలందించడానికి, పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం అత్యాధునిక సౌకర్యాలతో ప్రభుత్వం తీసుకొచ్చిన“డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ” పథకం అమలులోకి వచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా దాదాపు రూ.278 కోట్ల వ్యయంతో మొత్తం 340 సంచార పశు వైద్యశాల వాహనాలు కొనుగోలుతో పాటు వాటి నిర్వాహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రస్తుతం అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక వాహనం చొప్పున 175 వాహనాలను నేటి నుంచి అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వివరించారు. తొలి విడుతలో నియోజకవర్గానికి ఒక వాహనం చొప్పున కేటాయించనున్నారు. ఇందుకుగాను రూ.143 కోట్లతో 175 పశువుల అంబులెన్స్‌లను కొనుగోలు చేసామన్నారు. రెండో దశలో రూ.135కోట్లతో మరో 165 అంబులెన్స్‌లను ఏర్పాటు చేసామన్నారు..వాహనాల్లో 20 రకాల పేడ సంబంధిత పరీక్షలు, 15 రకాలు రక్తపరీక్షలు చేసే ల్యాబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఏ చిన్న ఆపద వచ్చినా ఒక ఫోన్ కాల్‌తో నిముషాల్లో ఆపద్బాంధవుడిలా వచ్చి సేవలందిస్తున్న“డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ” పథకం ద్వారా సహాయక చర్యలు అందుబాటులోకి వస్తాయన్నారుజ. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో సైతం పాడి పశువులతో పాటు, పెంపుడు జంతువులకు అత్యవసరమైన, నాణ్యమైన పశువైద్య సేవలు అందించేందుకు వీలుగా ఈ వాహనాల నిర్వాహణకు కూడా మన ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ... ఒక్కొక్క వాహన నిర్వాహణకు నెలకు రూ.1.90 లక్షల చొప్పున మొత్తం రెండేళ్లకు గాను దాదాపు రూ.155కోట్ల నిధులను కేటాయించడం జరిగింది. సంచార పశువైద్యశాలల ద్వారా పశు ఆరోగ్య సేవలతో పాటు అనారోగ్య పశువు ఉన్న చోటనే సత్వరమే పశువ్యాధి నిర్ధారణ చేసి, ఖచ్చితమైన నాణ్యమైన పశువైద్యం అందించడంతో పాటు, ఆయా ప్రాంతాల్లో పశువ్యాధులు వ్యాప్తి, నిర్మూలన వంటి అంశాలను అంచనా వేయడంతో పాటు కృత్రిమ గర్భోత్పత్తి సేవలు అందించడం జరుగుతుంది. ఈ వాహనంలో 20 రకాల పేడ సంబంధిత పరీక్షలు, 15 రకాల రక్త సంబంధిత పరీక్షలు నిర్వహించేందుకు గాను మైక్రోస్కోప్ సౌకర్యము ఉన్న చిన్న ప్రయోగశాల, అవసరమైన మందులు, కృత్రిమ గర్భధారణ సేవలు మరియు పశువును వాహనంలోకి ఎక్కించేందుకు హైడ్రాలిక్ సౌకర్యం ఉండేలా తీర్చిదిద్దారు. రాష్ట్రాన్ని పశుగణ రంగంలో దేశములోనే ప్రధమ స్థానంలో ఉంచాలని, పశుపోషణను మరింత లాభసాటిగా మార్చాలని పశుపోషకులకు మరింత చేరువగా అత్యుత్తమ పశువైద్య సేవలు అందించాలని టోల్ ఫ్రీ నెంబర్ 1962తో పశువైద్య టెలి మెడిసిన్ సౌకర్యం ఏర్పాటు చేశారు.

# ఆచార్య నాగార్జునలో ఇంటిగ్రేటెడ్ సివిల్స్ కోర్సు

## - తక్షశిల ఐఎఎస్ అకాడమీతో ఎంఒయు

## - కోర్సును లాంఛనంగా ప్రారంభించిన వీసి ఆచార్య రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు22, ప్రభాతవార్త:** వర్సిటీ నూతనంగా ప్రారంభించిన ఏమ్.ఏ పబ్లిక్ పాలసీ పేరుతో ఇంటిగ్రేటెడ్ ఐఎస్ కోచింగ్ కోర్సును శుక్రవారం వీసి ఆచార్య పి.రాజశేఖర్ లాంచనంగా ప్రారంభించారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీతో జరిగిన ఎంఓయులో భాగంగా కోర్సును ఏర్పాటుచేశారు. అనంతరం వీసి మాట్లాడుతూ భారతదేశంలో సివిల్ సర్వీసెస్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సివిల్ సర్వీసెస్ హోదాలో సమాజంలో ఉన్న ప్రతీ ఒక్క సెక్షన్‌కు ప్రతినిధిగా ఉంటారన్నారు. ప్రతీ వ్యక్తి జీవితంలో ఏదొఒక రంగంలో నైపుణ్యత ఉంటుందని దానిని ఎంపిక చేసుకునే విధానం సరిగా ఉంటే వారి లక్ష్యాల సాధన సాధ్యమౌతుందన్నారు. సివిల్ సర్వీసెస్ ఆలోచన ఉన్నవారందరు ఏకాగ్రత, కృషి, పట్టుదల, అంకితబావం, మానసిక ప్రశాంతతను అలవచ్చుకోవాలన్నారు. ఏరంగంలో వారైనా ఆయా రంగాల్లో రాణిస్తే సంతృప్తి ఉంటుందనే భావన నేడు సమాజంలో నెలకొందని, సివిల్ సర్వీసెస్ సాధిస్తేనే విజయవంతమైన జీవితం అనే అపోహాలు ఉండకూడదన్నారు. అయితే ఈ రంగంలో అత్యున్నత ప్రాధాన్యత ఉందని, సమాజంలో, సంఘంలో ఎంతో విలువైన వ్యక్తిగా గుర్తించబడతారన్నారు. నేటి రోజుల్లో సివిల్ సర్వీసెస్‌గా ఎంపికైన వారి పేరు పేపర్ ప్రకటన రాగానే వారిపై సమాజంలో ఉన్న చాలామంది దృష్టిసారిస్తారన్నారు. అయితే కొత్తగా సివిల్ సర్వీసెస్ లోఆ్యలు ఉన్నవారు ఏకాగ్రతను పెంపొందించుకోవాలన్నారు. ముక్యంగా సివిల్ సర్వీసెస్ సాధ్యమయ్యేంతవరకు ఒకే లక్ష్యంతో ఉండాలన్నారు. ఎక్కువమంది యువత సెల్ఢిసిప్లేన్‌కు అవకాశం ఇస్తున్నారని వీరిలో అధికశాతం హార్డ్‌వర్క్ చేయడంద్వారా వారి లక్ష్యాలను పొందుతారన్నారు. ప్రతీ మనిషి అవసరాలు తీర్చేందుకు సివిల్ సర్వీసెస్ దోహదపడతాయన్నారు. ఇందుకు ప్రధానంగా అణగారిన వర్గాలు, పేదలు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి తోడ్పాటునందిస్తారన్నారు. ఏదైనా ఒక లక్ష్యం వైపు వెళ్ళాలంటే అందులో సానుకూల దృక్పదం ముఖ్యమన్నారు. అనుకున్న లక్ష్యాలు సాధించేవరకు విశ్రమించకూడదన్నారు. వర్సిటీలో సివిల్స్ కోచింగ్ ఏర్పాటు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తక్షశిల ఐఎఎస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ బిఎస్ఎన్.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఒక ప్రభుత్వ విశ్వవిద్యాలయంలో ఎంఒయు చేసుకోవడంతో పాటు ఐఎఎస్ వంటి శిక్షణ కోర్సును అందించడం తమ తక్షశిల అకాడమీ పుణ్యంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంఒయు సందర్భంలో వీసి రాజశేఖర్‌తో చర్చించినప్పుడు ఆయన ఇచ్చిన హామీతో ఎంతో సంతోషం వేసిందన్నారు. వర్సిటీలో వరల్డ్ క్లాస్ మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా సివిల్ సర్వీసెస్‌కు డిగ్రీ, పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌ను కంబైన్డ్ చేస్తు ఎంఏ పబ్లిక్ పాలసీ పేరుతో ఇంటిగ్రేటెడ్ సివిల్స్ కోర్సును ఎంతో ఉపయుక్తం అన్నారు. ఇంటర్‌అర్హతగల వారు ఈ కోర్సులో చేరవచ్చునన్నారు. నేడు వర్సిటీలో ప్రారంభమైన ఈ కోర్సు రానున్న రోజుల్లో సౌత్ ఇండియా, నార్త్ ఇండియాల నుంచి ప్రవేశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వర్సిటీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ మాట్లాడుతూ వర్సిటీ అనుసందానంగా నడుస్తున్న ఈ కోర్సు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుందన్నారు. అభ్యర్థులు సివిల్స్ సాధించాలంటే సంకల్పం ఉండాలన్నారు. హెచ్ఆర్‌డి డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో సివిల్స్ కోర్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య స్వరూపరాణి, ఆచార్య సిద్దయ్య, ఆచార్య శ్రీనివాసరెడ్డి, ఆచార్య ప్రమీళారాణి, విదేశీ విద్యార్థుల విభాగం డైరెక్టర్ ఆచార్య జి.చెన్నారెడ్డిలు నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.




జ్యోతి వెలిగించి ఇంటిగ్రేటెడ్ కోర్సును ప్రారంభిస్తున్న వీసి ఆచార్య రాజశేఖర్

# శేషవాహనంపై లంబోదరుడి చిద్విలాసం

**కాణిపాకం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సర్వాలాంకృతుడైన స్వామివారు ఉభయదేవేరులతో కలసి ఉదయం చిన్న శేషవాహనం, రాత్రి బంగారు పెద్ద శేషవాహనంపై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను అభయహస్తమిచ్చారు. ఈకార్యమానికి కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టయిండ్లు, మిట్టఇండ్లు, కొత్తపల్లె, అడపగుండ్లపల్లె, బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాదుల కమ్మవ ంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉదయం ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలను నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు వేద పండితుల మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు చిన్నశేషవాహనంపై అధిరోహించి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా స్వామివారికి శత కలశ క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే రాత్రి అలంకార మండపంలో మరో మారు అర్చక స్వాముల ప్రత్యేకపూజలందుకున్న అనంతరం సిద్ధి బుద్ధి సమేతుడైన గణనాధుడు మిరమిట్లు గొలిపే రీతిలో అలంకరించిన బంగారు పెద్దశేషవాహనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందుచేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలంరించాయి. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, సురేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు



# శ్రీ సిటీలో పోష్ చట్టంపై అవగాహన సదస్సు

**సత్యవేడు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణకు ‘పోష్’ చట్టం అవగాహన సదస్సు శుక్రువారం జరిగింది. ఈకార్యక్రమాన్ని శ్రీసిటీ, మద్రాస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్, కొన్రాడ్ అడెనౌర్ స్టిఫ్టుంగ్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి. ఇందులో గుర్తింపు పొందిన పోష్ శిక్షకురాలు శ్రీమతి తిలగా పోర్చెల్వన్ స్పీకర్‌గా పాల్గొన్నారు. శ్రీసిటీ హెచ్ఆర్ ఏజిఎం శివకుమార్ సదస్సులో పాల్గోన్న వారికి సాధర స్వాగతం పలికి, వక్తలను పరిచయం చేశారు.

చెన్నైకు చెందిన ఎంఎంఎ ప్రతినిధి సతీష్ కుమార్ ఈసదస్సు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. శ్రీమతి తిలగా కార్యక్రమ ముఖ్యఅంశాలను చెబుతూ 2013 పోష్ చట్టం ఆధారంగా విశాఖ వర్సెస్ రాజస్థాన్ ల్యాండ్‌మార్క్ తీర్పు ఫలితం ఎలా వచ్చిందో ఉదాహరణతో లైంగిక వేధింపు అర్థాన్ని వివరించింది. పోష్‌లో భాగమైన అంతర్గత ఫిర్యాదుల కమిటీ పాత్ర, ఫిర్యాదు దాఖలు విధానాలపై ఆమె చర్చించారు.

కంపెనీలలో లైంగిక వేధింపులకు సంబంధించిన యదార్థ సంఘటనలను వివరిస్తూ దానిని నిరోధించడంతో యజమాన్యాల భాధ్యతను గుర్తు చేశారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి స్పందిస్తూ మహిళా వేధింపుల పట్ల అవగాహన,

వేధింపుల నుంచి ఎలా బయటపడాలో తెలుసుకోవడంతో పాటు సురక్షితమైన సమ్మిళిత పని వాతావరణాన్ని సృష్టించడంలో ఇటువంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. ఈశిక్షణలో వివిధ పరిశ్రమలకు చెందిన వందకు పైగా ఉద్యోగులు హాజరయ్యారు.



ఆలయంలో పవిత్రోత్సవాలకు బ్యాంకులోని నగలను తీస్తున్న దృశ్యం పాల్గొన్న ఇఓ కె వి సాగర్‌బాబు వారి సహచరులు

# 25 నుంచి శ్రీకాళహస్తీశ్వరుని పవిత్రోత్సవాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వార్షిక పవిత్రోత్సవాలు ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయాధికారులు శుక్రవారం ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం అధికారులు, సిబ్బంది పవిత్రోత్సవాలకు స్వామి అమ్మవార్లకు అలంకారాల్లో ప్రత్యేకతకు ఈ ఏడాది లాకర్లోని ఏడు వారాల నగలను బయటకు తీసారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ కె వి సాగర్‌బాబుతో పాటు అకౌంటెంట్ యుగంధర్, కల్యాణి, అర్చకులు సూరి గురుకుల్, నారాయణ పాల్గొన్నారు. ప్రతి ఏడాది పవిత్రోత్సవాలను శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదాయం మేరకునిర్వహించటం ఆనవాయితిగా వస్తుంది. ఆలయంలో నిత్యం జరిగే పూజలు, అభిషేకాలు, సేవలకు సంబంధించి తెలిసి తెలియక జరిగే తప్పిదాలను నివృత్తి చేయటానికి మూలవిరాట్లకు పునరేత్తేజం తెచ్చే విధంగా పూజలను చేపట్టారు. ఐదు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించే ఈ పూజలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది. ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద పూజలు ప్రారంభిస్తారు. శాసనసభ్యుడుగా బియ్యపు మధుసూధనరెడ్డి, ఛైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత ఉత్సవాలు, సేవలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపధ్యంలో ఆలయంలో నిర్వహించే సేవలకు పూజలకు నియమ నిబద్ధతతో నిర్వహిస్తున్నారు. శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో నిర్వహించే ప్రతి ధార్మిక కార్యక్రమాల్ని లోక క ళ్యాణార్థం నిర్వహించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో చర్చించి కార్యక్రమాల్ని రూపొందించి అమలు చేస్తున్నామని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. ఇక్కడి ఆచార వ్యవహారాలు ప్రత్యేకత ఉంటుందన్నారు. మూలవిరాట్లకు మంత్రంతో నూతన తేజస్సు తీసుకురావటం వల్ల ఈ ప్రాంతాలన్నీ సస్యశ్యామలం కావాలని దర్శించుకున్న భక్తులకు దేవతా మూర్తుల ఆశీస్సులు లభించి ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్యాశ్వర్యాలతో తుల తూగాలని, పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని దోషాలన్ని హరించాలని పూజా కార్యక్రమాలు సంప్రదాయపద్దతిలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాలు ఐదు రోజులుగా నిర్వహిస్తున్నట్లు ఛైర్మెన్ వివరించారు.

# ఎమ్మెల్యేవా..లేక రౌడీవా

## - అసెంబ్లీలో బాలకృష్ణ తీరుపై వైసిపి ఇన్‌చార్జ్ ఫైర్

**హిందూపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** గౌరవప్రదమైన చట్టసభల్లో హుందాగా వ్యవహరించాల్సింది పోయి మీసాలు తిప్పుతూ, తొడలు కొట్టడం లాంటివి బాలకృష్ణ చేయడం చూస్తుంటే ఎమ్మెల్యే వా లేక రౌడీవా అని వైసిపి హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికవేణు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీరును ఖండిస్తూ ఆమె మీడియాతో మాట్లాడారు. శక్రవారం జరిగిన శాసనసభ సమావేశంలో బాలకృష్ణ విజిల్ వేస్తూ సభకు అడ్డు తగిలి వెకిలి చేష్టలకు పాల్పడ్డారని విమర్శించారు. తనని ఎన్నుకున్న ప్రజల సమస్యల పరిష్కారానికి ఏ రోజు కూడా శాసనసభలో మాట్లాడలేదని గుర్తు చేశారు. తన బావ స్కిల్ స్కాంలో పట్టుబడి జైలు పాలు అయితే ఆయన కోసం ఈ రోజు అసెంబ్లీకి వస్తున్నాడని ఎద్దేవా చేశారు. రెండుమార్లు హిందూపురం ఎమ్మెల్యేగా వున్న మీరు ఎన్ని రోజులు అసెంబ్లీ సమావేశాలు జరిగితే మీరు ఎన్ని రోజులు హాజరయ్యారని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలు అనుకున్నావా లేక సినిమా షూటింగ్‌లు అనుకుని మీకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే వైసిపిలో భయపడే వారు ఎవరూ లేరని స్పష్టం చేశారు. మీరు గతంలో తీసిన సినిమాల్లో డైలాగు మీకు వర్తిస్తుందని ఫ్లూటు జింక ముందు ఊదు..సింహం లాంటి జగనన్న ముందు కాదని అభివర్ణించారు. వరుస స్కాములతో పట్టుబడుతూ పీకల్లోతు అవినీతిలో చంద్రబాబు కూరుకపోగా టిడిపి నాయకులు నిరసన దీక్షలు, కూలి ఇచ్చి జనాన్ని ర్యాలీలకు తీసుకొస్తే మీ డ్రామాలను చూసి ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీని ముఖ్యంగా మిమ్మల్ని హిందూపురం ప్రజలు ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.



# ప్రజాధనం దుర్వినియోగం వల్లనే జైలుకు చంద్రబాబు: మంత్రి చెల్లుబోయిన



**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసినందునే చంద్రబాబు జైలుకు వెళ్ళాడని ఏపీ సమాచారశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ(వేణు) వ్యాఖ్యానించారు.అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుపై సీఐడీ నమోదు చేసిన కేసులో అన్ని ఆధారాలున్నాయని న్యాయస్ధానం విశ్వసించిందన్నారు.అందుకే చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిందన్నారు.ఆయన నేరం చేసారని ప్రజలు నమ్ముతున్నారన్నారు.చంద్రబాబు అన్ని తనకు సాధ్యామని,ఎవ్వరు తన అవినీతి బయటపెట్టలేరనే నమ్మకంతో ఉన్నారన్నారు. స్కిల్ స్కామ్ తప్పుడు అభియోగం కాదని,దానికి సాక్ష్యాధారాలునా న్నయని ప్రజలు గుర్తించారన్నారు,స్కిల్ స్కాంపై ప్రజాస్వామ్యవాదులంతా స్పందించాలన్నారు.ఈ కుంభ కోణాన్ని ఖండించాలన్నారు.చంద్రబాబు తన నిర్ధోషిత్వాన్ని నిరూపించుకోవాలన్నారు.ఈ కుంబకోణాన్ని సీఐడీ ఎంతో కష్టపడి చేదించిందన్నారు.ప్రత్యర్ధులపై అభూత కల్పనలతో అభియోగాలు చేసే చంద్రబాబు తన బండారం బయట పడటంతో కంగారు పడుతున్నా రన్నారు.టీడీపీ ప్రజల ముందు దోషిగా నిలబడిందన్నారు. ప్రజలను పక్క ద్రోవపట్టించడానికి టీడీపీ సభ్యులు అసెంబ్లీలో అమర్యాదగా ప్రవర్తిస్తున్నారన్నారు.చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిందన్నారు.సుప్రీం కోర్టుకు వెళ్ళినా ఇదే పరిస్ధితన్నారు. శాసనసభలో టీడీపీ సభ్యులు వ్యవహరిస్తున్న తీరు చాలా దుర్మార్గమని పభుత్వ విప్ కరణం ధర్మశ్రీ వ్యాఖ్యానించారు.మీడియా పాయింట్ దగ్గర ఆయన మాట్లాడుతూ సభలో టీడీపీ సభ్యులు ప్రజలను పక్కద్రోవపట్టించడానికి చేస్తున్న ప్రయత్నం వికృతమన్నారు. ప్రజలు వారి చేష్టలను చూసి చీకొడుతున్నారన్నారు.చంద్రబాబు నేరాలన్నింటికి తగిన మూల్యం చెల్లించాల్సిందేనన్నారు. ఎంఎల్‌సీ పోతుల సునీత శాసనమండిలో టీడీపీ సభ్యుల ప్రవర్తనను ఖండిస్తూ మీడియా పాయింట్ దగ్గర మాట్లాడారు.

# జగన్మోహనరెడ్డి అరాచకాలపై దేశ విదేశాల్లో సైతం ప్రజలు నిరసిస్తున్నారు

## టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్మోహనరెడ్డి కక్షసాధింపులతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్ట్ చేయింటంపట్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా, విదేశాల్లో సైతం ఐటి ఉద్యోగులు, శ్రేయోభిలాషులు నిరసిస్తున్నారని, అరాచక పాలనకు స్వస్తి చెప్పేందుకు ప్రజలు నిరీక్షిస్తున్నారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో 14వ రోజు శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేపట్టిన నిరాహార దీక్షల శిబిరాన్ని రాజగోపాల్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుపై కక్ష కట్టి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంచేస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న జగన్మోహనరెడ్డిపై ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో భావోద్వేగాలు పెరిగాయని, ఐటి రంగంలోని ఉద్యోగులు, యువకులు కూడా సంపూర్ణ సంఘీభావం తెలుపుతున్నారని అన్నారు. రా ష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణప్రసాదు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు అధ్యక్షతన గంద్రాయి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరాహార దీక్షలు వహించారు. సాయంత్రం మాజీ మంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ నిమ్మరం ఇచ్చి దీక్షలను ఉపసంహరింపజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటి సభ్యులు నెట్టెం శివరామ్, శ్రీరాం ధనుంజయ, సాయిప్రసాదు, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, విజయవాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గట్టిడి దుర్గాప్రసాద్, నాయకులు యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, చింతల సీతారామయ్య, వడ్లమూడి రాంబాబు, గింజుపల్లి రమేష్, ధూళిపాళ్ళ లక్ష్మణరావు, యానాల గోపీచంద్, సూర్యదేవర రాంప్రసాదు, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకట్ పట్టణ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ జగ్గయ్యపేటలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు 14వ రోజు చేపట్టిన నిరాహార దీక్షల శిబిరాన్ని ప్రారంభిస్తున్న శ్రీరాం రాజగోపాల్.

# రాష్ట్ర స్థాయి గ్రాప్లింగ్ కుస్తీ పోటీలకు జిల్లా జట్లు ఎంపిక

**తిరుపతి (క్రీడ), సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** తిరుపతిలోని శ్రీ శ్రీనివాస క్రీడా సముదాయంలో శుక్రవారం 10 గంటలకు జిల్లా స్థాయి జూనియర్, సీనియర్ గ్రాప్లింగ్ (కుస్తీ) ఎంపిక పోటీలు నిర్వహించిన్నట్లు ఏపి గ్రాప్లింగ్ అధ్యక్షుడు ఎం. సురేంద్ర రెడ్డి తెలిపారు. ఈ ఎంపికపోటీలకు వివిధ ప్రాంతాల నుండి సుమారు 60 మంది పాల్గొన్నారు. వీరిలోఉత్తమ ప్రతిభ కనబరిచిన 30 మంది, బాలబాలికల జట్లును ఎంపిక చేశారు. ఎంపిక పోటీలను శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లోని అడ్మినిస్టేటర్, చీఫ్ కోచ్ సయ్యద్ సాహెబ్ ప్రారంభించారు. అంపైర్‌గా డి. సాయి సుమతి వ్యవహరించారు. ఎంపికైన జట్లు ఈ నెల 23 నుంచి 24వ తేది వరకు విశాఖపట్నంలోని జడ్పి హైస్కూల్, చంద్రయ్యపాలెంలో నిర్వహించనున్న 3వ ఏపి స్టేట్ గ్రాప్లింగ్ కుస్తీ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు.



కుస్తీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

# 28న రాష్ట్ర విఆర్వో సంఘ కమిటీ సమావేశం

**విజయవాడ, సెప్టెంబరు 22, ప్రభాతువార్త' :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సమావేశం ఈ నెల 28 మధ్యాహ్నం 2గంటలకు గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించి, ఆ సమావేశంలో విఆర్వోలు ఎదుర్కొంటున్న సమస్యలు అలాగే విఆర్వోలు యొక్క ప్రమోషన్ల రేషియో మరియు వన్‌టైం సెటిల్‌మెంట్ గురించి గ్రేడ్-2 విఆర్వోల ప్రొహిబిషన్ డిక్లేర్ గురించి మరియు విఆర్వోలపై తీవ్ర పని ఒత్తిడి, ఇతర సమస్యలపై చర్చిండం జరుగుతుంది. ముఖ్యంగా ప్రస్తుతం రా ష్ట్రంలో జరుగుతున్న జిపిఎస్, ఓపిఎస్ గురించి కూడా చర్చించడం జరుగుతుంది. ప్రభుత్వం క్యాబినెట్‌లో జిపిఎస్‌పై నిర్ణయం తీసుకోవడం వలన జిపిఎస్‌పై సరైన విధి విధానాలు లేకపోవడంతో సిపిఎస్ ఉద్యోగులందరూ ఓపిఎస్ కావాలని మాత్రమే ఉద్యమం చేస్తున్నందున మా గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ కూడా ఓపిఎస్ మాత్రమే అమలు చేయాలని కోరుతున్నందున ఈ రాష్ట్ర కమిటీ సమావేశంలో అన్ని సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు తెలియచేశారు. కావున 28న జరిగే రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరుచున్నాము.

# అంగన్‌వాడీలు తక్షణమే సమ్మె విరమించాలి

## మూడుసార్లు వేతనాలు పెంచాం..

## కేంద్రం పరిధిలోనే రెగ్యులరైజ్ అంశం

## మంత్రి సత్యవతి రాథోడ్

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు వేత నాలను గతంలో ఎన్నడు లేనివిధంగా పెంచిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కు తుందని గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం వెంగళరావునగర్‌లోని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలు వెంటనే సమ్మె విరమించాలని పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం జీవో విడుదల చేసిన తరువాత సమ్మె చేయడం కరెక్ట్ కాదని తెలిపారు. సమాజంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఎక్కువ మంది బలహీన వర్గాల వారే ఉన్నారని పేర్కొన్నారు.. వారిని ఇబ్బందులకు గురిచేయొద్దని, అంగన్‌వాడీల సర్వీస్‌ను కొనసాగించాలని కోరారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా అంగన్‌వాడీలకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రాజకీయ లబ్ధి కోసమే అంగన్‌వాడీలను తప్పుదారి పట్టిస్తున్నారని పేర్కొన్నారు. అంగన్‌వాడీలు వాస్తవాలను గ్రహించి వెంటనే విధులకు హాజరు కావాలని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల అంగన్‌వాడీలు రెగ్యులర్ చేయాలని కేంద్ర పరిధిలోని అంశం అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న డిమాండ్లని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చడం కష్టం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి అంగన్‌వాడీల తరుపున లేఖ రాస్తాం అని పేర్కొన్నారు. అవసరమైతే మేము స్వయంగా వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి అప్పీల్ చేస్తాం అని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల మాదిరే పిఆర్‌సీ ఇస్తున్నామని తెలిపారు. ప్రతి నెల 14వరకు జీతాలు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. ఏరాష్ట్రంలో కూడా తెలంగాణలో ఇచ్చే జీతాలు ఇవ్వడం లేదని ఆమె తెలిపారు. సమ్మె బాటలో సమస్యలు పరిష్కారం కావు, వినతిపత్రం ద్వారా సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ పరిష్కరిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న అన్ని డిమాండ్లను నెరవేర్చాం అని తెలిపారు. ముఖ్యమంత్రి వేతనాలను గతంలో ఎన్నడూ లేనివిధంగా పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. కేసీఆర్ అంగన్‌వాడీలకు మూడు సార్లు వేతనాలు పెంచారని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అంగన్‌వాడీ టీచర్లకు తెలంగాణ రాష్ట్రంలో 13,650 వేతనాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల అంగన్‌వాడీలకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని తెలిపారు. మహారాష్ట్రలో 6,500, రాజస్థాన్‌లో 6,230, గుజరాత్‌లో 7,800, వెస్ట్ బెంగాల్ 8,250, ఆంధ్రప్రదేశ్‌లో 11,500 మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఉద్యోగ విరమణ వయసు 65సంవత్సరాలు చేస్తూ, అంగన్‌వాడీ టీచర్లకు లక్ష రూపాయలు, అంగన్‌వాడీ ఆయాలకు 50వేల రూపాయలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు.



హైదరాబాద్‌లోని వెంగళరావునగర్‌లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న మంత్రి సత్యవతి రాథోడ్

# టిడిపి మీసం తిప్పుతోంది

## చంద్రబాబు అరెస్టుపై పార్లమెంట్‌లో గళమెత్తిన టిడిపి ఎంపిలు - లోకేష్ అభినందన

**అమరావతి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధినేతను తప్పుడు కేసులో అక్రమ అరెస్టు చేయించిన సైకో జగన్ తీరుపై దేశమంతా చర్చకు వచ్చేలా చేసిన తెదేపా ఎంపిలను తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అభినందించారు. ఢిల్లీలో పార్టీ ఎంపిలతో శుక్రవారం ఆయన సమావేశం అయ్యారు. చంద్రబాబు అక్రమ అరెస్టును పార్లమెంట్‌లో చర్చకు తెచ్చి, దేశం దృష్టికి తీసుకెళ్లేందుకు ఎంపిలు గట్టి పోరాటం చేశారని ప్రశంసించారు. వైకాపా ఎంపిల హేళనలు, మాటల దాడులను తట్టుకుని సమర్ధవంతంగా తెదేపా వాణిని పార్లమెంట్‌లో విన్పించారని కొనియాడారు.. భవిష్యత్ కార్యాచరణ, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపిలు కేశినేని నాని, గల్లా జయదేవ్,కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కనకమేడల రవీంద్రకుమార్ తదితరులు ఉన్నారు.



ఢిల్లీలో టిడిపి ఎంపిలతో భేటీ అయిన నారా లోకేష్

# చంద్రబాబు న్యాయవాది సిద్దార్థ్‌లూథ్రా ఎక్స్ వేదిక ఆసక్తికర ట్వీట్

**విజయవాడ,సెప్టెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ శాసనసభలో విపక్షనేత చంద్రబాబు స్కిల్‌స్కామ్ కేసులో శుక్రవారం మూడు కీలక మలుపులు చోటు చేసుకున్నాయి.ఆయనకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్‌ను విధించడంతో పాటు,సీఐడీ కస్టడీకి అంగీకరించింది.హైకోర్టు క్వాష్ పిటిషన్ కొట్టివేసింది.ఈ కేసులో చంద్రబాబు పక్షాన కీలకంగా వాదించిన సుప్రీం కోర్టు న్యాయవాది లోతైన అర్ధంతో ఓ ట్విట్ నేడు చేసారు.ుప్రతి రాత్రి తరువాత తెల్లవారుతుంది. ప్రతి ఉదయం మన జీవితాల్లో వెలుగనిస్తుంది" అంటూ ఆయన ఇప్పుడు"ఎక్స్" వ్యహారంలోకి వచ్చిన టీ ్వటరులో వ్యాఖ్యానించారు.గతంలో ఆయన చంద్రబాబుకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించినప్పుడు అన్ని విధాలుగా ప్రయత్నించినప్పుడు ఇంకా న్యాయం కనుచూపు మేరలో లేదు అని తెలిసినప్పుడు,కత్తి తీసి పోరాటం చేయడమే సరైనది' అని గురు గోవింద్ సింగ్ వ్యాఖ్యలను ట్వీటరులో షేర్ చేసారు.చంద్రబాబు బెయిల్ మంజూరు అంశంలో కీలకంగా వ్యవహరించాలని ఆయన న్యాయవాదులు రంగం సిద్ధం చేసుకుంటున్న నేపథ్యంలో లూథ్రా వ్యాఖ్యానాలు ఆసక్తికంంగా మారాయి.చంద్రబాబు రిమాండ్ ఈ నెల 26తో ముగియబోతుంది.ఆయనను అనుమతినిచ్చిన సీఐడీ కస్టడీ 23,24 తేదిలు మాత్రమే ఉంటుంది.ఈ క్రమంలో ఆయనకు బెయిల్ వచ్చే అవకాశాలపై న్యాయనిపుణుల నుంచి అభిప్రాయాలు వెల్లడి అవుతున్నాయి.



# హైకోర్టు తీర్పు అస్పష్టతపై ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం

## చంద్రబాబును నిర్దోషిగా నిరూపించి ప్రజలు ముందుకు తీసుకెళ్తాం - టిడిపి ఎమ్మెల్యేలు

**అమరావతి,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ పార్టీ అధినేత చంద్రబాబు కేసువిషయంలో హైకోర్టులో అస్పష్టత ముగిసే సమయంలో హైకోర్టులో వాదనలు విన్పించిన ముకుళ్‌రోహత్గీ కర్ణాటక మాజీ సిఎం యడ్యూరప్ప కేసులో యాక్టు 17(ఏ) వర్తిస్తుందని చెప్పి చంద్రబాబు విషయంలో అది వర్తించదని చెప్పటం చూస్తే భారతేదేశంలో తీరుతెన్నులకు మార్పులు ఎలా ఉంటాయనే విషయంలో ప్రజలకు కలుగుతోందని తెదేపా సభ్యుడు డోలా వీరాంజనేయ స్వామి అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి ఆయన్ని దోషిగా చిత్రీకరంచటాన్ని ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలుగమనిస్తున్నారని తెలిపారు. టిడిపి అసెంబ్లీలో ప్రశేశపెట్టిన తీర్మానంపై చర్చించకుండా తమకు మాట్లాడే అవకాశమివ్వకుండా వందల మంది మార్షల్స్ సాయంతో సభను నడపాలని ప్రయత్నించారన్నారు. ఆ క్రమంలో వైకాపా ఎమ్మెల్యేలు, మంత్రులు మాపై తిట్టదండకం,దౌర్జన్యాలకు దిగారన్నారు.

# నర్సాపూర్‌లో రూ. 10 లక్షల నకిలీ మద్యం పట్టివేత

## గుట్టురట్టు చేసిన ఎక్సైజ్ అధికారులు

## సీసాలు స్వాధీనం..నిందితుల అరెస్ట్

**నర్సాపూర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** నర్సా పూర్ ఎక్సైజ్ అధికారుల అధ్వర్యంలోనర్సా పూర్ ఎక్సైజ్ పరిధిలోని 10 లక్షల విలువైన భారీ నకిలీ మద్యం గుట్టురట్టు చేశారు.ఇందుకు బాధ్యులైన నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. ఈసందర్భంగా కేసు వివరాలను తెలంగాణా రాష్ట్ర ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ హరికిషన్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నర్సా పూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నమ్మదగిన సమాచారం మేరకు డిటిఎఫ్ నరెందర్, నర్సా పూర్ ఎక్సైజ్ సిఐ పద్మ లు తమ సిబ్బందితో మద్యం దుకాణాల పై దాడులు చేయగా తూప్రాన్ మండలం ముప్పిరెడ్డిపల్లి , కాళ్ళకల్ వైన్స్ దుకాణాల్లో దాడులు చేయగా నకిలీ మద్యం పట్టుబడిందని తెలిపారు.నకిలీ మద్యం అమ్ముతున్న మదన్‌చౌదరి అతని కొడుకు సూర్య చౌదరిలు తండ్రి కొడుకులను విచారించగా సిద్దిపేట జిల్లా ములుగు ండలం కొత్తూర్ గ్రామంలోని సంజయ్‌కుమార్,పురుషోత్తం దుశ్శాసన్ లు నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు మదన్‌చౌదరి, కొడుకు సూర్య చౌదరి తెలిపారన్నారు. దీంతోహుటాహుటిన ఎక్సైజ్ అధికారులు సిబ్బందితో కొత్తూరు గ్రామానికి వెళ్ళి పురుశోతం ఇంటిపై దాడులు చేశారు.ఈ దాడిలో పురుశోత్తం ఇంటిలోరకరకాల కల్తీ మద్యం ను తయారు చేసె లేబుల్స్ కాప్స్ వంటి పరికరాలు లభ్యమయ్యాయని తెలిపారు.అంతేగాక 5 వేల232 మద్యం బాటిళ్ళు లభించగా గోవా నుండి తెచ్చిన రాయల్ బ్లాక్ బాటిళ్ల నుండి మద్యం తీసి తెలంగాణా రాష్ట్రానికి చెందిన ఆఫిసర్స్ చాయిస్, ఐబి బాటిళ్ళలో కలిపి కల్తీ మద్యం తయారు చేసి అమ్ముకుంటున్నారని తెలిపారు. ఐబి బాటిళ్ళు 510,ఆపిసర్ చాయిస్ 981 కల్తీ మందు తయారిగా ఉండగా లేబుల్స్ 1172,క్యాప్స్ 86, ఖాళీ బాటిళ్ళు 9 వేల కు పైగా ఉన్నాయని తెలిపారు. వీటినన్నింటిని ఎక్సైజ్ అధికారులు సీజ్ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ హరికిషన్, డిటిఎఫ్ నరెందర్, నర్సా పూర్ ఎక్సైజ్ సిఐ పద్మ లతో పాటు అసిస్టెంట్ కమీషనర్ కె.రఘురాం, అసిస్టెంట్ సూపరిండెంట్ కె.శ్రీనివాస్‌రావు, ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఖాజా అజీజ్ అహ్మద్ ,సిబ్బంది చంద్రయ్య, ఎల్లయ్య, తిరుమలయ్య,సిఅండ్‌హెచ్‌సి సిబ్బంది కె .రాజు, హరీష్, నరేశ్, సత్య, చామంతి, అనిల్ , ప్రభాకర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ తదితరులు

# తెలంగాణ సోనాకు దేశవ్యాప్త డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణలో పండుతున్న వరి ధాన్యం సోనా రకానికి దేశ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోంది. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన తెలంగాణ సోనా రకం బియ్యం తక్కువ కాలంలోనే రాష్ట్రంతో పాటు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రతో సహా వివిధ రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. అన్ని వర్గాల ప్రజలు ఈ రకం బియ్యం అన్నం తినేందుకు ఇష్టపడుతున్నారు. దీంతో వివిధ మార్కెట్లలో సోనా రకానికి రోజు రోజుకూ ఆదరణ లభిస్తుండటంతో వినియోగదారులకు వాటిని అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు ఈ నేపథ్యంలో దేశంలోని పలు ప్రాంతాల్లో తెలంగాణ సోనా-ఆర్ఎన్ఆర్ 15048 వరి రకం బియ్యం మార్కెటింగ్ చేసేందుకు పలు సంస్థల ముందుకు వస్తున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణ సోనా రకాననఇన మార్కెటింగ్ చేసేందుకు కర్నాటక రాష్ట్రంలోని బళ్లారికి చెందిన ఒక రైస్ ఇండస్ట్రీ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కూడా కుదుర్చుకుంది. ఈ ఒప్పందం రెండేళ్ల పాటు కొనసాగనుందని వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు వెల్లడించారు.

# శాయంపేటలో గోడకూలి ముగ్గురు మృతి

**పరకాల, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తూ ఇంటిగోడ కూలడంతో అక్కడే మాట్లాడుకుంటున్న ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో శుక్రవారం ఈ దుర్ఘటన జరిగింది. శాయంపేటలోని పోచమ్మ గుడికాలనీలో నివాసం ఉంటున్న మోరే సాంబ య్య, లోకపోయిన సారలక్ష్మి, భోగి జయమ్మ ఆ కాలనీలో ముస్కె సురేష్ ఇంటి పక్కన నిలబడి మాట్లాడుతుండగా ప్రమాదవశాత్తూ ఒక్కసారిగా ఇంట ిగోడ కూలి మోరె సాంబయ్య, సార లక్ష్మి, అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలైన జయమ్మను 108 ద్వారా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్ధలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పరకాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు.శాయంపేట మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు ఇంటి గోడ కూలి మృతి చెందిన మోరే సాంబయ్య,లోకపోయిన సారలక్ష్మి,భోగి జయమ్మల కుటుంబాలకు రూ.5వేల చొప్పున వరంగల్ జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి ఆర్ధిక సహాయం అందజేశారు.పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చరీలో పార్ధివ దేహాలకు నివాళులర్పించి ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని తెలిపారు.

# పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టి.. కులగణన నిర్వహించాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని.. దేశవ్యాప్తంగా కులగణన చేయా లని, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఢిల్లీలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో నిరసన దీక్షను నిర్వహించగా దీనికి వైసిపి ఎంపి భీదమస్తాన్‌రావు, బిఆర్ఎస్ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎంపి విహెచ్ ,మల్లురవి తదితరులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలు, సామాజిక వర్గాలకు వారివారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిథ్యం కల్పించాలని కానీ మనదేశంలో 56శాతం ఉన్న బిసిలకు ఇంత వరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా అణచిపెట్టారన్నారు. ప్రపంచంలో అనచివేత, వివక్షతకు గురైన అన్ని వర్గాలనే గుర్తించి వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేస్తే ..మనదేశంలో మాత్రం పీడిత కులాలను ఇంకా అణచి వేయాలని చూస్తున్నారన్నారు. దీనికి ఉదహారణ అన్ని రంగాల్లో చెందిన అగ్ర కులాలకు ఆగ మేఘాల మీద పార్లమెంట్‌లో బిల్లు పెట్టి ఒకేఒక్కరోజులో 10శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్రం ..బిసిలకు రిజర్వేషన్లు పెట్టాలని 30ఏళ్లగా పోరాడుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈదేశంలో బిసిలను బిచ్చగాళ్లను చేశారని రాజ్యా ధికారంలో వాటా ఇవ్వకుండా గొర్రెలు, బర్రెలు, పెన్షన్లు ఇచ్చి వారితో ఓట్లు వేయిం చుకుని శాశ్వత బిచ్చగాళ్లగా మార్చారన్నారు. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టిచట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టే వరకు తన పోరాటం ఆపేది లేదని ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ,డాక్టర్ ఎం.మారేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నీలం వెంకటేష్‌తోపాటు ఏపి, తెలంగాణ, కర్ణాటకకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# నవరాత్రుల్లో పిల్లలు చలాకీగా..



పిల్లలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసే గణేశ్ చతుర్థి వేడుకలు జరుగుతున్నాయి. రోజూ తీరిక లేకుండా గడిపేసే వారిని ఈ తొమ్మిది రోజులూ ఈ కార్యక్రమాల్లో పాలు పంచుకునేలా చేయడం వల్ల కొత్త విషయాలెన్నో తెలుసుకోగలరు. సామాజిక చొరవా అలవడుతుంది అదెలాగంటే..

❖ఇంట్లో మీరు వినాయకుడి ప్రతిమను కొనేటప్పుడూ, లేదా తయారు చేసేటప్పుడు పిల్లల అభిప్రాయాలకు విలువ ఇవ్వండి. గణేశ మండపం అలంకరణలోనూ పాలు పంచుకోనివ్వండి. వీలైతే వారినే నిచ్చనట్లుగా తీర్చిదిద్దమనండి. ఇది వారిలో సృజనాత్మకతనూ, బాధ్యతలనీ అలవాటు చేస్తుంది.

❖ మీ అపార్ట్‌మెంట్‌లోనో, కమ్యూనిటీలోనో నవరాత్రుల వేడుకను ఘనంగా చేస్తున్నారా? అయితే, అంతా పూర్తయ్యాక పిల్లలకు చిన్న చిన్న గణపయ్య కథలు చెప్పండి. అందులోని నీతిని వివరించండి. వీలైతే వారూ చెప్పేలా ప్రోత్సహించండి. చివరి రోజు వీటి నుంచి ప్రశ్నలు అడుగుతామని చెప్పండి. సమాధానాలు చెప్పివారికి చిన్నచిన్న కానుకలు ఇవ్వండి. ఇలా చేయడం వల్ల వారి జ్ఞాపకశక్తి మెరుగు పడుతుంది. పబ్లిక్ స్పీకింగ్ అలవడుతుంది.

❖ చిన్న పిల్లలు కదా వాళ్లేం చేస్తారు అనుకోవద్దు. తోటివారితో కలిసి వచ్చిన వారికి ప్రసాదాలు పంచడం, నీళ్ల పోసివ్వడం, ఇంటింటికి వెళ్లి పెద్దల్ని పూజ సమయానికి పిలుచుకురావడం వంటి పనులు చేయమని ప్రోత్సహించండి. దీనివల్ల బయట ఏం జరుగుతుందో, నలుగురితోనూ ఎలా ఉండాలో వంటివన్నీ తెలుసుకోగలుగుతారు.

❖ పండగల నుంచి మంచిని నేర్చుకోవాలి. నైతిక విలువల్ని అలవరుచుకోవాలి. అందుకే, వాటిని ఈ పిల్లల ఒంటపట్టించుకునేలా ఈ తొమ్మిది రోజుల్లో ఓ రోజుని సేవాకార్యక్రాలకు నిధులు పాత దుస్తులు, వస్తువులు వంటివి సేకరించేందుకు కేటాయించుకోండి. అన్నదాని చేయనివ్వండి దీనివల్ల సేవాగుణం అలవడుతుంది. ఇతరులు కష్టాలు అర్థమవుతాయి.

❖ ఆటలంటే ఇష్టపడని పిల్లలెవరుంటారు. అందుకే, ఈ సమయాన్ని చిన్నారులకు మంచి స్నేహబంధాన్ని అలవరిచే ఆటలకు ప్రాధాన్యం ఇవ్వండి. ఆ స్నేహాలు వారిలో బిడియాన్నీ, భయాల్నీ, దూరం చేస్తాయి. పండగను సంతోషంగా గడిపే ఉత్సాహాన్నిస్తాయి. ❑

# విద్యార్థులకు జీవిత కర్తవ్యాన్ని బోధిస్తూ..

అమ్మలా పొదువుకుని అక్షరాలు దిద్దిస్తారామె. పాఠాలను కథలా చెప్పి ఊకొట్టిస్తారు. పేద పిల్లల ఆర్థిక స్థితిని అర్థం చేసుకుని.. వారి చదువులకు ఊతమిస్తున్నారు. క్రమశిక్షణ అలవరుస్తూ విద్యార్థులకు జీవిత కర్తవ్యాన్ని బోధిస్తున్నారు. అందుకే ఈ పంతులమ్మ అందరికీ ఆదర్శమయ్యారు. తాజాగా జాతీయ ఉత్తమ ఉపాధ్యా యురాలిగా ఎంపికయ్యారు. ఆమే మంచిర్యాల జిల్లా రెబ్బనపల్లి మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నూగూరి అర్చన.



కేవలం పాఠాలు చెప్పి పనైపోయిందనుకునేవారే కాదు. పాఠశాల అభివృద్ధికి, పిల్లల భవిష్యత్తుకి బంగారు బాటలు వేసేందుకు నిరంతరం తపించే కొందరు టీచర్లూ ఉంటారు. వారిలో అర్చన కూడా ఒకరు. ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక .. అన్న కాళోజీ మాటలు నాకెంతో స్ఫూర్తి అనే ఆమె.. పిల్లలకు పాఠాలు చెప్పడంతోనే నా పని పూర్తయ్యింది అనుకోను. వారి అనుమానలను గమనించుకుంటా, వ్యవహారశైలిపై కూడా ఓ కన్ను వేస్తా. క్రమశిక్షణ అలవరుచుకునేలా దగ్గరుండి అడుగులు వేయిస్తా అని చెబుతారు. అందుకేనేమో, పదేళ్ల కిందట రెబ్బనపల్లి మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా అర్చన బాధ్యతలు తీసుకునే సమయానికి 34 మందిగా ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 270కి చేరుకుంది. ఈ స్థాయికి చేరడానికి ఎన్నో ఆటంకాలను ఎదుర్కొన్నారామె. సరిపడా వసతులు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో దాతల సహకారం కోరారు. ఎన్ఆర్ఐ రాజేంద్రపసాద్‌తో పాటు మరికొంతమంది సహకారంతో అవసరమైన బెంచీలు, కంప్యూటర్లూ, రక్షిత మంచినీరు, గ్రంథాలయం వంటివి ఏర్పాటు చేశారు. విద్యార్థులున్నా ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. దాంతో నలుగురు విద్యా వాలంటీర్లను నియమించారు. వారిలో ఇద్దరికి గ్రామస్థులు జీతమిస్తుంటే, మరో ఇద్దరికి ఆమె సొంత డబ్బులను ఇస్తూ పాఠాలు చెప్పిస్తున్నారు. దీంతో ఈ బడి ఓ గాడిన పడింది. ప్రస్తుతం ఇక్కడికి చుట్టు పక్కల ఉన్న ఎనిమిది గ్రామాలకు చెందిన చిన్నారులు వచ్చి చదువుకోగలుగుతున్నారు. కొవిడ్ సమయంలో పిల్లలు బడికి రాలేక చదువుల్లో వెనకబడతారని.. రెండు మూడు రోజులకు ఆయా ఊళ్లకు వెళ్లి స్టడీ మెటీరియల్ ఇచ్చి వచ్చేవారు. పల్లెకో వాలంటీర్‌ని నియమించి పాఠాలు బోధించేవారు. ఇవన్నీ పిల్లల్లో పురోగతికి కారణమయ్యాయి.



**వినూత్నంగా....** సాధారణ బోధనకు భిన్నంగా పిల్లలు ఎప్పటికీ పాఠాలను మరిచిపోకుండా వీడియోలు, చిత్రాలూ, ప్రజెంటేషన్ల ద్వారా బోధిస్తూ వారికి ఆసక్తిని పెంచుతారు. కథల రూపంలో కొత్త విషయాలెన్నో నేర్పిస్తారు. క్షేత్ర పర్యటనలు, ప్రయోగాలతో. విద్యార్థుల్లో ఉత్సుకతను పెంచుతున్నారు. ఇప్పటికే ఈ సేవలను గుర్తించి జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా పురస్కారాన్ని అందుకున్న అర్చన తాజాగా జాతీయ స్థాయిలోనూ గుర్తింపు పొందారు. మా గురువు పర్వతి సత్యనారాయణ స్ఫూర్తితో ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టా. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది. మరెంతో మంది విద్యార్థులకు దారి చూపే ప్రోత్సాహాన్నిచ్చింది అంటారామె. ❑

# మెడలో ముత్యాల గణపతి

విజయాలను ఇచ్చే గణేశుడి ప్రతిమను సెంటిమెంట్‌గా భావించేవారంతా ఇప్పుడు ఆ రూపుని ఆభరణాల్లో చేర్చుకుని ఆరాధిస్తున్నారు. ముత్యాలు, పచ్చలు, పగడాలు, బంగారు పూసలు.. ఒకటేమిటి ఏ నగలోనైనా ఇట్టే ఒదిగిపోతోంది. వీటిని ధరించిన వారిఅందాన్ని రెట్టింపు చేస్తోంది. అలాంటి డిజైన్లే ఇవన్నీ..
















# ఆరోగ్య భాగ్యం

## పిల్లల్లో ఆకలి- 2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి



**హోమియో చికిత్స:**

కాల్కేరియాఫాస్: తిగిన పాలు కక్కడం, రక్తహీనత, కృశించిపోయి చిరాకుతో కాళ్ళు, చేతులు లాగుతుండే పిల్లలకిది మంచి మందు.

**ఆర్స్ ఆల్బ్ :** కాలి ఉండదు. నీరసం, దాహం ఎక్కువ, తిన్నది జీర్ణం కాక విరేచనంలో వెళ్ళిపోతుంది. బలవంతంగా పెడితే వాంతి అవుతుంది. ఆహారం సహించదు. ఆహారం పేరు చెబితేనే వికారం అవుతుంది.

**కాల్కేరియా కార్బ్:** పిల్లలు బొద్దుగా ఉన్నా ఆకలి సరిగా ఉండదు. పాలు జీర్ణం కాక వాంతి చేసుకుంటారు. చల్లటి ఆహారం, ఐస్‌క్రీమ్స్ ఇష్టం. తింటే కడుపునొప్పి, జలుబు, టాన్సిల్స్ వాపు, మలబద్ధకం వస్తుంది.

**పల్సటిల్లా :** జంక్‌ఫుడ్, నూనె పదార్థాలు, ఐస్‌క్రీమ్స్, బిర్యానీలు తింటే జీర్ణం గాక విరేచనాలు కావడం, అజార్తి చేయడం ఆకలి లేకపోవడం ఉంటుంది. నాలుక మీద మందం ఉంటుంది.

**బైరాటాకార్బ్:** తిన్న తర్వాత పొట్ట ముందుకు పొడుచుకొని వచ్చినట్లుండి నడి విరుచుకొని నడుస్తారు. తరుచు జలుబు, గొంతు నొప్పి, జలుబు, గ్రంధులవాపుతో కోలుకోకుండా సరిగా తినక చిక్కిపోతుంటే ఈ మందు వాడుకోవచ్చు.

**కేమోమిల్లా :** కోపం, చిరాకు ఏమిచ్చినా తినరు. ఊరికే ఏడుస్తుంటారు. దంతాలు వచ్చే సమయంలో ఆకలి ఉండక విరేచనాలవుతాయి. పొట్ట ఉబ్బరం, నరాల బలహీనత ఉండి వ్యాధి చిన్నరైనా నీరసించిపోతారు.

**లైకోపొడియా :** కొంచెం తినగానే పొట్ట నిండినట్లుంటుంది. చిప్స్ జంక్‌ఫుడ్, తీపి పదార్థాలు తింటే గ్యాస్ ట్రబుల్, మలబద్దకం ఉంటుంది. పిల్లలు సన్నగా ఉండి నీరసంగా ఉంటారు. లివర్ ప్రాబ్లమ్స్ వల్ల అజీర్తి, ఆకలి ఉండక కుషించిపోయి ఉంటారు.

**ఆంటి వెరానియం క్రూడమ్:** దీర్ఘ వ్యాధుల వల్ల ఆకలి ఉండదు జీర్ణశక్తి తక్కువ. నాలుక మీద తెల్లటి పూత, త్రేన్పు లుంటాయి. తిన్న తర్వాత బాధలు ఎక్కువవుతాయి. పులుపు ఇష్టం నీరసంగా డోకులు, విరేచనాలతో బాధపడే మొండి తనం ఉన్న పిల్లలకిది మంచి మందు.

ఇవేగాక లక్షణాల్ని బట్టి, ఆల్‌పాల్‌ఫా , సల్ఫర్, ఆర్జెంటం నైట్రికం, నేట్రంమూర్, సోరినం, సైలీగియా మందుల్ని వాడుకోవచ్చు. ❑

# కంటి ఒత్తిడికి దూరంగా..

ఈ రోజుల్లో మహిళలకు మల్టీటాస్కింగ్ తప్పడం లేదు. పని ఒత్తిడి, టివిలు, ఫోనులను ఎక్కువగా చూడటం, ఉద్యోగం చేసేవారైతే కంప్యూటర్ స్క్రీన్‌ల ముందు గంటల తరబడి కూర్చోవటం వల్ల నేత్ర సంబంధిత సమస్యలు పెరిగిపోతున్నాయి. తలనొప్పి, నీరు కారటం, ఎర్రబడటం, పొడిబారడం వంటి ఇబ్బందులు తలెత్తుతుంటాయి. ఇలాంటి పరిస్థితిని అధిగమించడానికి ఈ చిట్కాలు పాటించి చూడండి..



**మర్దనా:** చేతులను బాగా శుభ్రం చేసుకొని, రెండు వేళ్లతో నెమ్మదిగా మర్దన చేసుకోవాలి. ఇది కళ్లకు రక్తప్రసరణను అందించడమే కాదు, కండరాలకు సాంత్వన కలిగిస్తుంది.

**చల్లటి నీళ్లతో :** కళ్లు బాగా ఒత్తిడికి గురైనప్పుడు చల్లటి నీటితో కడిగి చూడండి. రక్త ప్రసరణ మెరుగై, తక్షణ ఉపశమనం కూడా లభిస్తుంది. కళ్ల కింద వాపుని తగ్గించడానికి ఐస్‌ముక్కలు చక్కగా ఉపయోగపడతాయి.

**రెప్పలకు వ్యాయామం :** సాధారణంగా నిమిషానికి 20సార్లు కళ్లు మూసి తెరవాలి. కానీ, కంప్యూటర్ ముందు పని చేసేటప్పుడు, ఇంట్లో టివి చూస్తున్నప్పుడూ కేవలం 7 సార్లు మాత్రమే రెప్పలను మూస్తుంటామంటున్నాయి అధ్యనాలు. తేమని కోల్పోకుండా ఉండాలన్నా, కళ్లు పొడిబారకూడదన్నా.. ప్రతి ఐదు సెకన్లకు ఒకసారి రెప్పలను ఆడిస్తూ కసరత్తు చేస్తే సరి.

**విశ్రాంతి ...** ఇంట్లో, ఆఫీసులో రోజంతా పనులు చేసేసరికే సమయం సరిపోతుంది. ఆరేడు గంటల నిద్ర సమయం దొరకడం లేదంటారు చాలామంది. ఇతర పనుల ప్రణాళికతో పాటు నిద్రకూ కచ్చితమైన సమయం ఉండాల్సిందే. అప్పుడే కళ్లకు విశ్రాంతి దొరుకుతుంది. ఇక, నయనాలు ఆరోగ్యంగా ఉండాలంటే క్యారెట్, గుడ్లు, చేపలు, బాదం, ఆకుకూరల్ని తరచూ తీసుకోవాలి. ❑

# గుడ్డుతో బాదం బర్ఫీ




**కావలసినవి :** గుడ్లు-7, పంచదార, కోవా-250 గ్రాముల చొప్పున, ఏలకుల పొడి, కుంకుమ పువ్వు, బటర్-4 టేబుల్ స్పూన్లు (కరిగించాలి), బాదం-40పై (మిక్సీలో పొడి చేసుకోవాలి), నెయ్యి-కొద్దిగా

**తయారీ విధానమిలా:** ముందుగా గుడ్లను మిక్సీలో పగలగొట్టి వేసుకుని.. బాగా మిక్సీ పట్టుకోవాలి. అందులో పంచదార, కోవా, ఏలకుల పొడి, కుంకుమ పువ్వు, కరిగించిన బటర్, బాదం పొడి అన్నీ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బాగా మిక్సీ పట్టుకోవాలి. అనంతరం బౌల్ తీసుకుని.. దాని అడుగున బాగా నెయ్యి రాసి.. గుడ్లు-పంచదార మిశ్రమం వేసుకుని.. ఓవెన్‌లో పెట్టుకోవాలి, సుమారు 170 డిగ్రీల సెల్సియస్‌లో 45 నిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. నచ్చిన షేప్‌లో కట్ చేసుకుని మీ అభిరుచిని బట్టి డ్రై ఫ్రైట్స్‌తో గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకుంటే సరిపోతుంది. ❑

ఆధ్యాత్మికం

# తిరుమల శ్రీవారి వైభవం!

సకల కోటి భక్త జనావళికి తిరుమల తిరుపతి శ్రీవారి ఆలయదర్శనం మహా పుణ్యప్రదం. ఏడు కొండలలోనెలొకని వున్న పరమ పవిత్ర ఆలయం తిరుపతి తిరుమల శ్రీవారి ఆలయం. అందరికీ నిత్యం కనిపించే బంగారు గోపురం ఒక అపురూపం ఏడు కొండల స్వామి వారి దర్శనం ఒక మహాభాగ్యంగా ప్రతీ ఒక్కరూ భావించాలి. సప్తగిరి వాసుని లీలలు మరుపురానివి. తిరుపతి తిరుమల పవిత్ర క్షేత్రం ప్రపంచ స్థాయిలో గొప్ప పుణ్యక్షేత్రం. ఈ ఆలయానికి ప్రతి నిత్యం అనేకమంది భక్తులు దర్శించుకోవడానికి విశేషంగా విచ్చేస్తారు. నిత్య కళ్యాణం పచ్చ తోరణంగా విలసిల్లే తిరుపతి తిరుమల శ్రీవారి ఆలయం మహావైభవం వర్ణింపశక్యం కానిది. ప్రతి రోజూ మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంట వరకూ ఎస్వీబిసి ఛానెల్ కళ్యాణోత్సవం అందరూ తిలకించడం పుణ్య ప్రదం కన్నుల పండుగగా జరిగే ఈ కళ్యాణ ఉత్సవం ప్రతీ రోజూ తిరుమలలో జరుగుతుంది. ప్రతినెలా తిరుపతి దేవస్థానం వారు ప్రముఖ భారతీయ భాషలలో 'సప్తగిరి' ఆధ్యాత్మిక మాసపత్రిక ప్రచురిస్తున్నారు. హిందూ ధార్మిక సంస్కృతి కళా వికాసం కోసం కృషి చేసే ఈ పత్రిక అందరూ చదవదగ్గది. టిటిడి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలలో అనేకమందికి లబ్ది చేకూరుతోంది. తిరుమల శ్రీవారి వైభవం ప్రతి నిత్యం మనకు కనిపిస్తుంది. ఏడు కొండల వాడి దర్శనం కోసం ఎందరో భక్తులు కోట్లాది మంది తిరుమలకు రావడం విశేషం. తెల్లవారు జామునే శ్రీవారి దర్శనం ప్రారంభం అవుతుంది. 'కో' అని అనిపిలిస్తే 'ఆ' అని పలికే కలియుగ దైవం తిరుమల శ్రీవారు కోటాను కోట్ల భక్తుల కొంగు బంగారం, అయిన కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వా వారికి వందనం! అభివందనం!



- ఎల్. ప్రఫుల్ల చంద్ర

# వన్డే వరల్డ్‌కప్‌కు పాక్ జట్టు రెడీ




**కరాచి:** ప్రపంచకప్ ఆడే టీమ్‌ను పాకిస్థాన్‌బోర్డుప్రకటించింది ఆసియాకప్ ఆడిన టీమ్‌లో పలు మార్పులు చేసిన బోర్డు ప్రపంచకప్ టీమ్‌ను కొంత సవరించింది. ఆసియాకప్‌లో భారత్, శ్రీలంకచేతిలో ఓడిన పాకిస్థాన్ ఫైనల్‌చేరకుండానే ఇంటిదారిపట్టింది. ఈక్రమంలో ప్రపంచకప్‌లోకూడా ఇదే టీమ్ ఆడుతుందా అన్న ప్రశ్నలు వచ్చాయి. పాకిస్థాన్ చీఫ్ సెలక్టర్ ఇంజమామ్ ఉల్ హక్ అనేక కసరత్తులుచేసి పాక్ జట్టుపై నిర్ణయం ప్రకటించారు. గాయపడిన యంగ్‌పేసర్ నసీమ్‌షాను పక్కనపెట్టారు. ఆతని స్థానంలో వెటరన్ పేసర్ హాసన్ ఆలీని పిసిబి ఎంపికచేసింది. పాకిస్థాన్ 15 మంది బృందంతోపాటు అదనంగా ముగ్గురుట్రావెలింగ్ రిజర్వులనుప్రకటించింది. ఈ ముగ్గురుకూడా జట్టుతోపాటు ప్రపంచకప్‌కోసం భారత్‌కు ప్రయాణం అవుతారు. నసీమ్‌మా ప్రధానబౌలర్ ఆతడు గాయపడటం దురదృష్టమని హాసన్ నయిన్, ఇహ్‌సనుల్లాలు కూడా గాయాలతో ఉన్నారని, లంక ప్రీమియర్‌లీగ్‌సహా ఆతడు ఆడిన ప్రతిచోటా హాసన్ ఆలీ రాణించినట్లుచెప్పాడు. పాక్ తరపున బడా టోర్నీల్లో బాగానే ఆడినట్లు ఇంజమామ్ చెప్పాడు. నసీమ్‌కు గాయం కావడంతో కొత్త బంతితో బౌలింగ్‌చేసే బౌలర్ అవసరమని కొత్తబంతితోనేకాకుండా పాతబంతితో కూడి హాసన్ ఆలీ రాణిస్తాడనిందువల్లనే ఎంపికచేసినట్లు తెలిపాడు.

ఇక జట్టులో ఫకర్‌జమాన్, ఇమామ్ ఉల్ హక్, అబ్దుల్లా షఫీఖ్, బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్, సౌద్‌షకీల్, ఇఫ్తికర్ అహ్మద్; సల్మాన్ ఆఘా, షాదాబ్‌ఖాన్, ఉసామా మిర్, మహ్మద్:నవాజ్, షహీన్‌షా ఆఫ్రిది,హారిస్ రవూఫ్, మహ్మద్ వసీం జూనియర్, హాసన్ ఆలీలు ఉంటారు. రిజర్వులుగా మహ్మద్ హ్యారిస్, అబ్రార్ అహ్మద్, జమాన్‌ఖాన్‌లు ఎంపికయ్యారు.




## అండర్20 రెజ్లింగ్‌లో అంతిమ్ పంఘాల్ సంచలనం

**బెల్‌గ్రేడ్:** భారత్‌కు చెందిన మహిళా టీనేజ్ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ సంచలనం నమోదుచేసింది. హరియాణాకు చెందిన 19 ఏళ్ల అంతిమ్ ప్రపంచ సీనియర్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యపతకం సాధించింది. 53కిలోల మహిళల విభాగం కాంస్యపతక బౌట్‌లో అండర్20 డబుల్‌ప్రపంచ ఛాంపియన్, అంతిమ్ 16-6 పాయింట్ల తేడాతోప్రపంచ మూడోర్యాంకర్ యూరోపియన్ ఛాంపియన్ ఎమ్మాజోనా డెనిస్ మాల్మ్‌గ్రెన్‌పై విజయం సాధించింది. ఈ గెలుపుతో అంతిమ్ వచ్చే ఏడాది జరిగే పారిస్ ఒలింపిక్స్‌కు కూడా అర్హత సాధించింది. భారత్ రెజ్లింగ్ సమాఖ్యపై నిషేధం కొనసాగుతున్న నేపత్యంలో ఈమెగా టోర్నీలో భారతరెజ్లర్లు యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ పతాకంపై పోటీపడుతున్నారు. అంతిమ్ 2022, 2023 ప్రపంచ అండర్20 ఛాంపియన్‌షిప్‌లో 53 కిలోల విభాగంలో స్వర్ణం సాధించింది. 2023 ఆసియా సీనియర్‌ఛాంపియన్‌షిప్‌లో రజతం కూడా సాధించింది.

## వరల్డ్ కప్ ప్రైజ్ మనీ రూ.83 కోట్లు



**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ 2023 ప్రైజ్‌మనీ వివరాలను ఐసిసి శుక్రవారం ప్రకటించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఐసిసి ఈసారి భారీ ప్రైజ్‌మనీని ప్రకటించింది. మొత్తంప్రైజ్‌మనీ రికార్డుస్థాయిలో పది మిలియన్ యుఎస్ డాలర్లుగా నిర్ణయించారు. ఇండియన్ కరెన్సీలో ఈ మనీ విలువ సుమారు 83 కోట్లు. 82 కోట్ల 93 లక్షల 57వేల 500 రూపాయలుగా ఉంది. ఈ ప్రైజ్‌మనీని విజేత, రన్నరప్, సెమీఫైనలిస్టులు,గ్రూప్‌స్టేజ్‌లో విరమించిన జట్లమధ్య విభజిస్తారు. ప్రపంచకప్ విజేతకు 40 లక్షల యుఎస్ డాలర్లు అందుతాయి. 33కోట్ల 17 లక్షల 8వేల రూపాయలువస్తుంది. రన్నరప్‌కు 20 లక్షల యుఎస్ డాలర్లు 16 కోట్ల 58 లక్షల 54 వేలరూపాయలుగా ఉంది. సెమీఫైనలిస్టులకు 8 లక్షల యుఎస్ డాలర్లు అంటే ఆరుకోట్ల 63 లక్షల 43వేల 600 రూపాయలుగా ఉంటుంది.

గ్రూప్‌స్టేజిలో విరమించినజట్లకు లక్ష యుఎస్ డాలర్లు అంటే 82 లక్షల 92 వేల 950 రూపాయలుగా ఉంది. గ్రూప్‌స్టేజిలో మ్యాచ్ గెలిచిన జట్టుకు 40 వేల యుఎస్ డాలర్లు 33 లక్షల 17 వేల 668 రూపాయలుగా ప్రైజ్‌మనీ అందుతుంది. ఇక ఐసిసి వన్డేప్రపంచకప్ భారత్ వేదికగా పది నగరాల్లోని స్టేడియాల్లోప్రారంభం అవుతోంది. ఇంగ్లండ్, గత రన్నరప్ మ్యాచ్ న్యూజిలాండ్ జట్ల మ్యాచ్‌తోటోర్నీ ప్రారంభం అవుతుంది. ఈటోర్నీలో భారత్ తొలిమ్యాచ్8వ తేదీ ఆస్ట్రేలియాతో ఆడుతుంది. టీమిండియా తన ప్రత్యర్థి పాక్‌ను 14వ తేదీ గుజరాత్ మోడీస్టేడియంలో తలపడుతోంది. నవంబరు 19న జరిగే ఫైనల్‌తో మెగాటోర్నీ ముగుస్తుంది.

## ఇండోపాక్ మ్యాచ్ రోజు చుక్కలంటిన విమాన టిక్కెట్ ధరలు



**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ ప్యాక్ మ్యాచ్ పుణ్యమా అని అహ్మదాబాద్‌కువెళ్లే విమాన టికెట్లు భారీగా పెరిగిపోయాయి. నెలరోజులక్రితం టికెట్ బుక్ చేస్తే ఐదునుంచి 12వేల రూపాయలు మధ్య ఉన్న టికెట్లు ఇపుడు 84 వేలరూపాయల వరకూ పెరిగాయి. అంటే 600శాతంపెరిగినాయి. భారత్ పాక్ మ్యాచ్‌కోసం దేశం నలుమూలలనుంచి ఫ్యాన్స్ ఇక్కడకురావడమే ఇందుకు కారణం. కొన్ని రోజులక్రితం ఈ మ్యాచ్‌టికెట్లను సెకండ్ సెల్లింగ్‌లో సేల్‌చేస్తే ఏకంగా రూ.57 లక్షల ధరపలికింది. ఇదంతా గమనించిన నిపుణులు ఈఒక్క మ్యాచ్ అహ్మదాబాద్ హోటల్స్ తదితరరంగాలు ఎంతో వృద్ధిచెందుతాయని అంటున్నారు.

మ్యాచ్ రోజుల్లో అహ్మదాబాద్‌కు రానుపోను విమాన సర్వీసులు మరిన్ని కేటాయిస్తే ఈసమస్యలురావని అంటున్నారు. ట్రావెల్‌కంపెనీలు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి. అలాగే అహ్మదాబాద్‌లో హోటల్ ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి.

## అండర్19 ప్రపంచకప్‌కు ఐసిసి షెడ్యూల్

**న్యూఢిల్లీ:** సీనియర్ల వన్డే ప్రపంచకప్‌ముగిసిన రెండునెలల్లోనే మరో టోర్నీ అభిమానునలకోసం సిద్ధం అవుతోంది. జనవరి 13నుంచి ఫిబ్రవరి 4వరకూ అండర్19 ప్రపంచకప్ జరగనుంది. తాజాగా ఐసిసి ఈ షెడ్యూలును విడుదలచేసింది. పదిహేనో ఎడిషన్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనుంది. శ్రీలంక జింబాబ్వే జట్ల మధ్య తొలిమ్యాచ్‌తో టోర్నీ ప్రారంభం అవుతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత్ తొలిమ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో జనవరి14న తలపడుతుంది. మొత్తం 16 జట్లు నాలుగు గ్రూపులుగా విడిపోయి టైటిల్‌కోసం పోరాడుతున్నాయి. గ్రూప్ ఎ లో యువభారత్ ఆడుతుంది. లీగ్‌దశలో బంగ్లాదేశ్ జనవరి 14, యుఎస్ 189, ఐర్లాండ్ జనవరి 20న టీమిండియా మ్యాచ్‌లు ఉంటాయి. నాలుగుగ్రూప్‌లనుంచి టాప్‌మూడు జట్లు సూపర్‌సిక్స్‌కు అర్హత సాధిస్తాయి. మళ్లీ రెండు గ్రూపులుగా విడిపోయి తలపడతాయి. ఆయా గ్రూప్‌ల్లో తొలి రెండుస్థానాల్లో నిలిచిన నాలుగుజట్లు సెమీస్‌కు చేరుకుంటాయి. ఆ తర్వాత ఫైనల్‌కుచేరే జట్లేవో తేలతాయి.

## ఆరోప్లేస్‌లో సూర్య సరైనోడు

### - రాహుల్‌ద్రవిడ్



**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్‌లో సూర్య కుమార్‌యాదవ్‌కు చోటు దక్కింది. వన్డేల్లో పెద్దగా రాణించని సూర్యను ఎంపిక చేయడంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఆతనికంటే సంజూశాంసన్‌కు మెరుగైన రికార్డు ఉందని నెటిజన్లు సెలక్టర్లపై మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే సూర్యనుతప్పించి సంజూను తీసుకోవాలన్న డిమాండ్ వచ్చింది. ఆసీస్‌తో వన్డేకు ముందు మీడియాతో రాహుల్‌ద్రవిడ్ మాట్లాడుతూ సూర్యపై చేసిన విమర్శలు తిప్పికొట్టాడు. ఆరోస్థానానికి సూర్య ఒక్కడే సరైనోడు అని అన్నాడు. ప్రపంచకప్‌లో చోటుపై సూర్య దిగులుపడాల్సిన అవసరం లేదు. ఇప్పటికే జట్టును ఎంపికచేసాం. అందులో సూర్య ఉన్నాడు. ఆతనికి పూర్తిగా మద్దతిస్తాం. టి20ల్లో ఆతని సత్తా అందరికి తెలుసునని, వన్డేల్లో ఆరోప్లేస్‌లో సూర్య బ్యాటింగ్ చేస్తాడని, ఒంటిచేత్తో మ్యాచ్ గెలిపిస్తాడని అన్నాడు. అందుకే ఆతడికి మద్దతిస్తున్నామని, ఆసీస్‌తో వన్డే సిరీస్‌ల్లో కూడా ఆతడు సత్తా చాటతాడనే ఆశిస్తున్నట్లు రాహుల్‌ద్రావిడ్ అన్నాడు. ద్రవిడ్ వ్యాఖ్యలతో ఇక సంజుకు చోటులేదన్న అంశం స్పష్టం అయింది. ఎస్కేవై ఇప్పటివరకూ 28 వన్డేల్లో 24.41 సగటుతో 537 పరుగులుచేసాడు. సంజూశాంసన్ 13 వన్డేల్లో 55.71 సగటుతో 390 పరుగులు చేసాడు. ఇందుకు మూడు అర్ధశతకాలున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,.RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.